*Issued on 9-6-'59*

Volume. XXII

No. 2

16th December, 1958.
(Tuesday)

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

---

CONTENTS

| | | Pages |
|---|---|---|
| Paper laid on the Table of the House | | |
| Notification issued with G.O.Ms. No. 1685, General Administration (services-A) dated 31st October, 1958 making an amendment to the Madras Public Service Commission Regulations, 1950 | ... | - 86 |
| Business of the House | ... | 86– 89 |
| Supplementary Demands for 1958-59 (General Discussions) | | 89–128 |
| The Land Acquision (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 | ... | 128–152 |

NOTE: * at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

---

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

## OFFICIAL REPORT

---

*Twentieth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the* 16*th December, 1958*

The House met at Nine of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

## QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### PAPER LAID ON THE TABLE OF THE HOUSE

*Notification issued with G.O. Ms. No.* 1685, *General Administration (Services-A) dated* 31*st October*, 1958 *making an amendment to the Madras Public Service Commission Regulations*, 1950.

*The Chief Minister (Sri N. Sanjeeva Reddy)*: Sir, I beg to lay on the Table a copy of Notification issued with G. O. Ms. No. 1685, General Administration (Services-A) dated 31st October 1958, making an amendment to the Madras Public Service Commission Regulations, 1950 as adopted in Andhra Pradesh in accordance with clause 5 of Article 320 of the Constitution.

*Mr. Speaker :* Paper laid on the Table of the House.

### BUSINESS OF THE HOUSE

*Mr. Speaker :* Now, I shall make an announcemen regarding the decisions of the Business Advisory Committee.

ఈ రోజు సాయంకాలం నాలుగు మొదలు ఆరు గంటలవరకు Land Acquisition (Andhra Pradesh Extension and Amendment), Bill, 1958— పై చర్చ ఉంటుంది.

రేపు ఉదయం (17–12–58) ఈ సప్లిమెంటరీ డిమాండ్సు పైన, కట్ మోషన్సు పైన ఓటింగ్ ఉంటుంది. 18–12–58 వ తేది ఉదయం "Appropriation Bill" తీసుకొందాము. సాయంకాలం "The Andhra Pradesh State Legislature Vacation of seats on simultaneous membership Bill" will be taken up after completing "The Appropriation Bill." (18 వ తేది సాయంకాలం) తర్వాత "Indian Stamps (Andhra Pradesh Extension and Amendment Bill willbe taken up for consideration and discussion. As earlier decided, supplimentary demands for grants will be taken up for 17th December 1958 and Appropriation Bill on the 18th Dec. 1958. 19th Dec.1958 would be a non-official day. ఆరోజు ఒక అరగంట ప్రభుత్వపు press పైన చర్చకు అవకాశం ఇస్తాను. ఇందుకు సంబంధించిన మంత్రిగారు సిద్ధంగా ఉండాలి. 19–12–58 న 12–45 P. M. కు అనధికారపు బిల్లులు పూర్తిచేసుకొని, 12–45 నుంచి 1–15 P. M. వరకు Government Press పైన చర్చఉంటుంది. 20 వ తేదీన చిన్నచిన్న బిల్లులు ఉన్నాయి. ఆరోజు Food Situation పైన discussion ఉంటుంది. 20 వ తేదీతో అందరం వెళ్ళిపోదామని అనుకొంటున్నాము.

ఈ నెల 1 వ తేదీన మధిరలో ఏవో murders జరిగాయట. ఇటువంటి వన్నీ అప్పటినుంచి, ఏ department deal చేయాలనేది తేల్చడంలో కొంత ఆలస్య మైనది. ఇది చాలా urgent విషయం. శ్రీ విశ్వేశ్వరరావుగారు చెప్పవచ్చు.

*Sri N. Sanjeeva Reddy:* Before he says anything, I would like to say, Sir ... ...

ఇప్పుడు ఈ విషయంలో case పెట్టి, వారందరినీ arrest చేసి jail లో పెట్టారు. Case court ముందున్నది. మేము ఉభయులము ఏమి చెప్పినా తమరు ఏది మంచిదో నిర్ణయించండి. 30 వ తేదీన murder అయినమాట నిజమే. దానిని గురించి parties ను arrest చేశారు. ఈ murder కు వారు political colour ఇచ్చారు. అసలు ఆ రెండు పార్టీల మధ్య భూమి తగాదాలు ఉన్నాయి. High Court లో దీనిని గురించి case కూడా నడుస్తోంది. ఈ తగాదా ఈనాడు క్రొత్తగా వచ్చిందికాదు. కోర్టులో కేసు pending గా ఉన్నప్పుడు, వారు, నేను ఊహాల్లోకి పోవడము మంచిది కాదేమోనని భావిస్తున్నాను.

శ్రీ యమ్. సత్యనారాయణరాజు (చీపురుపల్లి - జనరల్) : అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీలో మధ్యాహ్నం రెండుగంటలకు తమ అధ్యక్షతన ఒక ముఖ్యమైన function జరగబోతోంది. మాకందరకు ఆహ్వానాలు వచ్చాయి. రెండు గంటలకు ఆ function కు వెళ్ళి తిరిగి నాలుగు గంటలకు ఇక్కడకు రావాలంటే ఇబ్బందిగా ఉంటుంది గనుక కొంచెం మార్పు ఏదైనా చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : అసెంబ్లీ చాలా ముఖ్యమైనది. కాబట్టి అవన్నీ మాను కొని ఇది పెట్టుకోవాలి, నేను ఒక గంటసేపు ఉండి వచ్చేస్తాను. దానికోసం మన అసెంబ్లీని వాయిదా వేయడం మంచిదికాదు. ఏదో meeting పెట్టు కొం టున్నారు. The place of Youth in Welfare state" అనే మామూలు విషయం, మీకు వీలుంటే వెళ్ళండి, లేకపోతేలేదు, మన business చాలా ముఖ్యమైనది.

**Because we have to pay the members batta, etc., it is also a great expenditure to the public.**

కాబట్టి మన business కు ఏ functions అడ్డం రానవసరంలేదు.

శ్రీ మురళీధరరెడ్డి (ఆత్మకూరు) : సాయంకాలం ఆరు గంటలనుంచి Regional Committee meeting ఉన్నదని notice వచ్చింది.

మిస్టర్ స్పీకర్ : ఆ మీటింగు పెట్టుకోడానికి నన్ను permission అడిగారు. 6 గంటల తర్వాత వారు ఎంతసేపు కూర్చున్నా నాకు ఏమీ అభ్యంతరంలేదు.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం-రిజర్వుడు) : ఈ సమావేశం ఒంటి గంటకు పూర్తి అయిన తరువాత ఒంటిగంటన్నరకు hostel వద్ద బయలుదేరి తమ అధ్యక్షతన జరిగే University function కు attend అయి, తిరిగి నాలుగు గంటలకు మన అసెంబ్లీ సమావేశానికి రావడానికి వీలుగా Bus reservation చేయించమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : అది ఏమీ వద్దు. నా ఆధిపత్యం అనేది ప్రత్యేకతకాదు. నేను రోజూ ఆధిపత్యం వహిస్తూనే ఉన్నాను. రోజూ మీటింగులు జరుగు తున్నాయి. అది ఏమంత ముఖ్యమైనదికాదు.

రెవిన్యూమంత్రి (శ్రీ కె. వెంకటరావు :) గున్నయ్యగారు తప్పకుండా వెళ్ళాలనుకుంటున్నారు గనుక, స్పీకర్ గారి కారులోనే వెళ్ళవచ్చునని నా సలహా.

మిస్టర్ స్పీకర్ : నా కారులో ఎవ్వరినీ ఎక్కించుకోను. తీసుకొని వెళ్ళితే 302 మందినీ తీసుకొని వెళ్ళాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : ముఖ్యమంత్రిగారు తమ కారులో వారి పార్టీవారినందరినీ ఎక్కించుకొని వెళ్ళవచ్చు.

*(Mr. Deputy Speaker in the Chair)*

## SUPPLEMENTARY DEMANDS FOR GRANTS FOR 1958-59 (GENERAL DISCUSSION)

శ్రీ యన్. సి. శేషాద్రి (రాయదుర్గం) అధ్యక్షా ! ఈ సప్లిమెంటరీ డిమాండ్లను చర్చించే సందర్భంలో ముఖ్యంగా మూడు విషయాలను.......

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : మాట్లాడదలచిన సభ్యులు పదినిముషములలో తమ పేర్లను పంపించవలెను. 10 గంటల 30 నిముషములు అయిన తరువాత time fix చేసే విషయం ఆలోచించబడును. అంతవరకు శ్రీ శేషాద్రిగారు మాట్లాడెదరు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు : అధ్యక్షా ! సాధారణంగా ప్రతిపక్షం నుంచి చర్చను ప్రారంభించడం సాంప్రదాయము. ఆవిధంగా ఎప్పుడూ వస్తూ ఉన్నది. కాని ఇప్పుడు ప్రభుత్వ పక్షంవారు ఈ చర్చను ప్రారంభించడం జరుగుతున్నది. దీనిని మొదలు introduce చేసి నట్లయితే ప్రభుత్వపక్షం మాట్లాడవచ్చు అటువంటిది ఏమీ జరుగకుండానే చర్చను వారు ప్రారంభించడం సాంప్రదాయం కాదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : సాధారణంగా Opposition leaders ప్రారంభిస్తారు.

In the absence of the Leader of the opposition, I have no intimation as to who is the Leader of the Opposition. First I saw the chit of Sri Seshadri and, therefore, I have allowed him to speak.

*Sri Pillalamarri Venkateswarlu* That is not the Procedure Sir,

శ్రీ యన్. సి. శేషాద్రి : అధ్యక్షా ! ముఖ్యంగా మూడు విషయాలను మీద్వారా మంత్రిగారి దృష్టికి తేదలచాను. ఈ సప్లిమెంటరీ డిమాండ్ లో, విద్యుచ్ఛక్తి గురించి కొంతడబ్బు కోరడం జరిగింది: అది యివ్వడంకూడ సమంజసమే అని భావిస్తున్నాను. అయితే సంవత్సరం బడ్జెట్టు చూచినప్పుడు

ఈ విద్యుచ్ఛక్తి కార్యక్రమాలు, అంతత్వరగా సాగడంలేదేమో అనిపిస్తున్నది. జనాభాను దృష్టిలో పెట్టుకొని, మనం అధికాహారోత్పత్తికి అగ్రస్థానము ఇస్తున్నప్పుడు దానికి ముఖ్యమైనటువంటి విద్యుచ్ఛక్తికి కావలసినంత డబ్బు కేటాయింపు జరగడం లేదేమోననే యోచన చేయవలసియున్నది. ఈ విద్యుచ్ఛక్తి స్కీములను అమలు జరపడంలో పెద్ద ప్రతిబంధకము ఒకటి ఉన్నది. Percentage of returns అనేదానిపై ఈస్కీములను మంజూరుచేయకుండా ఉండడం జరుగుతూంటే, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగారి వద్దకు, ఈవిషయంపై representation వెళ్ళినాము. అప్పుడు returns 11% ఉంటే దానిని 10% కు తగ్గించారు. ఈ విషయంలో ప్రభుత్వాన్ని అభినందించవలసి యున్నది. అయినప్పటికి ఇతరరాష్ట్రాలతో పోల్చి చూచినట్లయితే 10% కు తగ్గించినప్పటికి కూడ అంత లాభదాయకంగా కనుపించడంలేదు. మైసూరురాష్ట్రంలో అసలు remuneration అనే ప్రశ్నలేదు. కేరళరాష్ట్రంలో, కమ్యూనిస్టు ప్రభుత్వం రాకముందే 6% returns ఉండేది. ఆపరిస్థితులలో మనకు 10% remuneration అన్నప్పుడు చాలా కష్టంగానే ఉంటున్నది. ఈవిషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను. రాయలసీమ డెవలప్‌మెంటుబోర్డు "రాయలసీమ ప్రాంతానికి 8% ఉంచినట్లయితే remunerative గా ఉండగలదని, లేకపోయినట్లయితే ఏవిధమైన స్కీములు అమలు జరపడానికి వీలుపడదని" అభిప్రాయం వెలిబుచ్చినది. కాబట్టి ఈసందర్భంలో ప్రభుత్వదృష్టికి ఒకవిషయం తీసుకొని రాదలచాను. ఆబోర్డు సూచించినట్లుగా రాయలసీమ ప్రాంతానికి 10% నుంచి 8% కు తగ్గించినట్లయితే క్రొత్త స్కీములను formulate చేయడానికి వీలుఉంటుంది. కాబట్టి ఆవిధంగా తగ్గించవలసినదిగా కోరుచున్నాను. కేవలం అగ్రికల్చరల్ లోడ్ స్కీమ్సు అయినట్లయితే అది industrial load కు గాని, డొమెస్టిక్ లోడ్‌కుగాని ఉపయోగపడదు. ఆసందర్భాలలో కేవలం అగ్రికల్చరల్ లోడ్ formulate గల స్కీమ్సువల్ల 10% రెమ్యునరేషన్ రావడంకష్టం. కాబట్టి కనీసం, predominently అగ్రికల్చరల్ loads కు ఉపయోగించే స్కీమ్సుకైన ఈ 8% అప్లయిచేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఈస్కీములకు తగినంత ధనాన్ని కేటాయించలేక పోతున్నది. కేంద్ర ప్రభుత్వంనుంచి మనకు తగినంత సహాయం, రాకపోయినప్పటికి, మన రాష్ట్రప్రభుత్వమే, ప్రత్యేకంగా విద్యుచ్ఛక్తికోసం ఒక State-loan float చేసినట్లయితే మేమంతా అందుకు తగు ప్రయత్నంచేస్తాము. ఆ డబ్బంతావిద్యుచ్ఛక్తి కార్యక్రమాలకే ఖర్చుపెడతామని ప్రభుత్వం హామీయివ్వాలి. అలాచేసినట్లయితే ప్రజలు కూడా ముందుకువస్తారు. ఈవిద్యుచ్ఛక్తిస్కీములను అమలుపరచడంద్వారా, అధికాహారోత్పత్తి సాధనకు కూడ పూనుకొన్నవాళ్ళము అవుతాము.

నా నియోజకవర్గంలో యిటువంటివి కొన్ని స్కీములను, దాదాపు రెండు సంవత్సరాలక్రిందటే ప్రభుత్వానికి పంపుకొన్నాము. మంత్రులు వచ్చినపుడల్లా ఆ స్కీముల గురించి మనవిచేస్తూనే ఉన్నాము. మొన్న విద్యుచ్ఛక్తి శాఖామంత్రి గారు వచ్చినప్పుడు కూడ తెలియజేశాము. అపుడు వారు 'ఎప్పుడో ఎలక్ట్రిసిటీ బోర్డు వస్తుంది. ఇవన్నీ వారు చూస్తారు' అని చెప్పి వెనుకకు నెట్టడం జరిగింది. నిన్నకూడ వారిని కలుసుకొని ఈ స్కీముల సంగతి చెప్పాను. ఏవిధమైన ప్రాజెక్టులు కాని, నీటివనరులు గాని లేనటువంటి ప్రదేశము కాబట్టి, ఈ సంవత్సరం ఆ మూడు స్కీములను శాంక్షన్‌చేసినట్లయితే, అధికాహారోత్పత్తికి కూడ, ఆ స్కీములు ఉపయోగపడతవని మనవిచేస్తున్నాను. డీసెల్ స్టేషన్స్ ఎక్కడ అంటే అక్కడ పెట్టడం జరుగుతున్నది. ముఖ్యంగా కళ్యాణదుర్గం డీసెల్ స్టేషన్స్ చూచినట్లయితే, కేవలం రోజుకు ఆరుగంటలు మాత్రమే దీనిద్వారా విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్నది. దీనివల్ల అటు రైతులకు గాని, ఇటు ఇండ్లదీపాలకు గాని, పరిశ్రమలకు గాని ఉపయోగం లేకుండా ఉన్నది. ఈ డీజెలు స్కీములకు దాదాపు రెండున్నర కోట్లఖర్చు అయినట్లు తెలుస్తున్నది. ఈ రెండున్నరకోట్ల ఖర్చుతో రాయదుర్గంనుండి, కళ్యాణదుర్గానికి H. P. లైను తీసుకొనిపోయే అవకాశం ఉన్నది. ఈ విధంగా వేసినట్లయితే త్రోవలో ఉండే కొన్ని గ్రామాలకు, విద్యుచ్ఛక్తి సరఫరాచేసే అవకాశం కూడ ఉంటుంది. ఇక ముందునుంచి అయినా ఈ డీజెలు స్కీమ్స్, లైనుతీసుకునిపోయే స్కీమ్స్ రెండూ ఒకే ఖర్చుతో అయినట్లయితే, డీజెలు స్కీమ్స్‌కు తక్కువ ప్రిఫరెన్సు, లైను స్కీమ్స్‌కు ఎక్కువ ప్రిఫరెన్సు యిస్తే చాలా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. దీని విషయంలో ప్రభుత్వం శ్రద్ధవహించాలని కోరుతున్నాను. ఈ డీజెలు స్కీమ్స్ ఒక street lighting కు తప్ప మరిదేనికి, ఏయితర వర్గాలకు అంతగా సహాయపడదని నేను భావిస్తున్నాను.

ఇక ప్రభుత్వంలో జరుగుతున్న జాప్యం గురించి మంత్రివర్గం దృష్టికి తీసుకొని రాదలచాను. రాయదుర్గానికి, మంచినీటి సప్లయి గురించి ఒక పథకాన్ని, ఆ పంచాయతీ సుమారు రెండు సంవత్సరాలక్రిందట ప్రభుత్వానికి పంపుకున్నది. దానికి కావలసిన investigation ఖర్చులు మొదలగువాటికి సుమారు ఆరువేల రూపాయలుకూడ కట్టినారు. ఈ రెండు సంవత్సరాలనుంచి కేవలం కరస్పాండెన్సే జరుగుతున్నది కాని ఇంతవరకు ఆ స్కీము ఒక ఆకారానికి రాలేదు. ఎన్నో మారులు దీనిని గురించి అసెంబ్లీలో చెప్పడము జరిగింది. రాయదుర్గానికి వచ్చిన ప్రతిమంత్రికి దానినిగురించి విన్నవిస్తూనే ఉన్నాము. కాని ఆ స్కీము ఏమైనదో తెలియదు. Investigation కాలేదేమో అనుకుంటె ఫరవా

లేదు. Investigation ఎప్పుడో అయింది. కాని అది శాంక్షన్ అయి రాయ దుర్గానికి మంచినీటి సప్లయి ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితులు ఏర్పడినవి.

నీటి సరఫరా వంటి ముఖ్య సమస్యల విషయంలో కూడా correspondence లో ఎక్కువ వ్యవధి తీసుకుంటోంది. దీనితో ప్రజలు చాలా నిరుత్సాహ పడుతున్నారు. మొన్ననే నేను పోయినప్పుడు రాయదుర్గం పంచాయతీవారు ప్రత్యేకంగా చెప్పిఉన్నారు. రాయదుర్గం మంచినీటి పథకం గురించి వెంటనే investigation చేయించాలని విన్నవిస్తున్నాను. ఇదివరలో బ్రహ్మానందరెడ్డిగారు Local Administration మంత్రిగా ఉన్నపుడు బళ్లారి జిల్లాలో lock up అయి పోయిన జిల్లాబోర్డు నిధుల విషయమై చర్చ జరిగింది. వారికి నివేదించు కొన్నాము. దానిపై వారు ప్రత్యేకశ్రద్ధ తీసుకుని బెంగుళూరు వెళ్ళి మైసూరు ప్రభుత్వంతో సంప్రదించి అక్కడ ఉండే funds మనకు transfer చేయడానికి ప్రయత్నించారు. కొంతవరకు funds కూడా వచ్చాయి. కాని 1953 వ సంవత్సరంలో మనకు రావలసిన funds 1957 లో రావడంవల్ల ఈ మధ్య కాలంలో— 4½ సంవత్సరాలలోను— accumulate అయిన వడ్డీని ఉపాధ్యా యులకు ఇవ్వడంలేదు. నాలుగున్నర సంవత్సరాలనుండి lock up అయిన ప్రావిడెంట్ ఫండ్ ఇచ్చారే కాని వడ్డీ ఇవ్వడంలేదు. లెక్కవేసుకుంటే సుమారు కొన్ని వేల రూపాయలు అవుతుంది, అసలే బీద స్థితిలో ఉన్న ఉపాధ్యాయులకు వడ్డీ ఇవ్వకుండా ఉండడం అన్యాయం. మైసూరు ప్రభుత్వంతో సంప్రదిస్తారో లేక ముందుగా మన ప్రభుత్వమే ఇచ్చి, మైసూరు ప్రభుత్వంనుంచి తీసుకుంటారో కాని ఈ విషయం పరిష్కరించి 1953 వ సంవత్సరంనుంచి రావలసిన వడ్డీని ఇప్పించాలని కోరుతున్నాను. ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, ప్రభుత్వం సప్లిమెంటరీ గ్రాంటులను 30 లక్షలకు ప్రవేశపెట్టినారు. మొదటిదానికంటె 10%ఎక్కువ ఖర్చుచేయవలసి వచ్చిందని ఒక నోటుకూడా ఇచ్చినట్లు కనబడింది. విద్యుచ్ఛక్తి విషయంలో శేషాద్రిగారు చెప్పారు. ఇతరవిషయాలలోకూడా అనేకం ప్రధాన మైనవి ఉన్నాయి. చెఱకువిషయం ప్రధానమైనది. Cess fund అనేది ఒకటి ఉన్నది. ప్రతిసంవత్సరం 10 లక్షల టన్నుల చెఱకు సుమారు పండుతోంది. దానిపై 50 లక్షల రూపాయలు cess fund రూపంలో వస్తున్నది. దీనిని ప్రత్యేకించి చెఱకు పండేప్రాంతంలో రోడ్లకొరకు ఉపయోగిస్తామని ప్రభుత్వం వాగ్దానాలు చేశారు. సెస్‌ను రు. 3 లనుంచి రు 5 లు వరకు పెంచినపుడు ఆర్థిక మంత్రిగారు వాగ్దానం చేశారు. ఈ డబ్బును general funds లో కలిపివేయడం చెఱకు పండేప్రాంతాల రోడ్లపై కొంచెంకూడా ఖర్చుచేయకపోవడం విచార

కరం. మనరాష్ట్రం మొత్తానికి మూడు సంవత్సరాలకు 30 లక్షలరూపాయలు ఇచ్చాము అన్నారు. National highways, State highways మీద ఈడబ్బును ఖర్చుచేస్తున్నారు. Feeder roads విషయం ఏమిటి ? ఈ రోడ్లమీదుగా చెఱకును మిల్లుకు చేర్చాలంటే బండ్లు విరగడం, ఎద్దులు చావడం జరుగుతోంది. చాలా కష్టంగా ఉంది. ఈ రోడ్లను బాగుచేయించే విషయమై తగినశ్రద్ధతీసుకొనడంలేదు. ప్రభుత్వపరిపాలన అంతా పక్షపాత దృష్టితో జరుగుతున్నదని చెప్పక తప్పదు. ఇటువంటి లోపాలను సర్దుకుంటామని ముఖ్యమంత్రిగారు అనేకసార్లు చెప్పారు. అయినా బ్లాకుకమిటీలలో ప్రత్యేకించి తమ పార్టీవారినే వేసుకొనడం జరిగింది. మొన్ననే చర్చించబడిన ఖాదీ, గ్రామపరిశ్రమలబోర్డులో నియమించిన 14మంది లోను ఒక్కరుకూడా ప్రతిపక్షం నుంచి రాలేదు. పోనీ ఆవిషయాలలో అనుభవం ఉన్నవారినైనా వేశారా అంటే, అదికూడా లేదు. ప్రభుత్వ పక్షమువారితో ఆ బోర్డును నింపడానికిమాత్రమే ప్రయత్నం చేశారు. సహకారసంస్థలున్నాయి, జిల్లా సహకార కేంద్ర స్టోర్సును మార్కెటింగ్ సొసైటీలుగా మార్చారు. వాటికి మూడు సంవత్సరాలవరకు నామినేషన్లు అని పెట్టారు. ఈ సంవత్సరం డిసెంబరులో ఎన్నికలు జరుగవలసి ఉన్నది. కాని వాటిని ఆపుచేసి నామినేషన్లు అంటున్నారు. అంతటితో వదిలిపెడుతున్నారా అంటే లేదు. చిత్తూరు సహకార బాంకుకు డైరక్టర్ల ఎన్నిక పూర్తి అయి ప్రెసిడెంటు ఎన్నిక జరుగబోయే ముందు ఆ ఎన్నికను ఆపివేశారు. ఎవరో నామినేటెడ్ సభ్యుడొకడు ప్రెసిడెంటు ఎన్నిక నోటీసు సకాలంలో అందలేదని అభ్యంతరం పెట్టినాడు. కాబట్టి ఎన్నికను ఆపుచేశారు; బోర్డును కూడా రద్దు చేశారు. తమపార్టీవారు ఎన్నికలలో గెలువలేకపోతారని స్పష్టమయేసరికి ఎన్నికలను రద్దుచేసి నామినేషన్లతో నింపవలసిన అవసరం కలుగుతున్నది. వ్యవసాయ కూలీలకు సంబంధించిన Minimum Wages Committee లో ప్రతిపక్షానికి స్థానంలేదు. తాలూకా రంగంలో అనేకకమిటీలు వేశారు. అందులో ఒక్కదానికీ ప్రతిపక్షానికి స్థానంలేదు. ఆంధ్రదేశంలో Andhra Trade Union Congress కు బలమైనస్థానం ఉన్నది. అనేక సంఘాలు అందులో affiliate అయి ఉన్నాయి. వాటిలో ఒక్కదానికి ప్రాతినిధ్యం ఇవ్వలేదంటే పరిపాలన ఎంత పాక్షికదృష్టితో జరుగుచున్నదీ తెలుస్తుంది. ఇటువంటి విషయాలు ఎన్నయినా ఉన్నాయి. సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ కమ్యూనిస్టుల ప్రచారంవల్లనే రాజకీయ హత్యలుగా రూపొందుతున్నాయని అన్నారు. ఇటువంటి పరిస్థితులకు అధికారంలోవున్న కాంగ్రెస్ పక్షం, మంత్రులు కారణమని కమ్యూనిస్టుల ప్రచారంచేయుటలేదని చెప్పవలసియున్నది. మధిరలో జరిగిన ఘటనలుచాలా దారుణంగా ఉన్నాయి. నవంబరు 7 నుంచి ఈనాటివరకు అనేకఘటనలు జరిగాయి. ఆరోజున సభజరుగుతుంటే దారులుకాసి

కొట్టారు. ఈవిషయం ప్రభుత్వందృష్టిలోనికి తీసుకువచ్చారు. ఇంతవరకు ఎవరిపైనా కేసులుపెట్టలేదు. ఇండ్లు తగులబెట్టారు. యువకులను బజారులోనికిలాగి వారి మెషీనులను బ్రద్దలుగొట్టారు. ఇంతవరకు ఈవిషయమై కేసులుపెట్టలేదు. ఈ విషయాలపై విచారించడానికి పూనుకున్న సబ్-ఇనస్పెక్టరును శెలి(గ్రాములమీద ట్రాన్సుఫరు చేశారు. ఎందువల్ల ఇట్లా చేయవలసి వచ్చిందో అర్థంకాదు. దీని వెనుకనున్నది ఎవరో చెప్పవలసియున్నది. 30 వ తేదీన వెంకటాపురంలో ఒక యువకుని హత్యచేస్తే—

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, తమద్వారా ఒకమనవి. ఇవి సప్లిమెంటరీ డిమాండ్లు; జనరల్ బడ్జెటుమీద చర్చకాదు. ఇందులో ఉన్న విషయాలమీద చెబితే జవాబు చెప్పడానికి వీలుంటుంది కాని 'వెంకటాపురం, పుల్లాపురం' అంటే సమాధానం చెప్పడానికి వీలుండదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఇందులో **Ministers, Headquarters Staff** మొదలైనవి ఉన్నాయి. ఆరునెలలనుంచి, పరిపాలన ఎలా జరుగుతున్నది చెప్పక పోతే మేము ఎందుకు ఎన్నుకోబడ్డామో అర్థం కావడం లేదు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. 5 వ తారీఖున నేను అడ్జర్నుమెంటు మోషను ఇస్తే, 16 వ తారీఖున, కేసులు పెట్టారు కాబట్టి ఇక్కడ విచారించ డానికి వీలులేదు అంటున్నారు. 5 వ తారీఖునుంచి 16 వ తారీఖువరకు ఆలోచించకుండా, 16 వ తారీఖున, కేసుపెట్టాం కాబట్టి విచారించడానికి వీలు లేదని చెప్పవలసిన అవసరం ఏమిటో తెలియడంలేదు. 30 వ తారీఖున హత్య జరిగింది. 36 గంటల తరువాత పోలీసులువెళ్ళి విచారణ చేశారు. విచారణకే 1½ రోజులు ఎందుకుపట్టినదో తెలియదు. ఈవిషయమై ప్రభుత్వం ఆలోచించాలి. నాకు తెలిసినంతవరకు, ఇంతవరకు కేసుపెట్టలేదు. అరెస్టుచేసి జైలులోమాత్రం ఉంచారు. కదిరితాలూకాలో లింగయ్యశెట్టి అనేవానిని భూస్వాములు, రౌడీలు కలిసి కళ్ళల్లో గుండుసూదులు గుచ్చారు. అతని కండ్లు పోయినాయి. ఈ విషయంకూడా ప్రభుత్వదృష్టికి వచ్చింది. ఇటువంటి దారుణమైన సంఘటనలు జరుగుతుంటే తగుశ్రద్ధ తీసుకోనకుండా ఎవరో కొద్దిమంది రాజకీయ ప్రచారం చేసి తగిన వాతావరణం సృష్టిస్తున్నారు తప్ప ఏమీలేదని చేతులు తుడుచు కోవడం సరియైన పద్ధతి కాదని చెప్పవలసి యున్నది.

అందరికీ అందుబాటులో వుండేట్టు ప్రభుత్వము ఎరువులు సరఫరాచేస్తుం దని చెపుతున్నారు. ఈ ఎరువుల విషయములో **black market** జరుగు తోంది. ఈ విషయము ప్రభుత్వ దృష్టికి తీసుకోనిరాబడింది. సహకారసంఘాల ద్వారా గాని మరొక రూపములో గాని అమలుపరచాలని చెప్పినప్పటికి కూడ

తమ చెప్పుచేతులలో వున్నవారికి గాని తప్ప ఇతరులకు ఇవ్వడము లేదనే complaints ప్రభుత్వ దృష్టికి వచ్చినా వారుఏమీ చేయడములేదు. కాని budget లో ఈ ఎరువులు పంచిపెట్టడానికి కొంత డబ్బు కేటాయించడము జరుగుతోంది. ఈ సొసైటీల ద్వారా సక్రమమైన విధానంలో పంపిణీ జరిగేట్టు చూడాలి. కేంద్రప్రభుత్వమునుంచి మనకు వచ్చే కోటా సరిగా వచ్చుటలేదు. సరుకు సరిగా లేకపోవడమువల్ల black market జరుగుతోంది. దీని విషయమై ప్రభుత్వము ఆలోచించాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీ అభిప్రాయాలు తెలిపేటప్పుడు అన్ని demands కుసంబంధించినవి general గా discuss చేయవచ్చును, కాని మీ ముందు లేని demands మీద discuss చేయడానికి వీలుండదు. అది దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : Welfare department కు పెద్ద పద్దు చూపించారు. దానిని గురించి 30 లక్షలు ఖర్చుపెడుతున్నామని అన్నారు. కాని ఆ మొత్తము దేని నిమిత్తము ఖర్చుపెట్టుతున్నారు? Scheduled Castes అభివృద్ధి గురించి ఖర్చుపెడుతున్నారా అంటే అదీలేదు. Sanction was accorded for the incurring of an expenditure not exceeding Rs. 2,24,000 towards the construction of the quarters of the High ways staff వెనుకబడిన కొండజాతుల అభివృద్ధికి High ways Department క్రింద భవనాలు కట్టుతున్నారు. 2,24,000 రూపాయలు High ways Department లో ఖర్చుపెడుతున్నామని చూపించారు. ఇది వారికి ఏవిధముగా ఉపయోగపడుతోంది? ఇది తీసుకొనివచ్చి ఇంకొకదానిలో చూపిస్తే సరిపోయేది. Scheduled castes ఔన్నత్యముకొరకు ఖర్చుపెడుతున్నామని ప్రచారం చేసేదానికి ఉపయోగపడే పద్దేకాని మరొకటికాదు. ఇళ్ళస్థలాలకు డబ్బు ఇవ్వాలంటే తక్కువమొత్తము చూపించారు. Supplimentary grants లో చూపిస్తారని అనుకొన్నాము. కాని తక్కువ మొత్తాన్ని చూపించడం జరిగింది. ప్రశ్నల సందర్భములో ఇచ్చిన జవాబులనుబట్టి యీ యిళ్లస్థలాలమీద ఎంతెంత డబ్బు ఖర్చుపెడుతున్నది తెలుస్తుంది. మన state ఖర్చుపెట్టేది రు. 9 లక్షలు మాత్రమే వుంది. అనేక గ్రామాలలో ఇళ్లస్థలాలు కావాలని కోరుతున్నారు. రు. 9 లక్షల చొప్పున ఖర్చుచేస్తే పేదవారికి త్వరలోనే నివేశన స్థలాలు ఇవ్వ గలుగుతారా అని అడుగుతున్నాను. ఈ మొత్తాన్ని ఇంకా పెంచాలి. Irrigation పద్దులో బుడమేరు flood bank గురించి చెప్పారు. బుడమేరు flood bank కొంతవరకు నిర్మించారు. కాని 40సంవత్సరములనుంచి రైతాంగంజరిపిన ఆందోళన ఫలితముగా diversion దగ్గరనుంచి క్రిందివరకు flood bank తీసుకొని

వచ్చారు. ఇంకా 8 మైళ్ళ వరకు వుంది. జమిందారులు పూర్వము గట్లు పోసి maintain చేస్తూ వుండేవారు. మరమ్మతులు సరిగా లేవని జమిందారులు పోవాలని అన్నారు. వారు పోయారు. ప్రభుత్వము వాటి విషయములో ఇంత వరకు శ్రద్ధ తీసుకొనలేదు. ప్రతి సంవత్సరము ఆ banks కొట్టుకొని పోవడము జరుగుతోంది. రెండు బుడమేరులు కలిసే ప్రాంతముల నుంచి diversion కాలువ వరకు flood banks ఏర్పాటు చేస్తే 7, 8 గ్రామాలకు సదుపాయములు కలుగడానికి, పంటలు బాగా పండడానికి అవకాశము వుంటుంది. కృష్ణా జిల్లాలో చాల స్కీములు వున్నట్లుగా చూపించారు. నిన్న ప్రశ్నలసమయములో కృష్ణాజిల్లాలో Betterment tax వేస్తామని తెలిపారు. tax వేయవద్దని చెప్పను. ఉన్నపరిస్థితులు చూచి చేయడం మంచిది. నా నియోజకవర్గంలో 3,4 సంవత్సరముల క్రితం ఒక లక్ష 50 వేలు ఖర్చుపెట్టి ఒక చెరువు త్రవ్వించారు. కాని ఒక్క ఎకరము కూడా సాగు అవడంలేదు. ఆ చెరువు ఇంతకూ నిండలేదు. ఈవిధమైన పనులు P. W. D. వారు చేస్తున్నారు. వాటికి Betterment tax వేయడము న్యాయముకాదని మీద్వారా మనవిచేస్తున్నాను. అవన్నీకూడ సముద్రపు ఒడ్డునవున్న ప్రాంతాలు. అక్కడ ఇంకా కాలువలు త్రవ్వాలని ప్రయత్నాలు జరుగుతున్నప్పటికి యింకా అవి అమలులోకి రాలేదు. అటువంటి ప్రాంతాలలో Betterment tax వేయడం న్యాయంకాదు. 3,4 సంవత్సరాలకు పరిమితముచేసి వసూలు చేయకుండా ఇంకా కొంత కాలము పెంచి, వసూలు చేయడము ధర్మం. చవిటిపర్రలు సాగులోనికి తీసుకొనిరావడానికి రైతులు ఇప్పుడే ప్రయత్నం చేస్తున్నారు. Education departmentకు చాలమొత్తము కేటాయించారు. ఆంధ్రదేశములోని 3 జిల్లాలలోని Aided schools తీసుకొనడము జరిగింది. ఇంకొక 3 జిల్లాలలోని స్కూళ్ళను తీసుకొనబోతున్నారు. మంచిదే. ఈ కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చాము. ఇప్పుడు కూడ కోరుతున్నాము. అనేక జిల్లాలలో Elementary schools లో ఉపాధ్యాయులను నియమించేటప్పుడు పాత ఉపాధ్యాయులను తీసివేయక వారందరికి పనులు కల్పించాలి. వారందరిని permanent ఉద్యోగస్తులుగా చేయవలసిన అవసరం వుంది. అనేకచోట్ల కొత్తస్కూళ్ళు పెట్టడం జరుగుతోంది. ఇప్పుడువున్న schools ప్రజల అవసరాలు తీర్చేందుకు చాలవని వారికి తెలుసు. ఉద్యోగాలుఇచ్చేటప్పుడు Service Commission వారికి refer చేయమంటే చేయడానికి వీలుపడదన్నారు. గుఱ్ఱంమీద కూర్చున్నవారి చేతిలోనే కళ్ళెంవుండాలని చెప్పారు. ఈఉద్యోగాలు ఇచ్చే అధికారము వారిచేతులలోనే వుండాలన్నారు. ఇది సరైనదికాదు. తెలంగాణా ప్రాంతములో 209 schools అదనంగా ఏర్పాటుచేయాలని చెప్పారు.

వెంటనే పనిప్రారంభించాలి. ఈప్రాంతము విద్యావిషయకముగాచాల వెనుకబడి వుంది. ఉద్యోగాలను నిర్ణయించే కార్యక్రమము Service Commission కు ఇవ్వవలసివుంట్నుంది.

మనరాష్ట్రంలో నిరుద్యోగసమస్య చాలా తీవ్రంగా ఉన్నది. లక్షమంది Employment Exchanges లో రిజిష్టరు అయ్యారు. అందులో 9,000 మందికి మాత్రమే ఉద్యోగాలు చూపించారు. అంటే 11 వ వంతు మందికి మాత్రమే ఉద్యోగాలుచూపించారు. వీరిలోకొంతమంది మాత్రమేచదువుకున్నవారు. కొంత మంది School Final వరకు చదువుకున్నారు. ఉద్యోగాలు కావలసినవారిని Employment Exchanges నుండి అడగడంలేదు. ఈవిధంగా ప్రభుత్వం తన గుప్పిట్లో అన్నీ పెట్టుకోవాలనడం సరియైనదికాదు .ప్రభుత్వంచేత నియమింపబడిన Service Commission ద్వారా ఉద్యోగ నియామకాలు జరిగేటట్లు చూడడమే సరియైన విధానం అవుతుందని తమద్వారా వారి దృష్టికి తెస్తున్నాను. జమిందారులకు నష్టపరిహారంగురించి సప్లిమెంటరీ బడ్జెటులోకూడా తీసుకు వచ్చారు. మరల నష్టపరిహారం యివ్వవలసిన అవసరం ఎందువల్ల వచ్చింది ? జమిందారులకు bonds రూపంలో యివ్వాలనే ఆలోచనవుందని కాలయాపన చేస్తున్నారు. వారికి bonds రూపంలో నష్టపరిహారం యిస్తే సరిపోయేది. చిన్న చిన్న జమిందారులకు ఇప్పుడే యివ్వవచ్చు. కాని పెద్దపెద్దవారికి bonds రూపంలో యిస్తేచాలు. స్థానికసంస్థల పరిపాలన చాలా అధ్వాన్నంగావుందని ప్రభుత్వానికి తెలుసును. జిల్లాలలో వరదలకు కొట్టుకుపోయిన ప్రాంతాల అభివృద్ధికి డబ్బుయిచ్చారు. ఆ తేవణలేదు. కాని జిల్లాబోర్డు రోడ్లు ప్రయాణం చేయడానికి వీలులేకుండావున్నాయి. జీవితాన్ని భీమాచేయించుకొన్న తరువాతనే ఆరోడ్లమీద ప్రయాణంచేయడం మంచిదేమోననిపిస్తుంది. ఆరోడ్ల విషయంలో శ్రద్ధచూపాలి. ఈ సప్లమెంటరీ గ్రాంట్లలో చాలా items మార్చాల్సిన అవసరంవుందని ప్రభుత్వం దృష్టికితెస్తూ, కోత తీర్మానాలివ్వబడ్డవి అని దృష్టిలో పెట్టుకుంటారని తలిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు (సిద్దిపేట): అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ సప్లిమెంటరీ డిమాండ్లను బలపరుస్తూ తమద్వారా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. తెలంగాణా ప్రాంతంలో ఆంధ్రరాష్ట్రం యేర్పడకముందు పర్పాటు చేసిన కళాశాలలను ప్రభుత్వం స్వాధీన పరచు కుంటుందని ముఖ్యమంత్రిగారు, విద్యామంత్రిగారు ఆర్థిక మంత్రిగారు ఈ సభా వేదికనుంచి, యితరచోట్ల, కూడా ఎన్నోసార్లు చెప్పినారు. అందుకు వారిని నేను అభినందిస్తున్నాను. వారిలో వుండే ఆశయం మంచిదే. తెలంగాణాలో

విద్యాభివృద్ధి కావాలన్న ఉత్సాహం వారిలో వుంది. కాని ప్రభుత్వ వైఖరి చూస్తే యింకా యెందుకు ఆలస్యం జరుగుతుందో అర్థంకావడం లేదు. ఈ కళాశాలలు private management లో వుండి వారికి తగిన ఆర్థిక సహాయంలేక సక్రమంగా నడవడం లేదని ప్రభుత్వానికి కూడా తెలుసును. ఒకసారి ఒక వాగ్దానంచేసి commitment చేసిన తరువాత ఒక్క నల్లగొండ కళాశాల మాత్రమే స్వాధీనం చేసుకొనబడినది. ఇతర కళాశాలలను స్వాధీనం చేసుకోక పోవడానికి గల కారణాలు యేమిటో తెలియడం లేదు. Pre-University Course, Three Years Degree Course లను ఏర్పాటు చేసిన కళాశాలలకు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషను పఖాన సహాయం చేయడం జరుగుతున్నది. కాని నూతనంగా తెలంగాణాలో యేర్పాటు చేసిన కళాశాలలకు ఏ విధమైన సహాయం చేస్తున్నట్టుగాని, చేయబోతున్నట్లు గాని వినికిడిలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ విషయంలో కూడా శ్రద్ధతీసుకుని తొందరగా వీటికి సరియైన సహకారం వచ్చేటట్లు చూడాలి. ఈ కళాశాలలు నూతనంగా start చేయబడ్డవి. వీటికికూడా ఆంధ్రలోని కళాశాలల మాదిరిగా ఎక్కువ గ్రాంట్లు యిచ్చి సుస్థిరంగా నడిచేటట్లు చూడాలని కోరుతున్నాను. ఒకసారి వాగ్దానం చేసిన దానిని తొందరగా ఆచరణలోకి తీసుకురావడం బాగుంటుంది. ప్రాథమిక విద్య విషయంలో తెలంగాణాలో ఖర్చు పెట్టవలసినంత డబ్బు అంతా ఖర్చు పెట్టడం లేదు. మా నియోజకవర్గంలో ఒక సంఘటన జరిగింది. రెండు సంవత్సరాల నుంచి లింగారెడ్డిపల్లి అనే గ్రామంలో ప్రాథమిక పాఠశాల నడుస్తూ వున్నది. రెండు సంవత్సరాలయిన తరువాత విద్యాశాఖవారికి అది లింగారెడ్డిపల్లి స్కూలు కాదని లింగరాజపల్లి స్కూలు అని తెలియడంవల్ల దానిని అక్కడ నుంచి తీసివేసి ఇంకో గ్రామానికి మార్చడం జరిగింది. దీనివల్ల ఆ గ్రామ ప్రజలలో చాలా ఆందోళన బయలుదేరినది. నిజంగా యీ Departments యింత గ్రుడ్డిగా యెందుకు ప్రవర్తిస్తున్నారో అర్థం కాకుండా వుంది తెలంగాణాకు ప్రత్యేకించిన డబ్బు చాలాభాగం ఖర్చుకాకుండా మిగిలిపో. తున్నది. ఆలస్యం చేయకుండా ప్రతి గ్రామంలో ఒక స్కూలు ఏర్పాటు చేసేటట్లు చూడాలి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణా ప్రాంతంలో, తాలూకాకేంద్రాలలోనూ, పెద్దపెద్దగ్రామాలలోనూ విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతున్నందుకు అభినందిస్తున్నాను. ఒకవిషయంమాత్రం తెలియ జేయ దలచుచున్నాను. దీపాలు వెలిగినంత మాత్రాన వచ్చేలాభంలేదు, ఎక్కువ లాభపడాలంటే వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి దొరికేటట్లు చూడాలి. వ్యవసాయాభివృద్ధికొరకు line వున్న ప్రతిగ్రామానికి electricity వచ్చేటట్లు చూడాలి. ఇంకొక శ్చర్యకరమైనవిషయం తెలంగాణా tariff rate. ఆంధ్రలో

electricity tariff rate తక్కువగావుండి తెలంగాణాలో హెచ్చుగా వుండడానికిగల కారణాలు అర్థంకావడంలేదు. దీనినికూడా ఆంధ్రలోవున్న స్థాయికి తీసుకురావాలి. గ్రామాలకు సంబంధించిన చెఱువు, కుంటలను.బాగుచేయడంలో కూడా ప్రభుత్వం చాలా శ్రద్ధతీసుకుంటున్నది. కాని ఇరిగేషను డిపార్టుమెంటు వారు సక్రమంగా పనిచేయడంలేదు ఈమధ్యనే నానియోజకవర్గంలో ఒక గ్రామంలో ఒకచెరువు బాగుచేయించాలని డిపార్టుమెంటువారిని కోరగా బాగు చేయించారు. ఆచెరువు బాగుచేయించకముందు 100 ఎకరాలు సాగైతే ఆచెరువు బాగుచేయించిన తరువాత 20 ఎకరాలైనా సాగుకాలేదని చెబితే చాలా సిగ్గుచేటుఅనిపిస్తుంది. ఈడిపార్టుమెంటు ఎక్కడికి పోతుందో అర్థం కాకుండావుంది, సహకారపు సంఘాలలోకూడా పని సక్రమంగా జరగడంలేదు. కావలసిన అప్పు సమయానికి దొరకడంలేదు. దుబ్బాక, లచ్చపేట ప్రాంతాలలో చేనేత సహకారసంఘాలలోని వారికి rebate డబ్బు చాలా ఎక్కువ రావలసి వుంది. ఉద్యోగస్థులు తొందరగా యీడబ్బు యివ్వాలని recommend చేసి నప్పటికీ directors జాప్యం చేస్తున్నారు. Co-operative Department లో red tapism, corruption ఎక్కువగావుంది. దానివల్ల ప్రజానంస్థలలో కొంత ఆందోళన బయలుదేరినది. దానిని దూరంచేయాలని నేను కోరుతున్నాను. నానియోజకవర్గంలో దుబ్బాక, లచ్చపేట ప్రాంతంలో కాళ్ళుచేతులువాచడం బోదకాలువ్యాధి మొదలైనవి విపరీతంగా ఉన్నవి. దానిగురించి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని Department కి విన్నపం చేసుకొనడం జరిగింది. కాని అది cure అయేబదులు యింకా యెక్కువ అవుతున్నది. తొందరగా దానికి చికిత్స పదుపాయాలు చేయించకపోతే ఆప్రాంతంఅంతా ఆవ్యాధి ప్రబలే అవకాశంవుంది.

ముఖ్యముగా రెవిన్యూశాఖలో గ్రామాధికార్లకు, సేట్‌సింధీలకు బలోటాదార్లకుయిస్తున్న వేతనాలను హెచ్చించడము గురించి ప్రభుత్వము ఆలోచిస్తున్నదని 2 సంవత్సరాలకు పూర్వమే చెప్పడము జరిగినది. ప్రభుత్వము తమ వాగ్దానము ప్రకారము చేసినట్లు కనిపించలేదు. తొందరగా యీ వేతనముల హెచ్చింపు సమస్యను పరిష్కారము చేయకపోతే గ్రామాలలో తాండవిస్తున్న లంచగొండితనము, రైతాంగములో వివాదాలు ఎక్కువ కావడానికి కారణ మవుతుంది. ఇప్పుడు 2nd crop సమయము. ఈసమయములో గ్రామస్తులకు సరియైన తైబందీ లేకపోవడముకూడ లంచగొండితనమునకు దారితీస్తున్నది. చెఱువులలో ఎంతనీరువున్నది, ఆనీరు ఎంత ఆయకట్టుకు ఉపయోగిస్తుందీ మొదలగు వివరములు తెలిపే పథకమేదియును లేదు. ఇందువల్ల గ్రామాలల్లో ఎన్నో తగాదాలు బయలుదేరుతున్నాయి. అంతేకాకుండా చెఱువు వెనుకనున్న భూములకు లేకుండా ఎక్కడనోవున్న భూములకు ఈ నీటిని ఉపయోగించడము జరుగు

తున్నది. అందుచేత Irrigation మరియు Revenue Department వారు కలిసి చెఱువులకు measure rods పెట్టి, second crop ఏఏభూములకు లభ్యమవుతుందో నిర్దుష్టముగా చెప్పడము బాగుగా ఉంటుంది. ఇంకొక విషయమేమనగా రైతులకు ఎఱువులు సకాలములో అందుబాటు కావడములేదు. రైతులకు supply చేయబడుతున్న ఎరువుల బస్తాలలో చాలా తక్కువగా ఎరువులు వుంటున్నాయి. ఈవిషయమై రైతులుచాలా ఆందోళన జరుపుతున్నారుకూడ. Agriculture Graduates కేవలము ఈ ఎరువుల supply కొరకే వినియోగింపబడుటవలన వాళ్ళు దుకాణదారులుగా వ్యవహరిస్తున్నారు. గాని రైతులకు అధునాతన వ్యవసాయ పద్ధతులలో విజ్ఞానమును కల్పించుటకు ఏమాత్రముకూడ కృషి జరుగనేలేదు. అందుచేతను అటువంటి కార్యక్రమమును Agriculture Graduates కు అప్పగించకుండా ప్రత్యేకము ఎరువుల సప్లై సంఘములను నిర్మాణముచేసి ఆయా సంఘములద్వారా రైతులకు ఈఎరువులను supply చేయుటకు ప్రయత్నించడము చాలా సమంజసముగా వుంటుంది. ఈ పై విషయములను ప్రభుత్వము పరిశీలనచేసిఒక నిర్దుష్టమైన కార్యక్రమాన్ని రూపొందించగలరని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (గజపతినగరం-రిజర్వుడు) : అధ్యక్షా, హరిజనులకు యిచ్చిన సౌకర్యములు సరిగ్గా అమలు జరుగపోవడమువల్ల చాలా విచారమును వెలిబుచ్చుతూ, కొన్ని ముఖ్య విషయములను నేను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : 15 మంది సభ్యులు తమ పేర్లను మాట్లాడుటకు పంపించారు. శ్రీ నరశింగరావుగారు debate ను close చేయవలసివున్నది. మంత్రిగారు సమాధానము చెప్పవలసివున్నది, ఉన్న కాలవ్యవధి తక్కువ. అందుచేత ప్రతి సభ్యునికి 5 నిముషములు కంటె అధికము టైము ఇవ్వడానికి వీలులేదు.

శ్రీ డి. గున్నయ్య : అధ్యక్షా రేపు కూడ discussion చేయవచ్చును.

*Mr. Deputy Speaker :* General discussion will be closed to day.

శ్రీ జి. సూర్యనారాయణ : విశాఖపట్టణజిల్లాలో హరిజనులకు మంచినీటి సౌకర్యము, యిండ్లస్థలాలు లేకపోవడము వల్లను, అక్కడ జిల్లా అధికారులు చాల ఆలస్యముగా కార్యక్రమాలు చేస్తున్నట్లు నాకు అనుమానముగా వున్నది. ఇక పోతె అక్కడ హరిజన్ వెల్ఫేర్ ఆఫీసరుగారు హరిజనుల విషయములో ఏ మాత్రము శ్రద్ధవహించ లేదు. ఈవిషయమును అనేకసార్లు Planning

committee meetings లోనూ, యింకా యితర సమయములందు జిల్లాకలెక్టరు దృష్టికి తేబడినదిగాని సరయిన action తీసుకొనబడలేదు. plans estimates అభివృద్ధికార్యక్రమాలుగురించి prepare చేసినప్పటికిని గవర్నమెంటు యింకా తమ ఆమోదమును తెలుప లేదనిన్నీ, Director of Social Wellfare నుంచి ఆ విధముగా సమాచారము అందినట్లున్నూ తెలియజేసినారు. నాకుతెలిసినంత వరకు అక్కడ అభివృద్ధి కార్యకలాపాలకు కేటాయించబడిన మొత్తమునుంచి 32 వేల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టి మిగతా డబ్బంతా ప్రభుత్వమునకు surrender చేసినట్లు వున్నది. అందుచేత ఆ తక్కువ డబ్బుతో ఏ కార్యక్రమాలు జరిపించినారో నాకు అర్థముకాలేదు.

అంటరాని తనమును నిర్మూలించుటకు ప్రభుత్వమువారు కొన్నిశాసనాలను చేసినారు. కాని ఆశాసనము ఆచరణలో మాత్రము పనికిరాకుండా పోయినది. ఈ చట్టము క్రింద ఎవరైనా నేరము చేస్తే ఆ విషయమును పోలీసు శాఖవారికి తెలియజేసినప్పటికి వారెట్టి చర్యలు తీసుకొనుట లేదు. పైగా అక్కడవున్న భూకామందులను support చేస్తూ హరిజనులపై కేసులు బనాయిస్తూ వారిని బాధలు పెట్టడము జరుగుచున్నది. ఈవిషయము పదేపదే ప్రభుత్వదృష్టికి తీసుకొని వచ్చినప్పటికిని, హరిజనులకు రక్షణ యిచ్చు అస్పృశ్యతాచట్టాన్ని సరిగా అమలు జరిపించడము ప్రభుత్వము ఎట్టి శ్రద్ధను వహించకపోవడము చాలా విచారకరమయిన విషయము. అక్కడవున్న జిల్లాప్లానింగు కమిటీలలోకూడ ఈవిషయమును అనేక సార్లు ప్రస్తావించాము. ఈ సంవత్సరము ఉభాల టయిములో వర్షాలు లేక 30, 40 గ్రామాలలో పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఈ సందర్భంలో అక్కడ జిల్లా అధికార్లకు memorand పంపించినాము. నేనుకూడ అనేక గ్రామములు పర్యటించి వివరములను సేకరించి ప్రభుత్వానికి అందజేసినాను. కాని ప్రభుత్వమువారెట్టిచర్యను తీసుకొనకపోవడము చాలా విచారకరము. ఈ విషయంలో rule 74 క్రింద యీసభవారి దృష్టికి తెచ్చినాను. కాని స్పీకరుగారు దానిని admit చేయుటకు నిరాకరించినారు. విశాఖజిల్లాలో రామవరము, గజపతినగరము, శిరిపురము, తామరాయిపల్లి వగయిరా 30 లేక 40గ్రామాల పంట పూర్తిగా నాశనమయిపోయింది. ఆగ్రామరైతులకు శిస్తు remision యివ్వాలని కోరుచున్నాను. మరియు కొంతకాలమువరకు శిస్తువసూళ్ళను వాయిదా వేయవలసినదిగా కోరుచున్నాను. అధిక వర్షాల వల్ల ఈ సంవత్సరము విజయనగరము తాలూకాలో ప్రతిగ్రామములో చెరువులకు పెద్దపెద్ద గండ్లు పడినవి. ఆ గండ్ల వలన, ఆచెరువులు ఆయకట్టుక్రిందనే చాల ఎకరముల భూమి యిసుకమేటలు వేసినవి. యీవిషయము ప్రభుత్వమువారి దృష్టికి

వచ్చినది కాబట్టి, ప్రభుత్వము తగుచర్యలు తీసుకొనవలెనని విజ్ఞప్తిచేస్తున్నాను. నష్టపడిన గ్రామాలవారికి శిస్తు రెమిషన్ ఇప్పించవలసినదిగా కోరుచున్నాను. మన ఆంధ్రదేశంమొత్తములో హరిజనులస్థితిగతులును నానాటికి అధ్వాన్నమయి పోతున్నవి. హరిజనులకు ఇండ్లస్థలాలు యివ్వడములో చాలా చురుకుగా పని జరుగుటలేదు. ప్రతిసంవత్సరము estimates, plans పంపుతున్నప్పటికిప్రభుత్వము దగ్గర డబ్బులేదని Harijan Welfare Department వారు తెలుపుతున్నారు. అందుచేత ప్రభుత్వము Harijan Welfare కు కేటాయిస్తున్న ఫండు అంతా ఏమవుతున్నదో తెలియకుండా వున్నది అక్కడవున్న Harijan Welfare Department అధికారుల ప్రమత్తతవల్లకూడ కొంత అన్యాయము జరుగుచున్నది. ఇటుపైని ప్రతిజిల్లాలోను 6 మాసముల కాలములోగా హరిజనులకు యిండ్లస్థలాలు కేటాయించి, మంచినీటిసౌకర్యము కలిగించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

*శ్రీ కె. పున్నయ్య (చీపురుపల్లి-రిజర్వుడు): అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన **Supplementary Budget** ను నేను బలపరుస్తూ కొన్ని విషయములను చెప్పదలచుకున్నాను. **Irrigation** సౌకర్యములు కలిగించడములో మన ప్రభుత్వము ఎక్కువశ్రద్ధ వహిస్తున్నది. **Minor irrigation works** కు కూడ అత్యధిక ప్రాముఖ్యత యిచ్చి, గ్రామాలలోని రైతులకు ఇతోధిక నీటిసౌకర్యములు కలిగించేందుకు ప్రభుత్వము పూనుకొనవలసినదని విజ్ఞప్తి చేస్తున్నాను. శ్రీకాకుళంలో మొన్నటి వరదభీభత్సమువల్ల చిన్ననీటివనరులకు సంభవించిన నష్టమును దృష్టిలోనుంచుకొని ఎక్కువ శ్రద్ధవహిస్తున్నందుకు చాలా సంతోషముగా ఉన్నది. కాని విశాఖపట్టణము, శ్రీకాకుళము జిల్లాలకు ఒక్కొక్కదానికి ఒక్కొక్క **irrigation division** ఏర్పాటుచేస్తే చాలా బాగుగావుంటుంది. ఇప్పుడు జిల్లాకొక **sub-division** మాత్రమే ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది. అందువలన పనిబాగా పెరిగిపోయి **estimates** తయారుచేయడము చాలాకష్టముగా ఉన్నది. కొన్ని తాలూకాలలో చెరువులకు మరమ్మత్తులు చేయవలసిన అవసరము ఉన్నది. ఇవన్నీ 4 లేక 5 మాసాలలో జరిపించడము చాలాకష్టము. ఈ మార్చిలోగా యీపనులన్ని జరిపించుటకు స్పెషల్ ఆఫీసరును నియమించకుండా, ఒక స్పెషల్ డివిజను ఏర్పాటుచేస్తే పనులన్నీ చురుకుగా సాగటానికి అవకాశముంటుంది. కాబట్టి ఈ విషయములో ప్రభుత్వము యితోధికశ్రద్ధ వహిస్తుందని ఆశిస్తున్నాను.

వంశధార విషయములో కూడా ప్రభుత్వము ఎక్కువశ్రద్ధ తీసికోవాలి. దానిని వాయిదావేసి తప్పించుకొంటున్నారనే అపోహ ప్రజలలో వుంది. అందుచేత దానిని త్వరలో ప్రారంభించి పూర్తిచేయటానికి ప్రయత్నించి

ప్రజలలో వున్న అపోహను తొలగించాలని మనవిచేస్తున్నాను. పాలకొండ, చీపురుపల్లి తాలూకాలకు ముఖ్యమైన నందివాడ ప్రాజెక్టునుకూడా త్వరలోనే పూర్తిచేయించాలని కోరుతున్నాను.

Police Department ప్రజల అవసరాలకు తగినట్లు కృషి చేయటం లేదని చెప్పక తప్పదు. స్థానిక ఒత్తిడులకు వారు లొంగిపోయి వ్యవహరించటంవల్ల బీద ప్రజలకు న్యాయంకలగటంలేదు. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిశ్రద్ధ వహించాలి. పోలీసువారు పేదవారంటే చులకన, గొప్ప వారంటే ఎక్కువ శ్రద్ధ ప్రదర్శించకుండా 107 ప్రొసీడింగ్స్‌ను శ్రద్ధగా పాటించి పేదవారి సెక్యూరిటిని కాపాడేటట్లు చూడాలని కోరుతున్నాను. S. I. లను డైరెక్టుగా రిక్రూట్ చేయిస్తే ఆ విధంగా జరగటానికి ఎక్కువ అవకాశం వుంటుందేమో ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో డిస్ట్రిక్టుకోర్టు లేదు. ఎడిషనల్ డిస్ట్రిక్టు కోర్టు మాత్రమే వుంది. ఈ సంవత్సరం కలెక్టరేట్ తయారవుతున్నది. కనుక ఇప్పుడు వున్న బిల్డింగులో జిల్లాకోర్టును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

విద్యావిషయములో ప్రభుత్వము శ్రద్ధవహిస్తున్నందుకు సంతోషమే. యూనివర్శిటీ విద్య విషయములో ప్రభుత్వం శ్రద్ధవహిస్తున్నప్పటికి గ్రాంటు ఇవ్వటంలో అసంతృప్తి కన్పిస్తున్నదని మనవిచేస్తున్నాను. మూడు విశ్వ విద్యాలయాల వారికి అవుతున్న expenditure లో సగంభాగం అయినా భరించ టానికి పూనుకోవాలి. ఎలిమెంటరి స్కూల్స్ విషయములో పరిస్థితి చాల శోచనీయముగా వుంది. ఎలిమెంటరి స్కూల్ బిల్డింగుల గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను. బ్లాక్ డెవలప్‌మెంట్ స్కీములలో కూడా ఈ బిల్డింగులను గురించి చర్య తీసికోవాలి. హరిజన వెల్‌ఫేర్ గురించి ఒక విషయం చెప్పక తప్పదు. నిన్ననే ఒక adjournment motion వచ్చింది. ఇచ్చటకు సమీపములోనే గల ప్రాంతములో హరిజనులకు సెక్యూరిటి లేదని, వారిపై దౌర్జన్యాలు జరపటంవల్ల వారు ఆ గ్రామం వదలి మరో గ్రామానికి వెళ్ళవలసి వచ్చిందని నిన్ననే ప్రస్తావించటం జరిగింది. కోర్టుద్వారా action తీసుకోవచ్చును గాని వారు గ్రామం విడచిపోవటం మరీ అన్యాయమైన విష యము. కనీసం సంజీవయ్యగారైనా మరల వారికి ఆ గ్రామంలో స్థానం ఇప్పించటానికి ప్రయత్నించాలని వారిని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : 10 నిమిషాలముందు పేర్లు పంపించమని మాట్లాడగోరిన సభ్యులను కోరాను. వారికి time fix చేసి యిక ఎవరిని పేర్లు పంపించవద్దని కోరాను. అయినా యింకా సభ్యులు ఇక్కడకు వచ్చి రెండు

నిమిషాల time అయినా ఇవ్వండని నన్ను బాధిస్తున్నారు. వారు co-operate చేయటం లేదు. ఉన్న సమయంలో వారి అభిప్రాయాలు తెల్పాలని కోరుతున్నాను.

Hon. members should co-operate with me and I hope that they will not mind if they do not get a chance to speak.

*శ్రీ యస్. రంగనాధ మొదలియార్ (రామకృష్ణరాజాపేట): మెంబర్లు వచ్చి బాధపెడుతున్నారని మీరు అన్నారు. అట్లా అనవచ్చునా ? Can the Hon. Members' request be charecterised as 'బాధ '?

*Mr. Deputy Speaker :* If they harass me when they are not called to the Chair, and when they come to the Chair without my prior consent, that itself is a harassment to the Chair.

*Sri S. Ranganadha Mudaliar* : Is that to be taken as a ruling, Sir ?

*Mr. Deputy Speaker :* I am requesting the Hon. Members and drawing the attention of the House. If at all they want to approach the Chair, it will be better if they come with the prior consent of the Chair. The Hon. Member has seen just now how the other Hon. Members were coming to me one after another.

*Sri S. Ranganadha Mudaliar :* The Hon. Members deserve some sympathy, Sir.

*Mr. Deputy Speaker* : Here, there is no question of sympathy. Honour should be given to each other and not sympathy.

*శ్రీ టి. రామచంద్రారెడ్డి (పుట్లూరు) : అధ్యక్షా! ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన సప్లిమెంటరి బడ్జెట్టును నేను హృదయపూర్వకంగా సమర్థిస్తూ వారికి మీద్వారా కొన్ని సూచనలను చేయదలచుకొన్నాను. మనకు లోటు బడ్జెట్టు వస్తుందనే ఆలోచనకలుగగానే కొత్త పన్నులను విధించాలనే ఆలోచన వెంటనే కల్గుతోంది. ఏపన్ను వేయాలనుకొన్నా మనదృష్టి రైతులమీదికే వెడుతున్నది. గత సంవత్సరమే వాణిజ్య పంటలపై పన్ను విధించాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇప్పుడు పన్నుల ప్రపోజల్స్ లేవు.

శ్రీ టి. రామచంద్రారెడ్డి : అయినా మాట్లాడవచ్చునని నా అభిప్రాయం.

*Mr. Deputy Speaker :* I have given a ruling that hon. Members can discuss only such subjects about which there are Demands.

శ్రీ టి. రామచంద్రారెడ్డి : ఇది అందులోని భాగమే. వేరుసెనగ, ప్రత్తి మొదలైనవి వర్షాభావంవల్ల పండే పంటలు. అనావృష్టివల్ల చెడిపోయే పంటలు వీటిపై గతసంవత్సరము మనం పన్నులువేశాము. ఈపంటలు రాయలసీమ, తెలంగాణాలో విశేషంగా పండును. రైతుకు అవసరమైన సామగ్రి సరసమైన ధరకు లభించటంలేదు. అన్నిధరలు విపరీతంగా పెరిగిపోతున్న ఈరోజుల్లో రైతులపై పన్నులనువేయటం న్యాయంగా వుండదని మనవిచేస్తున్నాను. ఇటువంటి పన్నులను రెండు మూడు సంవత్సరాలనుండి పదే పదేవేయటం జరుగుతోంది.

కనుక ఈ వాణిజ్య పంటలమీద యీ పన్ను తొలగించడమే యుక్తముగా ఉంటుందని, ప్రభుత్వము పునరాలోచించవలెనని కోరుతున్నాను. ఈ వాణిజ్య పంటలకు లెక్కలు తయారుచేయడం గ్రామాలలో రెడ్లకు, కరణాలకు దుర్లభముగా ఉన్నది. వారి జబర్దస్తీ, దౌర్జన్యము మితిమీరి పోతున్నది. ఇటువంటి పరిస్థితులలో వాణిజ్యపంటలమీద పన్నును మినహాయించవలెనని కోరుతున్నాను.

గత మూడు నాలుగు సంవత్సరాలుగా సెంటరునుంచి రావలసిన ఐరన్ అండ్ స్టీల్ కోటా సరిగా అందుటలేదు. అసెంబ్లీద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చినా నిరుపయోగం అవుతోంది. ఏమీ ఏర్పాట్లు లేదు. బండి పట్టాలు బ్లాక్ మార్కెటులో (cart tyres) 120 రూపాయలవరకు అమ్ముతున్నారు.

ఆహారధాన్యాల విషయంలో కొంతవరకు ధరలు హెచ్చినవి. అయితే విపరీతంగా హెచ్చుతున్నవని ఆందోళన చేయుచున్నారేగాని, రైతులకు అవసరమైన వస్తువులు దొరుకుతున్నవా లేదా, వారి విషయం ఆలోచించేవారు లేరు. రైతులకు ఏమేమి పనిముట్లు కావలెనో, ఏమేమి సౌకర్యములు కావలెనో ఆలోచించవలెను.

వ్యవసాయపంటలమీద అదనపు పన్నులు వేశారు— ఎకరానికి 1 రూపాయి! సాధారణంగా మెట్టప్రాంతాలలో, వెనుకబడ్డ ప్రాంతాలలో ఎకరానికి 0-4-0 మాత్రం రెవిన్యూ ఉంటున్నది. అటువంటి పరిస్థితులలో వాణిజ్య పంటలవల్ల ఒక్కొక్క ఎకరానికి 1:6—ఆరు రెట్లు ప్రభుత్వానికి యిచ్చుకోవలసిన పరిస్థితి ఉన్నది. ఈనాడు రాయలసీమలో పంటల తెగుళ్ళవలన రైతులు అనేక కష్టాల పాలవుతున్నారు. ఈ విషయం పునరాలోచనచేసి ప్రభుత్వముయొక్క పద్ధతి మార్చుకోమని కోరుతున్నాను.

*శ్రీ బసవ మానయ్య (అంధోల్) : అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ బడ్జెటు గురించి ప్రభుత్వంయిచ్చిన అంకెలు, ప్రభుత్వ కార్యాలయములనుంచి అప్పుడప్పుడు యిచ్చేపుస్తకములు, స్కీములు, విద్యుచ్ఛక్తి రోడ్లకు సంబంధించి పనులు పెద్దపెద్ద ముఖ్యపట్టణాలకు జిల్లాముఖ్యస్థానాలకు జరుగుతున్నవి. కాని ఇటువంటి సౌకర్యములు పల్లెటూళ్ళకు చాలాఅవసరముగా కావలసియున్నది. కొన్నితాలూకాలకు రోడ్లులేని అధ్వాన్నపరిస్థితి ఉన్నది. నారాయణ్ ఖేడ్ తాలూకాకు యీదినమువరకు రోడ్డులేదు. కచ్చారోడ్డు ఉన్నది. ఆప్రాంతంమీద ఔరంగజేబు ఆక్రమణ రెండుసార్లుజరిగింది. విద్యుచ్ఛక్తి, ఇర్రిగేషన్, P.W.D. వీటన్నింటికి బీదప్రజలుయిచ్చే పన్నులనుండి డబ్బు ఖర్చుచేస్తున్నారు. ఆకట్టడములుచూస్తే మాయాబజారువలె వున్నది. సంగారెడ్డిలో ఇర్రిగేషణ్ కమిటీ జరిగినప్పుడు తెలిపారు. నరసాపూర్ తాలూకాలో ఒకతూము ఊపితే ఊగిపోతోందని గుండం వీరయ్యగారు చెప్పారు. ఒకబిల్డింగుగోడ కాలితోతన్నితే కూలిపోయిందట! క్రీస్తు పూర్వం మూడువేల సంవత్సరములనాటి మొహంజదార్ (సింద్)లోత్రవ్వితే నల్లాలు,శానిటేషన్,రోడ్లుచక్కగాఉన్నవట.మహమ్మద్ గామా కాలంనాటి దౌలతాబాదులోని మట్టినల్లాలు చక్కగాఉన్నాయి. విరగలేదు.అవి బాధ్యతలేని నిరంకుశ, దౌర్జన్యపూరిత ప్రభుత్వాలు. మనది బాధ్యతాయుత ప్రభుత్వము, ప్రగతిగ్రామియైన ప్రజాప్రభుత్వము. ఈ ప్రభుత్వము నిర్మించినవి పడిపోతున్నాయి. బాధ్యత గుర్తెరిగి పనిచేయాలి. బాధ్యత గుర్తించకపోవడమనే అలవాటు కుతుబుద్దీన్ ఐబక్ కాలంనుంచి మనదేశంలో వచ్చింది. ఇది పోవాలి. దేశసౌభాగ్యముకొరకు చేయవలసిన బాధ్యత ప్రజా ప్రభుత్వముమీద చాల ఉన్నది.

లంచగొండితనము పెచ్చుపెరిగిపోతున్నదని ప్రజలు చెప్పుకొనడము, మంత్రులు అప్పుడప్పుడు, ఉన్నదని ఒప్పుకొనడం జరుగుతున్నది. కాని దానిని ఎంతమట్టుకు దూరంచేస్తున్నారు? ఆ ప్రయత్నంలేదు. లంచం తీసుకొన్నట్లు అల్లంరెడ్డి అనే ఆయన పిటిషన్ మంత్రిగారికి యిస్తే తెల్లవారేసరికి బేడీలువేసి పట్టుకుపోయారు. కో-ఆపరేటివ్ సంస్థలలో 30 సంవత్సరములనుంచి ఆడిట్ లేదు. బుద్ధుడు చెప్పినది, సత్యం వద అనేది కర్మకు సంబంధించి ఉండాలి. 10-12-58 న ముఖ్యమంత్రిగారు చెబుతూ ఆంధ్ర సర్వెంట్సుకు బస్ ఫేర్సు కన్సెషన్ యిచ్చినట్లు తెలంగాణా వారికి కూడ యిస్తున్నామన్నారు. ఆ విధంగా యివ్వడంలేదని రామచంద్రరావు - సుల్తానుబజారు - నుంచి కార్డు వచ్చినది. వెనుకబడిన తరగతుల వారికి రక్షణ యిస్తామన్నారు. మన్నాన్‌పల్లి గ్రామములో వారు పొలములో ఉండగా కొట్టారని అప్లికేషన్ యిస్తే చర్య లేదు. ధన్నారం గ్రామములో పటేలు 20 సంవత్సరములనుంచి హైర్సిన్

బ్యాంకు అధ్యక్షుడు. 5 వేల మణుగులు ధ్యానం మ్రింగేశాడు. వసూలు చేయరు. ప్రాసిక్యూషన్ చేయుటకూడ లేదు. నిరుచెప్పల గ్రామంలో హరిజనులను బావిలో నీరు త్రాగారని కొట్టారు. అప్లికేషన్ యిస్తే కేసులేదు. ముస్లాపురం వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుని పదేలు దెబ్బలు కొట్టితే అప్లికేషన్ యిస్తే చర్యలేదు. శంకరంపేటలో మొన్న ఒకలగ్నం అయినది. ఇంటర్ కాస్టు వివాహములకు ఏవిధమైన నిబంధన లేదని చెప్పినా, అక్కడ ఒక హిందూ పెళ్ళికుమారుని అయిదుగురు స్నేహితులతోసహా పోలీసు అరెస్టు చేసింది. ఇప్పుడుకూడ ఇటువంటి విషయములు జరుగుతున్నవి.

*శ్రీ జె. కొండలరావు (వేంసూరు) : అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సప్లిమెంటరీ డిమాండ్సును బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తాను. ముఖ్యంగా తెలంగాణాలో మైనర్ ఇర్రిగేషన్ కార్యక్రమాల ఆవశ్యకత చాలా ఉన్నది. తెలంగాణాలో కొన్నివేల పురాతన చెరువులు గండ్లుపడి శిధిలావస్థలో ఉన్నవి. వీటి సెన్సస్ తీసుకొని ప్రభుత్వం సర్వేచేయించి అభివృద్ధిచేస్తే కొన్నివేల ఎకరాలభూమి సాగులోకి తీసుకురావడానికి అవకాశం ఉంటుంది.

నా నియోజకవర్గమువకు సంబంధించినంతవరకు మీడియమ్ ప్రాజెక్టుసకు ఎక్కువ అవకాశము లున్నవి. కొండవాగులు ఖమ్మంజిల్లాలో పుట్టి ఇతర ప్రాంతాలలో ప్రవహించి సముద్రగర్భంలో కలిసిపోతున్నాయి. కట్లేరు, మునేరు లంకాసాగర్ ప్రాజెక్టు నా నియోజకవర్గంలో నిర్మించడానికి వీలున్నది. 20 లక్షల ఖర్చుతో 7, 8 వేల ఎకరాలు సేద్యంచేయడానికి అవకాశం ఉన్నది. కాబట్టి ఇటువంటి మీడియమ్ ప్రాజెక్టు నిర్మాణమునకు పూనుకొనవలెనని కోరుతున్నాను.

30, 40 సంవత్సరాలు దాటినా తెలంగాణాలో రీసర్వే జరగలేదు. రీసర్వే జరగకపోవడంవల్ల భూమి తగాదాలు అనేకం జరుగుతున్నవి. అందువల్ల ఇప్పటికైనా రీ-సర్వే (రీ-సెటిల్‌మెంటు) జరిపించే ఏర్పాట్లు చేయిస్తే యీ తగాదాలు లేకుండా పోతాయి. ఎలెక్ట్రిసిటీకి సంబంధించి తెలంగాణా వెనుకపడి యున్నది. ఆంధ్రలో కొన్నివేల గ్రామాలలో విద్యుచ్ఛక్తి సదుపాయం ఉన్నది.

నా నియోజకవర్గం ప్రక్కనేఉన్న కృష్ణాజిల్లాలోని తిరువూరువరకు ఎలెక్ట్రిసిటీ వచ్చింది, కాని ఖమ్మంజిల్లాలో మధిరతాలూకా ప్రాంతానికి ఎలెక్ట్రిసిటీ అందించటానికి ప్రభుత్వం పూనుకోలేదు. మా ప్రాంతంలోకూడ ఎలెక్ట్రిసిటీ రావటానికి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తుందని ఆశిస్తున్నాను. మధి

రలో ఏవో ఖూనీలు జరిగాయని, దానికి ప్రభుత్వం కొంతబాధ్యత వహించవలసి ఉంటుందని, అక్కడి సబ్ఇన్స్పెక్టర్ను ట్రాన్స్ఫర్ చేశారని విశ్వేశ్వరరావు గారు చెప్పారు. వారుచెప్పింది చాలా అసత్యమైన విషయము. అక్కడి సబ్ ఇన్స్పెక్టరు ట్రాన్స్ఫర్ కాలేదు. ప్రభుత్వాన్ని ఏదోవిధంగా అభాసుపాలు చేయుటకు కమ్యూనిస్టుపార్టీ ఆవిధంగా అసత్యప్రచారం చేస్తున్నది. సబ్ ఇన్స్పెక్టర్ ట్రాన్స్ఫర్ అయినాడో, కాలేదో చూడండి. ప్రభుత్వం ఆసబ్ ఇన్స్పెక్టరును ట్రాన్స్ఫర్ చేయలేదు, అతడు అక్కడేవున్నాడు. సబ్ ఇన్స్పెక్టర్ ట్రాన్స్ఫర్ అయినాడనిచెప్పే వారిమాటలనుబట్టి వారుచేసే ప్రచారంలో ఎంతవరకు నిజంఉన్నదో మనం గుర్తించగలుగుతాము. తెలంగాణాప్రాంతంలో పది, పన్నెండు గ్రామాలకు కలిపి ఒకవిలేజ్ ఆఫీసర్ ఉంటున్నాడు. ఈపద్ధతి తీసివేసి, ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క విలేజ్ఆఫీసర్ ఉండేటట్లు చూడాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట): గౌరవనీయ అధ్యక్షా, ఈ సప్లమెంటరీ డిమాండ్సు చర్చ సందర్భంలో ప్రభుత్వ విధానాన్నిగురించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ముఖ్యంగా మా నల్లగొండజిల్లాలో వెట్టి చాకిరీ చేయించుకోవటం చాలా అధికంగా ఉన్నది. వెట్టిచాకిరి మాల మాదిగల చేతనేకాకుండా రైతాంగం చేతకూడ చేయిస్తున్నారు. రైతాంగం మొదట భూస్వాముల భూమి సేద్యం చేసిన తరువాత, తమ భూమి సేద్యం చేసుకోవాలని అంటున్నారు. రైతాంగంచేత భూస్వాములు తమ భూములలో వెట్టి చాకిరి చేయించుకొంటున్నారు. ఈ వెట్టిచాకిరిని రద్దుచేయటానికి ప్రభుత్వం శ్రద్ధతీసుకోవటంలేదు. మా దేవరకొండ తాలూకాలో, చింతపల్లి ఫిర్కాలోని ప్రజలు విసుగెత్తి, వెట్టిచాకిరి బందుచేస్తే, అక్కడి జమీందారులు కుట్రపన్ని వారిపై కేసులు పెట్టడం జరిగింది. 107 వ సెక్షను క్రింద, వింజమూరు గ్రామంలో 30 మందిపైన కేసులు పెట్టారు. వాళ్ళ చేతులకు బేడీలువేసి దేవరకొండ తీసుకువెళ్ళారు. అదేవిధంగా తొమ్మిది గ్రామాలలో, 118 మంది మీద కేసులు పెట్టారు. అక్కడ గ్రామాలలో రిజర్వు పోలీసులు కేంప్ వేశారు వారు ఎందుకు కేంపువేయాల్సివచ్చిందో తెలియదు. భూస్వాములు, సోషలిస్టులు కలిసి ప్రజానీకాన్ని అణచటానికి వేస్తున్న ఎత్తులు తప్ప వేరుకాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం వెంటనే పై అధికారులను పంపి, విచారణచేసి దోషులెవరో నిర్ధారణ చేసి, ఆ దోషులను శిక్షించుటకు బదులు, గ్రామంలోని ప్రజానీకంపైన కేసులు పెట్టడం ఏమాత్రం సమంజసంకాదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే విచారణచేసి, 118 మంది పైన పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. పోలీసులు గ్రామాలలో కేంప్స్ వేసుకొని తిరుగు

తున్నారు. ప్రజలను భయపెడుతున్నారు. "మీరు కమ్యూనిస్టుపార్టీ సభ్యులా ? మీరు కమ్యూనిస్టుపార్టీ సభ్యులైతే మిమ్మల్ని ఏదోచేస్తాము" అని చెప్పి ప్రజలను భయపెడుతున్నారు. అక్కడ ఉన్న జమిందారు, పోలీసులు కలిసి ఆవిధంగా చేస్తున్నారా అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. దానికి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. మైనర్ ఇరిగేషన్ గురించి ప్రభుత్వం చాలా అశ్రద్ధ చేస్తున్నది. మైనర్ ఇరిగేషన్ స్కీములను త్వరగా అమలు జరిపితే, ఎక్కువభూమి సేద్యములోకి వచ్చే అవకాశం ఉన్నది. నల్లగొండ జిల్లాలో సెమినార్ జరిగినపుడు మాకు ఒక పుస్తకం ఇచ్చారు. ఆ పుస్తకంలో ఆ జిల్లాలో ఏ అభివృద్ధి పనులు చేయవలసి ఉన్నవో వాటి వివరాలు ఉన్నవి. తెగిపోయిన, పాడైపోయిన చెరువులు గాని, కుంటలు గాని మొత్తం 652 నీటివనరులు ఆ జిల్లాలో ఉన్నాయని, వాటిని మరమ్మతుచేస్తే, 39,670 ఎకరాల 7 కుంటలభూమి సేద్యంలోనికి తీసుకురాగలుగుతామని ఆ పుస్తకంలో చెప్పారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆ చెరువులన్నీ, ఆ నీటివనరులన్నీ మరమ్మతుచేసి, విశాలమైన భూమిని సాగు క్రిందకు తీసుకురావాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో మాసాంపల్లి చెరువు ఉంది. ఆ చెరువు తెగి ఎన్నో సంవత్సరాలైంది. హైదరాబాదు గవర్నమెంట్ టైమ్‌లో, ఆ తెగిపోయిన చెరువు మరమ్మతుకు ఎస్టిమేట్స్ వేయటం జరిగింది. ఆ గవర్నమెంట్ దానిని మరమ్మతుచేయటానికి 90 వేల రూపాయలు మంజూరు చేసినట్లు అప్పటి మంత్రిగారు చెప్పారు. కాని ఇంతవరకు ఆ చెరువు మరమ్మతు చేయబడలేదు. కాబట్టి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధవహించి, ఈ మైనర్ ఇరిగేషన్ పనులు చేయవలసిందిగా కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం కూడ మైనర్ ఇరిగేషనుకు ఎక్కువ శ్రద్ధవహించాలని చెప్పింది. దానిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మైనర్ ఇరిగేషనుకు ఎక్కువడబ్బు ఖర్చుపెట్టి, తెగిపోయిన చెరువులను బాగుచేయించాలని కోరుతున్నాను. అధికాహారోత్పత్తి సాధించటానికి, ప్రభుత్వం వెంటనే యీ మైనర్ ఇరిగేషన్ పనులను చేయించాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ పి. గున్నయ్య : అధ్యక్షా, యీ సప్లిమెంటరీ డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలను తమద్వారా మనవిచేస్తున్నాను. ప్రస్తుతం హరిజనుల నివేశన స్థలాలను గురించి ప్రభుత్వం ఎంతో సహాయం చేస్తున్నది. గత సంవత్సరము దాదాపు కోటి రూపాయలు ఇచ్చారు. ఆ డబ్బు చాలటంలేదు. కాబట్టి ఇంకా ఒకకోటి రూపాయలైనా ఎక్కువ ఇవ్వాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా ఒకకోటి రూపాయలు హరిజనులకు రేపు ఫిబ్రవరిలో వచ్చు బడ్జెటులో కేటాయించవలసి ఉన్నది. ప్రత్యేకంగా ఒకకోటి రూపాయలు అదనంగా

హరిజనులకు ఇళ్ళస్థలములకొరకు రిజర్వ్‌చేసి, వారియొక్క ఆందోళన తగ్గిస్తారని ఆశిస్తున్నాను.

గుంటూరు జిల్లాలో 500 హరిజన హాస్టల్స్ ఉన్నాయనుకొంటాను. రాష్ట్రంలోని డబ్బు అంతా ఒక్క గుంటూరు జిల్లాలోనే ఖర్చుచేస్తున్నారని మనవిచేస్తున్నాను. శ్రీకాకుళంజిల్లా ఇక్కడకు 572 మైళ్ళ దూరంలో ఉంది. అక్కడ పది హరిజన హాస్టల్స్ మాత్రమే ఉన్నవి. గవర్నమెంట్ హాస్టల్స్ పెట్టారు. 20 రు. లు గ్రాంటు ఇస్తున్నారు. మొన్న అక్టోబరులో నేను ఆ హాస్టల్స్‌కువెళ్ళి పరిశీలించేసి వచ్చాను. అక్కడ పురుగుల బియ్యం ఇస్తున్నారు. వంట బాగా ఉండటంలేదు. పిల్లలలో క్రమశిక్షణ లేదు అని మనవిచేస్తున్నాను. అటువంటి హాస్టల్స్‌ను సక్రమంగా నడపాలని కోరుతున్నాను. ఇంకా పది హాస్టల్స్ పెట్టాలని కోరుతున్నాను. అక్కడ హాస్టల్స్ పెట్టటానికి చాలామంది ముందుకు వస్తున్నారు. అటువంటివారికి, ఒక హాస్టల్ ఓపెన్ చేయటానికి 200 రు. చొప్పున అయినా ఇప్పించటానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. పది సంవత్సరాలనుండి హరిజనులు, పేదవారు సాగుచేసుకొంటున్న భూమిలో ఒక ఎకరం మాత్రమే వారికి ఉంచి, మిగిలిన భూమి అంతా తీసుకొంటామని చెబుతున్నారు. ఇది ఏమి ధర్మమో ఆలోచించండి. పేదవాడికి, ఒక ఎకరం భూమి సాగుచేసుకోటానికి రెండువేల రూపాయలు ఖర్చు అవుతున్నవి. తన భూమి పట్టాచేసుకోటానికి ప్రభుత్వ ఆఫీసులచుట్టూ తిరగటానికి వెయ్యి రూపాయలు ఖర్చు అవుతున్నది. వాళ్ళు శ్రమదానంచేసి భూములు సాగుచేస్తున్నారు. కాబట్టి పేదవాళ్ళకు, హరిజనులకు 5 ఎకరాలు ఉండాలి. ఒక ఎకరం మాత్రమే ఉంచి, మిగిలినభూమి తీసుకొనే పద్ధతి లేకుండా చేయండి. భూసంస్కరణలు అమలు జరిపినపుడు ప్రభుత్వానికి వచ్చే భూమిలో పేదలకు ఒక ఎకరంకాదు. ఒక సెంటుభూమి ఇవ్వండి, నాకు అభ్యంతరం లేదు. కాని వాళ్ళు ఎంతో కష్టపడి సాగుచేసుకొంటున్న భూమిని లాక్కోవటానికి ప్రభుత్వం ప్రయత్నం చేయటం సరైనదికాదు.

ఎంతో కష్టపడి బాగుచేసుకొన్న భూమిని లాక్కుపోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం ఏమాత్రం బాగాలేదు. ప్రతిపక్షం వారికి ఇటువంటి చర్యలు ప్రచారానికి పనికివస్తాయి. పేదవారికి భూములు లేకుండా చేస్తే మేము గ్రామాలలోనికెళ్ళి పని చేయలేము. అందువల్ల అయిదు ఎకరాల భూమి ఉండాలని నేను ప్రార్థిస్తున్నాను.

నా నియోజక వర్గంలో పత్తిలి ఎర్రగడ్డలనే. దానికి రు. 1,50,000-0-0 ఖర్చుపెట్టి ఒక ప్రాజెక్టు కట్టవలసిందని. దానివల్ల అయిదు గ్రామాలలో పది

వేల ఎకరాలు సాగులోకి వస్తుందని **Irrigation Minister** గారికి లోగడ ఒక సారి మనవి చేశాను, దీనికి **estimate** కూడా పూర్తయింది. కాబట్టి సొమ్ము ఇప్పించవలసిందిగా ప్రార్థిస్తున్నాను. "కడెం" అనే గడ్డ ఒకటి ఉన్నది. దానికి 40 వేల రూపాయలు ఖర్చుచేసి **flood banks** వేయించాలి. రెండులక్షల రూపాయలు ఖర్చు చేసి "మర్రిపాడు, శామిని" గడ్డలపై **projects** కట్టితే మూడు వేల ఎకరాల భూమి క్రొత్తగా సాగులోకి వస్తుంది. అడ్డబంజి అనే చెరువును నేను అక్టోబర్‌లో చూశాను. దాని క్రింద 60 ఎకరాలు సాగవుతోంది. అది బాగు చేస్తే రెండువందల ఎకరాలు సాగు చేస్తానని రైతు చెబుతున్నాడు. ఆ విషయాన్ని కలెక్టర్ గారికి, మంత్రిగారికిచెప్పాను. 5 వేలు ఖర్చు చేస్తే రెండు వందల ఎకరాలు అదనంగా సాగవుతుంది. ఈ లాంటి విషయాలను ప్రభుత్వం ఆలోచించి, ప్రజలను సంతోషపరచి మేము ప్రజలముందుకు వెళ్ళడానికి అవకాశం కలిగించాలని తమద్వారా విన్నవించుకొంటున్నాను.

శ్రీ. ఎ. ఎరుకునాయుడు : (సాలూరు-జనరల్) అధ్యక్షా, అసలు బడ్జట్‌లో రాకుండా, మధ్యస్తంలో పరిపాలనా సౌకర్యంకోసం, అప్పుడప్పుడు ఈ విధంగా సప్లిమెంటరీ డిమాండ్సును, తీసుకొనివస్తున్నట్లు, దీనికి కారణాలు చెప్పారు. ఈవిధంగా రు 88 లక్షలు ఇరిగేషన్ పద్దుక్రింద చూపించారు. కె. సి. కెనాల్ వగైరాలకు క్రొత్తగా **provision** చూపించినందువల్ల **sanction** కావాలన్నారు. సుమారు అయిదు సంవత్సరాల క్రిందట శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభింపబడ్డ **medium and big projects** ఇంతవరకు పూర్తికాలేదు. వాటి పని చాలా మందకొడిగా సాగుతోంది. గౌరవనీయులైన **Irrigation Minster** జూలై నెలలో శ్రీకాకుళం జిల్లా పర్యటనచేసి, ఆగష్టు ఒకటవ తేదీకైనా నీరు ఇస్తాము, వ్యవసాయం చేసుకోండని చెప్పిన కారణంచేత అక్కడి రైతులు వరిమళ్లు పోసుకొన్నారు. కాని ఇంత వరకు నీరు **supply** కాక వారు నష్టపోయారు. ప్రభుత్వం సప్లిమెంటరీ డిమాండ్లనుసభముందుపెట్టి, చాలా అవసరం **sanction** చేయమని ఎలా అడుగుతోందో; అదేవిధంగా జరుగుతున్న పనులలో జాప్యం లేకుండా, వాటిని త్వరగా పూర్తిచేసి, ప్రజలు నష్టపోకుండా చూడాలని కోరుతున్నాను.

**Education** విషయంలో స్థానికసంస్థల స్కూళ్ళకు **grants** ఇస్తున్నారు. గత సంవత్సరం సాలూరు **High School** కు **building** కట్టడానికి ఒక లక్ష రూపాయల **estimate sanction** చేస్తూ, ఒక **block** రు. 20 వేలు **grant** ఇచ్చి కట్టించారు. రెండవ **block** కట్టించాలని జిల్లాబోర్డువారు ప్రభుత్వాన్ని అర్థిస్తుంటే; ఇంతవరకు **sanction** లేదు. ఎప్పుడో ఫిబ్రవరిలో ఇస్తాము, అప్పుడు

కట్టించుకోమంటున్నారు. రెండు నెలల్లో ఆ పని ఏవిధంగా పూర్తవుతుంది? ఒకవేళ building తయారైనా ఎలాఉంటుంది? కాబట్టి ప్రభుత్వం స్థానిక లేక ప్రయివేటు సంస్థలకు ఇచ్చే grants సకాలంలో ఇవ్వకపోతే, అవి సఫలంకావు.

చెరుకు పరిశ్రమ విషయంలో రైతులకు, వాడకం దార్లకు చాల కాలంగా తగాదాలు జరుగుతున్నాయి. వీటిని పరిశీలన చేయడానికి T. N. Subba Reddy Committee ని కర్నూలులో ఉండగా ఆంధ్ర ప్రభుత్వం వారు వేశారు. ఆ సూచనలను ఒక చట్టరూపంలో తీసుకొని వస్తామని గత రెండు సంవత్సరాల నుంచి చెబుతున్నారు. కాని నేటివరకు అటువంటి దేదీ రాలేదు. చెరుకు రైతులకు, మిల్లు యజమానులకు ఈ నాడు తగాదాలు బాగా పెరిగిపోయాయి. రైతులు నిస్సహాయులైపోయారు. ప్రభుత్వంవారు కూడాఎటువంటి సహాయంచేయక చాలా నిరుత్సాహంతో ఉన్నారు. Factory areas లో నున్న చెరుకును తీసుకునే సమస్య నానాటికీ చిక్కుగా పరిణమిస్తోంది. మన ఆంధ్రదేశంలో "కాందశారి" Sugar Factories క్రొత్తగా తయారవుతున్నాయి. ప్రభుత్వం Small Scale Industries Department ద్వారా అటువంటి factories ను పెట్టుకోవడానికి permision ఇస్తే, చెరుకు రైతులకు, factory యజమానులకు మధ్యనున్న సంఘర్షణ తగ్గడానికి వీలు కలుగుతుంది కాబట్టి వాటికి ప్రభుత్వం అనుమతించవలసిందని ఒక సూచన చేస్తున్నాను.

ఈ మధ్యనే సభలో ముఖ్యమంత్రిగారు. స్థానిక స్వపరిపాలనా మంత్రి గారు కూడా Taluka headquarters లోని hospitals ను 1959 మార్చి లోగా జాతీయం చేస్తామని చెప్పారు. ఈ సప్లిమెంటరీ డిమాండ్సులో దానికి provision లేదు. మిగతా hospitals ను మార్చి లోగా జాతీయం చేస్తారని ఆశిస్తూ ఇంతటితో నేను విరమిస్తున్నాను.

శ్రీ టి. గోపాలకృష్ణయ్యగుప్త (మదనపల్లి): అధ్యక్షా! ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ సప్లిమెంటరీ డిమాండ్సును బలపరుస్తూ ప్రభుత్వ దృష్టికి కొన్నివిషయాలు తీసుకొని రాదలచాను. ముఖ్యంగా వ్యవసాయ విషయంలో ఏపని చేయవలసి వచ్చినా, దానినిగురించి investigation చేయడం, estimates తయారుచేయడం, పైనుంచివచ్చే ఉత్తరవులను పాలించడంలోనే చెప్పలేని ఆలస్యం జరుగుతోంది. 1948 వ సంవత్సరంలో మదనపల్లి తాలూకా వేంపల్లి కాలువ తెగిపోతే ఇంతవరకు బాగుచేయలేదు. ఎప్పుడడిగినా ఛీఫ్ ఇంజనీరుకో, రెవిన్యూబోర్డుకో లేక ప్రభుత్వానికో వ్రాశామని అంటారు. ఇంతకుపూర్వం కోసువారిపల్లిలో గోపన్నచెరువు తెగిపోతే, దాని విషయం

కూడా అదేవిధంగా ఉంది. 1956-57 వ సంవత్సరపు బడ్జెట్‌లో ఒకలక్షరూపా యలు "బావుదా రిజర్వాయిర్" స్కీముక్రింద ప్రత్యేకించబడికూడా ఆ పని సాగలేదు. కాబట్టి వీటన్నిటినీ వెంటనే ప్రారంభించాలని కోరుతున్నాను. Minor Irrigation Works త్వరితంగా జరగడానికి, ఎక్కువపనులు జరగడానికి వీలుగా "ఓవర్ సీర్సు" సంఖ్య ఎక్కువచేయాలని కోరుతున్నాను.

చిన్న, చిన్న చెరువులను మరమ్మతుచేయడానికి కంట్రాక్టులు ఆయకట్టు దార్లకు ఇప్పించమని కోరగా మంత్రిగారు అంగీకరించారు. ప్రతి చిన్నపనిని ఆయకట్టుదార్లకు ఇచ్చేటప్పుడు ప్రభుత్వ అనుమతిని పొందాలన్నట్లు ఉత్తరువు లున్నవని కలెక్టర్‌గారు చెబుతున్నారు. ఆ ఉత్తరవులు తీసివేసి కలెక్టర్‌కే ఆ అధికారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మదనపల్లి తాలూకా మదనపల్లి టౌనునుంచి, వాయిపాడు తాలూకా లోని ఓగులంపల్లికి ఒక electricity line పోతున్నది. ఆలైను ప్రజలకు ఉప యోగపడుతోందో తెలియడం లేదు. ఆలైనుపోతున్న మార్గంలో ఇరుప్రక్కలా ఉన్న గ్రామాలకు, వ్యవసాయానికి, ముసునూరుకు సమీపంలోనున్న ఆరు రెవిన్యూ గ్రామాలకు విద్యుచ్ఛక్తిని అందచేయాలని ప్రార్థిస్తున్నాను.

సహకార సంఘాలకు సంబంధించి 1957-58 బడ్జెట్టులో స్టేట్ అర్బన్ హౌసింగ్ స్కీముకు, అసలు కేటాయింపు జరగలేదు. ఏవిధంగా మరచి పోయారో అర్థంకావడంలేదు. చాలా యిండ్లు ప్రారంభింపబడి ఆగిపోయాయి. దీనివల్ల చాలమందికి తీరనినష్టం ఏర్పడింది. ప్రారంభింపబడి సాగుతూన్న స్కీముకు బడ్జెట్టులో provision చూపించకపోవడం చాలా హాస్యాస్పదము. ఇప్పటికైనా ప్రభుత్వం, దీనికి provision కల్గించడానికి ప్రయత్నంచేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక పోలీసుశాఖ గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ఈ రోజున రాష్ట్రంలో law and order విషయం చూచినట్లయితే, అవమానం చేత తలవంచుకోవలసిన స్థితి ఏర్పడుతోంది. ఏ పోలీసు స్టేషన్‌లో చూచినప్పటికి, రెండువందల రూపాయల మొదలు వెయ్యిరూపాయలవరకు ప్రొహిబిషన్ కేసులలో లంచాలు తీసుకోవడం జరుగుతూ ఉన్నది. ఇక గ్రామాలలో హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జరుగుతుంటే ఏమాత్రం శ్రద్ధతీసుకోవడం లేదు. పోలీసు కానిస్టేబుల్స్ "మాకు 0-12-0 రోజు బత్తా యిస్తారు. మాకేమి సరిపోవడంలేదు. T. A. లు సరిగాయిస్తే కదా, మేము సరిగా పనిచేయడానికి" అని అంటున్నారు. ఆవిధంగా చాలీచాలనట్లుగా యిస్తోంటే, తప్పునడకలో

పోకుండా జీవనం ఎలా సాగిస్తారు. సబ్-ఇన్‌స్పెక్టర్లను అడిగితే వారుకూడ తమ జీతాలు చాలడంలేదని అంటారు. ఇది చాలా అన్యాయం. వాండ్ల జీతాలు ఎక్కువ చేయండి; సరిగా పని తీసుకోండి. అంతేగాని చాలీచాలనటువంటి జీతాలతో పనిచేయమనడం న్యాయంకాదు. ముఖ్యంగా పోలీసుశాఖమీద ప్రజలయొక్క అభిప్రాయం ఏవిధంగా ఉంటుందో, ఆ అభిప్రాయాన్ని అనుసరించే రాష్ట్రపరిపాలన, దేశపరిపాలనమీద గౌరవం ఉంటుంది. ఈ శాఖలో అవకతవకలు ఉన్నంతవరకు, ప్రభుత్వంమీద, పరిపాలనమీద గౌరవం ఏర్పడదు. కాబట్టి వీటిలో ఉన్నటువంటి లోపాలను వెంటనే సవరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. బాపయ్య (తిరువూరు) · అధ్యక్షా ! దేశం మొత్తంమీద ఆహార సమస్యా పరిష్కారానికి, పెద్దపెద్ద ప్రాజెక్టులు ప్రారంభించి పనిచేస్తున్నందుకు చాలసంతోషం. అంతేగాక మైనరు ఇరిగేషన్ ప్రాజక్టుల విషయంలోకూడ చాల, ఎక్కువ శ్రద్ధతీసుకొంటున్నారు; అలాగే పనులుకూడ జరుగుతూనే ఉన్నవి. కాని దురదృష్టవశాత్తు, నానియోజకవర్గంలో మాత్రం ఇంతవరకు ఒక్కస్కీము కూడ అమలు జరుపలేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి, నా నియోజక వర్గంలోని ప్రజలు 4, 5 స్కీములు ప్రభుత్వదృష్టికి తీసుకొనిరావడం జరుగుతున్నది. అవి చాల తక్కువ ఖర్చుతో అయ్యే స్కీములే ! కాని ప్రభుత్వం ఇంతవరకు వాటి విషయంలో ఏమీచేయలేదు. నిరుడు ఇరిగేషన్, పవర్ శాఖామాత్యులు శ్రీ జె. వి. నరసింగరావుగారు మా నియోజకవర్గంలో పర్యటించినప్పుడు, ఆస్కీములలో చాలాభాగం చూచారు, ప్రజలు ఆస్కీముల గురించి, మంత్రిగారికి చెప్పుకోవడం జరిగినది. అప్పుడు ప్రజలలో ఒకవిధమైన ధైర్యంకూడ కలిగినది. ఎందుచేతనంటే మంత్రిగారు సానుభూతితో విన్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ స్కీములను ప్రారంభిస్తుందని అనుకొన్నారు. వాకట్టుస్కీము, కట్టివేరుస్కీము, వెదుళ్ళవాగుస్కీము, కంభంపాటిస్కీము ఈనాల్గింటికి ప్రిలిమినరీ ఇన్‌వెస్టిగేషన్‌కూడ జరిగినది. మొన్న ప్రశ్నలసందర్భంలో వెదుళ్లవాగుస్కీము ఆలోచనలో ఉన్నట్లు మంత్రిగారు చెప్పారు. అందుకు సంతోషము. మిగతా స్కీములుకూడ చిన్నచిన్నవే కాబట్టి, వాటిని కూడ ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చేటట్లు చూడవలసినదిగా కోరుతున్నాను. ముఖ్యంగా నా నియోజకవర్గము జమీందారీ, మొఖాసాదారీ గ్రామాలతో కూడుకొన్నటువంటిది. ఆ జమీందార్లు కొన్నికొన్ని చెరువులకు banks కట్టి, supply channels త్రవ్వి, చెరువులక్రింద వ్యవసాయానికి తోడ్పడ్డారు. ఇప్పుడు ఆ supply channels అన్ని పూడిపోయి ఎందుకు పనికిరాకుండా పోయినవి. దుగ్గిదేవిచెరువు ఛానలు మంత్రిగారు చూచారు జమిందార్లుకట్టిన ఆ బ్రహ్మాండమైన కట్టడానికి మంత్రిగారు ఆశ్చర్యపడ్డారు. మరమ్మతులు లేనందున

ఉపయోగం లేకుండా ఉన్నవి. అటువంటి సత్రైఛానల్సు అన్నింటికి వెంటనే మరమ్మతు చేయించడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను.

మా నియోజకవర్గంలో, విద్యావిషయంలో కొంతపని జరుగుతూన్నది. మొన్న మంత్రిగారు చెబుతూ, ఈసంవత్సరం ప్రాధమిక విద్యను తీసుకొనే జిల్లాలలో కృష్ణాజిల్లాకూడ ఒకటి అన్నారు. అందుకు చాల సంతోషం. తిరువూరులో హైస్కూలుకు, జిల్లాబోర్డువారు 80 వేలరూపాయలు ఖర్చుపెట్టి ఒకభవనం కట్టించారు. జిల్లాబోర్డులలో ప్రజాపరిపాలనపోయి, స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన వచ్చినది మొదలు, దానికి repair లేకుండా ఉన్నది. Repairs చేయనందున ఎందుకూ ఉపయోగపడడంలేదు. Upstairs శిధిలమై, పనికిరాకుండా ఉన్నది. అనేకసార్లు దానికి ఎస్టిమేట్లు వేశారు. కాని పనిమాత్రం జరగలేదు. ఆస్కూలులో చదువుచున్న బాలురకు, బాలికలకు చాల యిబ్బందిగా ఉన్నది. దానికి వెంటనే మరమ్మతులు చేయడం అవసరం కాబట్టి విద్యామంత్రిగారు ఈవిషయమై శ్రద్ధవహించి, పూనుకొంటారని ఆశిస్తున్నాను.

మా నియోజక వర్గం మెట్టప్రాంతము. మెట్టప్రాంతాలు అన్నీ ఈ సంవత్సరం చాలా దెబ్బ తిన్నవి. అత్యధిక వర్షాలు పడడం వల్ల ఈ సంవత్సరం మెట్ట పైర్లు అన్ని పాడై పోయినవి. సామాన్యంగా జొన్న పండే ప్రాంతం అది. అధిక వర్షాలు పడడం వల్ల దున్నడానికి కూడా వీలు లేకుండా బీడులు అయిపోయినవి. తరువాత వేరుశనగ, పచ్చపెసలు కూడ అలాగే దెబ్బతిని పోయినవి. సామాన్యంగా వేరుశనగకు ఎంతో ఖర్చుపెడతారు. ఈ సంవత్సరం ఖర్చులు కూడ గిట్టనటువంటి పరిస్థితులు ఏర్పడినవి. అందుచేత అక్కడ మెట్ట ప్రాంతాలలో, ఏ భూములలో అయితే రైతులు వ్యవసాయం చేయకుండా, బీడులుగా ఉంచారో, అట్టి భూములకు శిస్తు రిమిషన్ యిప్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. సామాన్యంగా ఆ ప్రాంతంలో రిమిషన్ యిచ్చే ఏర్పాట్లు లేవు. ఆ విషయంలో ప్రభుత్వం వెంటనే శ్రద్ధ వహించి అట్టి రిమిషన్ యిచ్చే ఏర్పాట్లు చేయగలరని ఆశిస్తున్నాను. ఒక్క విషయం మనవి చేసి సెలవు తీసుకొంటాను. మెట్టగ్రామాలు అవడం వల్ల ఒక గ్రామానికి, ఇంకోగ్రామానికి చాల దూరం ఉంటుంది. వైద్య సౌకర్యాలు చాల తక్కువగా ఉన్నాయి. తిరువూరులో తాలూకా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిని ప్రభుత్వం తీసుకుంటుంది. అన్నట్లుగా మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పినారు. ఈ సందర్భంలో ఒక్క విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరా దలచాను. ఈ హాస్పటలును ప్రభుత్వం ఎలాగు తీసుకోదలచారు. కాబట్టి అక్కడ వున్న ప్రయిమరీ హెల్తుసెంటరును యింకో గ్రామానికి మార్చినట్లయితే, కొన్నిగ్రామాలకు వైద్యసౌకర్యాలు ఏర్పడుతాయి. అందుచేత

తిరువూరులో ఉండే టటువంటి ప్రయిమరీ హెల్తు సెంటరును, గంపలగూడెంకు మార్చినట్లయితే ఆ ప్రాంతంలో ఉండేటటువంటి ప్రజలకు ఉపయోగపడుతుంది కాబట్టి, తప్పకుండా ఆ విధంగా మార్చడానికి మంత్రిగారు ప్రయత్నిస్తారని కోరుతున్నాను.

شری رنگاناتھ راؤ [Sri Ranganath Rao (Adilabad)] ـ مسٹر اسپیکر سر ـ ھمارے سامنے جو سپلیمنٹری ڈیمانڈ پیش کیا گیا ھے اوسکو پاس کرنے یا ریجکٹ کرنے کا کوئی سوال نہیں ھے ----

مسٹر اسپیکر ـ چھہ سات منٹ میں ختم کیجئے ۔

شری رنگاناتھ راؤ ـ بہت اچھا ۔ تو مین یہہ کہہ رہا تھا کہ اس سپلیمنٹری ڈیمانڈ کو ریجکٹ کرنے کا کوئی سوال نہیں ھے مگر ساتھہ ھی ساتھہ منظوری دیتے سمے پر اسکو دھیان میں رکھنا چاھئیے کہ وہ اماؤنٹ کس ڈھنگ سے خرچ ھو رھی ھے ۔ ان پبلک فنڈس کو کن اچھے کاموں پر خرچ کیا جا رہا ھے ۔ خاص طور سے ڈسٹرکٹ ڈیمانڈس کے سلسلہ مین جو چیزیں ڈسٹرکٹ اڈمنسٹریشن کے سلسلہ میں پائی جاتی ھین مین اون کو منسٹر صاحب کے سامنے آپ کے تھرو۔ پیش کرنا چاھتا ھوں ۔ پورے ڈسٹرکٹس کو چھوڑ دیجئیے ۔ سکریٹریٹس اور منسٹرس کے دفاتر کو چھوڑ دیجئے صرف عادل آباد کے ڈسٹرکٹ کو دیکھنے کے بعد ھی لوگ کہتے ھین کہ (ఇటువంటి అడ్మినిస్ట్రేషన్ ఇంతవరకు చూడలేదు. ఎక్కడుందు చూడలేము) ایسا اڈمنسٹریشن نہ دیکھے اور نہ دیکھہ سکتے ھیں کیونکہ وھاں ایسی ایسی گھٹنائیں ھین کہ جسکی وجہہ سے عوام ۔ پارٹی ان پاور اور خود گورنمنٹ بھی بغیر سوچے ایک قدم آگے نہ بڑھے ۔ وھاں یہہ ھوا کہ ایک دو سال کے اندر تعلقہ ٹریژری میں سے ستائیس ھزار روپیے غائب ھوئے ۔ سات لاکھہ روپیے غائب ھوئے ۔ اور اسکے پہلے ڈسٹرکٹ کلکٹریٹ آفس سے جو ستائیس اٹھائیس سال کی اکونٹ بک تھی وہ آفس اورس میں غائب کیگئی اسکا پتہ نہیں ھے ۔ اتنا ھی نہیں بلکہ ھم نے اور تمام پارٹیز نے نیشنل ڈولپمنٹ کے کاموں کی اھمیت اور ھماری امبیشن کے پیش نظر پورے ڈسٹرکٹ مین گھوم کر تمام زونس اور ڈسٹرکٹس کے مقابلہ میں عادل آباد میں سب سے زیادہ چندہ وصول کرکے حکومت کو دیا ۔ وھاں ھم نے دس بارہ لاکھہ روپیے کلکٹ کئیے ۔ لیکن اس میں بھی یہہ حال ھے کہ دو ڈھائی لاکھہ روپیے کے حسابات غائب ھیں ۔ ھم نے میمورنڈم صورت میں کلکٹر صاحب کو ایک درخواست دی اور جب آندھرا پردیش کے گورنر صاحب وھاں آئے تو اون کے سامنے بھی ایک میمورنڈم پیش کیا ۔ شاید وہ انوسٹیگیشن کرنے کیلئے کہے ھین ۔ یہہ وھاں کا حال ھے ۔ ان حالات میں مین منسٹرس سے درخواست کرتا ھوں کہ اس بیاکورڈ رائبل زون میں جو آفیسرس بھجوائے جاتے ھین انکو سونچ سمجھکر بھیجنا چاھئیے

کیونکہ عادل آباد میں عام طور پر ایسے لوگوں کو بھیجا جاتا ہے جو ٹھیک ڈھنگ سے کام نہیں کرتے۔ اسطرح تھرڈ کلاس آفیسرس کو وہاں بھیجنے کا گورنمنٹ کا جو طریقہ ہے وہ نہ رہنا چاہئیے بلکہ اس بیاک ورڈ ڈسٹرکٹ میں جو لوگ نیک نیتی سے کام کرنے والے ہیں انکو بھجوایا جائے تو عادل آباد ڈسٹرکٹ کا اڈمنسٹریشن اچھی طرح چل سکیگا۔

میرا دوسرا پوائنٹ ایجوکیشن کے سلسلہ میں ہے۔ اس بارے میں مجھے یہہ کہنا ہے کہ انڈین کانسٹیٹیوشن کے لحاظ سے مائناریٹیز کو پروٹکشن ملنا چاہئیے مثال کے طور پر آندھرا پردیش میں اُردو، مرہٹی اور ہوسکتا ہے کہ کنڑی زبانیں بولی جاتی ہیں۔ اگر انکو نظرانداز کیا جائے تو ہم آگے نہیں بڑھ سکتے۔ ہم اس بارے میں بمبئی کی مثال کو سامنے رکھہ سکتے ہیں۔ عادل آباد ڈسٹرکٹ میں زیادہ تر مرہٹی اسپیکنگ پاپولیشن ہے لیکن کانسٹیٹیوشن کے لحاظ سے جو سیف گارڈس انہیں ملنے چاہئیں وہ نہیں مل رہے ہیں۔ وہاں کی دو ڈھائی بلکہ تین لاکھہ مرہٹی اسپیکنگ پاپولیشن پر زبردستی تلگو ٹھونسی جارہی ہے۔ ہم یہہ نہیں کہتے کہ تلگو نہ ہونی چاہئیے۔ جب ہم آندھرا پردیش میں ہیں تو تلگو ہونا ضروری ہے لیکن ساتھہ ہی ساتھہ ان کی مادر ٹنگ (mother tongue) کو نظرانداز نہیں کرنا چاہئیے۔ ان کی بھی ایک سسکرتی ہے۔ ان کی بھی وہ زبان ہے اور وہاں کافی تعداد بستی ہے اسلئیے اسکو نظرانداز نہ کیا جائے۔ یہہ تو میں نے مائناریٹیز اور ہلتھہ اڈمنسٹریشن کے بارے میں عرض کیا۔ اب مجھے لوکل باڈیز کے تعلق سے یہہ کہنا ہے کہ ہمارے پاس لوکل باڈیز کو بہت ہی نیک نیتی کے ساتھہ چلانا چاہئیے تاکہ لیجسلیچر میں آنے سے پہلے لوگوں کو وہاں ٹریننگ مل سکے کیونکہ عام طور پر اسکو ٹریننگ سنٹر سمجھا جاتا ہے۔ لیکن آج جو نیا بل لایا جارہا ہے اوس سے ایسا معلوم ہوتا ہے کہ لوکل باڈیز کی اہمیت کو نظرانداز کرتے ہوئے ہم بیوروکراٹک سنٹرلائزیشن کی طرف جارہے ہیں بجائے اسکے کہ ہم ڈیموکراٹک ڈی سنٹرلائزیشن کیطرف جائیں۔ اس اہم مقصد کو نظرانداز کیا جارہا ہے۔ ٹاون میونسپالٹیز اور ولیجس میں لوگوں کے یہہ احساسات ہیں۔

اسکے بعد مجھے یہہ عرض کرنا ہے کہ پروٹکٹڈ واٹر سپلائی کی وہاں بہت اہمیت ہے اور اسی پر وہاں کے لوگوں کی صحت کا دارومدار ہے لیکن مجھے معلوم ہوا ہے کہ نرمل میونسپالیٹی جسکے پاس ڈیڑھ دو لاکھہ روپیہ ہے پروٹکٹڈ واٹر سپلائی کی اسکیم بھیجنے کے باوجود اس پر کوئی کارروائی نہیں ہو رہی ہے۔ اسی طرح اور دوسری اسکیمات کو جنکا تعلق میونسپالیٹز سے ہے نظرانداز کیا جارہا ہے ایسا ہرگز نہ ہونا چاہئیے۔

శ్రీ ఎ. చిదంబరరెడ్డి (పెనుకొండ): అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశ పెట్టిన Supplementary budget ను బలపరుస్తున్నాను. అనంతపురం జిల్లాకు సంబంధించిన ఒక ముఖ్యమైన విషయము ప్రభుత్వదృష్టికి తేదలచుకొన్నాను. అనంతపురం, కడపజిల్లాలు క్షామ ప్రాంతాలు. ఆ క్షామ ప్రాంతాలను అభి వృద్ధి పరచాలనే ఉద్దేశ్యముతోనే తుంగభద్ర మెట్టకాలువకు ఎన్నో రోజుల నుంచి బాధపడి ఒక స్వరూపము తీసుకొనివచ్చారు. ఈనాడు ఏమి జరుగవలసి యున్నదో, ఏమి sanction చేశారో, కేంద్ర ప్రభుత్వము ఎంతడబ్బు ఇవ్వగలుగు తుందో ప్రజలకు ఏమీ తెలియడంలేదు. కొంతవరకు అక్కడ పని ప్రారం భించారు. కేంద్ర ప్రభుత్వంలోను Planning Commission లోను ఇది ఇంకా sanction కానట్లు తెలుస్తోంది. Sanction చేసినప్పటికి ఏ 10, 12 కోట్లకో కుదించి చేయనున్నట్లు తెలుస్తోంది. కడపజిల్లాను ప్రత్యేకముగా తీసి వేశారు. అనంతపురం జిల్లాలోకూడ గుంతకల్లు కాలువ తీసివేసి sanction చేయనున్నారు. శ్రీ సంజీవరెడ్డి కేంద్ర ప్రభుత్వముతో పోరాడి దానిని తీసు కొని వచ్చారు. దీనిని కడపజిల్లాకు కూడ పొడిగించాలని మనవి చేస్తున్నాను, కేంద్ర ప్రభుత్వముతోను, Planning Commission తోను పోరాడి 20 కోట్ల రూపాయలలో 22 కోట్ల రూపాయలలో సంపాదించాలి, అంచెలవారీగా అక్కడ నుంచి డబ్బు వచ్చేటట్లుగా చేయాలి, కేవలం అనంతపురం జిల్లాకే కుదించడము శావ్యముకాదు. ఈ సంవత్సరము మాకు కొన్ని ప్రాంతాలలో ఎక్కువ వర్షాలు కురిసినవి. కొన్నిచోట్ల కురవలేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఆరింట ఒక భాగము వాణిజ్యపు పంట అయిన వేరుసెనగ మా ప్రాంతములో పండుతుంది. పంట చాల దెబ్బతిన్నది. వాణిజ్యపు పంటమైన ఎకరానికి 1 రూపాయి పన్ను వేస్తున్నారు కాని వాణిజ్యపు పన్ను, పోయిన సంవత్సరం తీసివేశారు. కాని పన్నుమీద వేసిన cess మాత్రము వసూలు చేశారు. పన్ను రు. 0-2-0 అయితే cess రు. 0-5-6 వసూలు చేయడము జరిగింది. ఇలాంటి పరిస్థితి, పోయిన సంవత్సరము జరిగింది. వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడికూడ రావడము లేదు. ప్రభుత్వము ఆలోచించి ఈ సంవత్సరముకూడ ఆ పన్నును తొలగించడానికి ప్రయత్నము చేయాలని కోరుతున్నాను.

M. L. As. quarters లో మాకు వున్నబాధ మీద్వారా మంత్రిగారి దృష్టికి తేదలచుకొన్నాను. కుర్చీలు, బెంచీలు యిచ్చారు. వాటిలో కూర్చుంటే అవి పడుకొంటాయి. చాల బాధగా వుంటోంది. ఈ బాధలేకుండా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాదు-జనరల్): అధ్యక్షా, ఆర్థికశాఖ మంత్రిగారు supplementary budget ను ప్రవేశపెట్టారు. ప్రత్యేకముగా

వేరు వేరు demands క్రిందవున్న items ను పరిశీలిస్తే, మేము ఆశించిన విధముగా ఒక్కటీ అందులో లేదు. ఈ supplementary budget వుద్దేశము ఏమంటే, కొన్ని అవాంతరాలవల్ల మామూలు budget లో provide చేసిన డబ్బు ఖర్చు కాకపోతే, ఆ స్కీమును take up చేయలేకపోతే అందులో వున్న డబ్బును సిద్ధముగా వున్న schemes మీద ఖర్చుపెట్టడము, అంచనా వేసిన ఆదాయము కన్న ఎక్కువ ఆదాయము వున్నవాటిపైన ఖర్చుపెట్టడము జరుగుతూ వుంటుంది. 2, 3 సంవత్సరములనుంచి తెలంగాణా ప్రాంతములో చాల తక్కువ డబ్బు ఖర్చుపెడుతున్నారు. చాల స్కీములు take up చేయడము లేదని, అంకెలను దృష్టిలో పెట్టుకొని సూచనలుకూడ యివ్వబడినవి. తెలంగాణాలో minor, medium irrigation schemes నిమిత్తము విద్య, electricity ల కొరకు చాల తక్కువడబ్బు ఖర్చుపెట్టారు. ఆంధ్రకన్న తెలంగాణాలో చాల తక్కువఖర్చు పెట్టారు. ఈ Budget ను చూస్తే electricity కి సంబంధించిన స్కీములు వున్నవా? అనే అనుమానం కలుగుతోంది. ఉంటే సెలవు యివ్వవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. Civil Works విషయములో చాల స్కీములు చూపించబడినాయి. ఖమ్మంజిల్లాలో తప్పితే మిగిలినవన్నీ కూడ ఆంధ్రకు సంబంధించినవే వున్నవి. ఆంధ్రకు సంబంధించినవి వున్నవని నాకు దుఃఖములేదు. తెలంగాణా వెనుకబడి వుంది. చాల స్కీములు take up చేయవలసి వుంది. కనీసము వాటిని take up చేయడానికి ఈ budget లో అయినా provision కల్పించనందుకు విచారము వెలిబుచ్చవలసి వుంటుంది. 1956-57 సంవత్సరపు బడ్జెట్ చూస్తే estimated income రు. 53 కోట్లు; ఇప్పుడు రు. 63 కోట్లకు పెరిగింది. 3 సంవత్సరముల కాలములో 10 కోట్ల ఆదాయము పెరిగింది. కొత్తస్కీములు వేటినైనా తీసుకుంటోందా అంటేలేదు. డబ్బుఎక్కడకు పోతోందో, ఏవిధముగా ఖర్చుఅవుతున్నదో తెలియకుండాఉంది.

Co-operative Department ను గురించి మంత్రిగారి దృష్టికి తే దలచుకున్నాను budget లో చూపించిన provisionలో మొదటి సంవత్సరం7% రెండవ సంవత్సరం 13% ఖర్చుపెట్టబడింది. Plan provision కు budget provision కు ఏమీ సంబంధములేదు. ఈ విషయం Regional Committee ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చింది. 1958-59 లో ఇచ్చిన provision ను అయినా వెచ్చిస్తారనీ ఇంకా అదనముగా provision కల్పించి, తెలంగాణాలోవున్న సహకారోద్యమానికి దోహదము కల్పిస్తారని ఆశిస్తున్నాను

తెలంగాణాలో పెద్ద సహకార సంఘాలు, గ్రామీణ బ్యాంకులలోని నిబంధనలు ప్రతిదినం మార్చివేయబడుతున్నాయి. ఒక పర్యాయం area of operation ఎక్కువగా వుండనీ, మరొక పర్యాయం తక్కువగా వుండనీ సహ

కార శాఖవారు అవాంతరాలు కల్పిస్తున్నారు. అందువల్ల ఆ కాస్త డబ్బు ఖర్చుచేయలేకపోతున్నాం. నేను స్వయంగా ఒక సహకారసంఘ అధ్యక్షునిగా అప్పుల కొరకు దరఖాస్తులు పంపించాను. రిజిస్ట్రారుగారు సిఫార్సు చేసి పంపిన కాగితాలు కూడా వారి ఆఫీసులో పడివున్నాయి. ఈ విధముగా సహకార సంఘాలలో జాగు గురించి ప్రభుత్వం దృష్టికి ఎన్నోసార్లు శాసనసభా వేదిక నుండి తీసుకునివచ్చినా చర్య తీసుకోకపోవడం విచారకరమైన విషయం. తరువాత విద్య గురించి చాలా తక్కువ డబ్బు ఖర్చుపెడుతున్నారు. వరంగల్లులో ఇంజనీరింగు కళాశాలను ఏర్పాటుచేయాలని సభా వేదికనుండి సభ్యులు కోరడం, ముఖ్యమంత్రిగారు, "వచ్చే సంవత్సరంనుంచి ఏర్పాటుచేస్తాం" అనడం జరిగింది. దానిని గురించి యీ సప్లిమెంటరీ డిమాండ్లలో వుంటుందని ఆశించాను. కాని అది యిందులో కనపడలేదు. వరంగల్లులో గాంధీ హాస్పిటలును ఉత్తమశ్రేణిలో చేరుస్తామన్నారు. Director of Medical Services ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు "ఆంధ్రప్రదేశ్" సెప్టెంబరు పత్రికలో ఒక వ్యాసం వ్రాశారు. కాని, వాటి గురించి ఎక్కడా లేదు. మనం వైద్యసౌకర్యాలను కలిగించడానికి ప్రణాళికలో కేటాయించిన డబ్బు పూర్తిగా ఖర్చుపెడుతున్నామా? ఆ అంశంపై ఒక paragraph మంత్రిగారిదృష్టికి తమద్వారా తీసుకురాదలచాను.

"ద్వితీయపంచవర్ష ప్రణాళికతొలిసంవత్సరంలో తెలంగాణాప్రాంతంలో యేమీఖర్చుజరుగలేదు. ఆంధ్రప్రాంతంలో కేవలం 24లక్షల రూపాయలుమాత్రం ఖర్చయినది. రెండవ సంవత్సరంలో తెలంగాణాలో 25 లక్షల రూపాయలు ఆంధ్రప్రాంతంలో 40 లక్షల రూపాయలు ఖర్చయినది. దీనితో మొత్తం 89 లక్షల రూపాయలు ఖర్చయినది. అయితే ప్రణాళిక 3.4.5 సంవత్సరాలలో ఖర్చు చేయవలసిన సొమ్ము 5,44,00.000 రూపాయలు మిగిలి వుంది. తృతీయ సంవత్సరంలో బడ్జెటు కేటాయింపు తెలంగాణాకు యించుమించు 40 లక్షల రూపాయలు, ఆంధ్ర ప్రాంతానికి 76 లక్షల రూపాయలు మొత్తం 1,16,00,000 రూపాయలువుంది. ఈ సంవత్సరంలో బడ్జెటు కేటాయింపు పూర్తిగా ఖర్చుచేస్తాం అనుకొన్నా, నాలుగవ సంవత్సరంలో అయిదవ సంవత్సరంలో ఖర్చు చేయవలసినది 4,28,00,000 రూపాయలు మిగిలి వుంటుంది. "ఈ విధముగా Director of Medical Services వ్రాసిన వ్యాసమును బట్టి వారి ప్రతిపాదనలను బట్టి, సప్లిమెంటరీ డిమాండులను బట్టి చూస్తే తెలంగాణాలో హైదరాబాదు. సికింద్రాబాదులలోనే ఎక్కువ వైద్య సౌకర్యాలు కేంద్రీకరించబడినవని, తెలంగాణా తాలూకాలలో చాల తక్కువగా వున్నాయనీ గ్రహించవచ్చును. గ్రామీణ ప్రాంతాలలో వైద్యసౌకర్యాలను

యెక్కువగా కలుగజేయవలసివున్నది. ఈ సప్లిమెంటరీ డిమాండులలో దాదాపు 49 లక్షల రూపాయలకు కేవలం హైదరాబాదు నగరంకొరకు కేటాయించారు. 32 లక్షల రూపాయలు తెలంగాణా గ్రామాలకు కేటాయించారు. కనీసం 59-60 సంవత్సరపు బడ్జెటులో నైనా సహకార శాఖగురించి, వ్యవసాయ సౌకర్యాలను గురించి విద్య వైద్య సౌకర్యాలను గురించి తగినంత కేటాయింపు చేయాలి. ఈ సందర్భంలో తెలంగాణా ప్రాంతీయ మండలి సిఫార్సులను దృష్టిలో పెట్టుకుంటారని ఆశిస్తున్నాను. మనం ప్రతిదినం పంటలు ఎక్కువ పండించాలని ఆందోళనచేస్తూ ఉంటాము. ప్రభుత్వం 'రాబీ' ఉద్యమాన్ని ప్రారంభించారు. పత్రికలలో విరివిగా ప్రచారం జరిగింది కొంతమంది కమిటీ సభ్యులు పర్యటించారు. కాని ప్రచారంవల్ల ఎక్కువ పంటలు పండవు. సకాలంలో రైతుకు కావల్సిన ఎరువులను సరఫరా చేయాలి. నన్ను రాబీఉద్యమ కమిటీలో సభ్యునిగా వేసినట్లు తహశీల్దారునకు వ్రాసినారు. కాని ఒకసారైనా సమావేశాన్ని పిలువలేదు. ఇట్టి ఉద్యమాలవల్ల పంటలు యెక్కువ పండవు. రైతుకు కావలసిన సౌకర్యాలు కలిగించకపోతే మన ఆశలువట్టి ఆశలుగానే మిగిలి పోతాయి. ఈసప్లిమెంటరీ బడ్జెటులో మత్స్యశాఖకు 4,50,000 రూపాయలు కేటాయించారు. అది ఆశ్చర్యకరంగా ఉన్నది. మత్స్యశాఖపై వెచ్చించే సొమ్ము వట్టిదండుగని నా అభిప్రాయం కొన్ని సంవత్సరాలు మత్స్యశాఖను రద్దుచేసి ఆడబ్బుతో వ్యవసాయాభివృద్ధి చేయవచ్చునని నా సూచన. మత్స్యశాఖలో పెద్దపెద్ద మోటారుబండ్ల కొరకు డబ్బును దుబారా చేస్తున్నారు. పెద్దపెద్ద సముద్రములలో చేపలుపట్టే ప్రణాళి కలవల్ల రాబడిరాగలదు కాని ప్రతితాలూకాలో మత్స్యశాఖలను ఏర్పాటు చేయడం నిరుపయోగం. ఆడబ్బును వ్యవసాయాభివృద్ధికి మరల్చాలి. తెలంగాణాలో 14-15 మధ్యరకపు ప్రాజెక్టులు అమలుజరపాలని రెండవ పంచవర్ష ప్రణాళికలో ఒప్పుకున్నాం. కాని ఇప్పటివరకూ ఒకటికూడా ప్రారంభించినట్లు నాకు తెలియదు. ప్రథమపంచవర్ష ప్రణాళికలో ప్రారంభించినవే అమలుజరుగుతున్నాయి కాని క్రొత్తవి ప్రారంభించబడలేదు. తెలంగాణా ప్రాంతపువారు నీటిపారుదలశాఖ మంత్రిగానున్నారని సంతోషించాము. కాని క్రొత్త ప్రాజెక్టులు ప్రారంభించలేదు. ప్రతి తాలూకాలో విద్యుచ్ఛక్తితో దీపాలు పెట్టించాలనేది ప్రభుత్వ విధానముగా ప్రకటించారు. తక్కువ జనాభాగల గ్రామాలలో కేవలం 20 లేక 30 దీపాలకొరకు 30 లేక 40 మైళ్ల తీగలు వేయించి విద్యుద్దీపాలు పెడుతున్నారు. వ్యవసాయదారులకు ఎక్కువ అవసరమైనచోట ఎక్కువ జనాభా కలిగినచోట విద్యుద్దీపాలు పెట్టించితే యెక్కువ ఉపయోగకరంగా వుంటుంది. తక్కువ దీపాలు కావలసినచోట ఒక generating

set పెట్టి వెలిగించవచ్చును. గ్రామాలలో 50 pumping sets పెట్టుకుంటాం. 100 pumping sets పెట్టుకుంటాం అని తెలంగాణా గ్రామాలలోనుండి వందలు, వేలు దరఖాస్తులు వస్తున్నాయి. అవి యిప్పుడు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. అవి లాభసాటిగా (remunerative) కూడా వుంటాయి.

ఏవైన schemesను take up చేసినప్పుడు, అది remunerativeగా వుంటుందో లేదో పరిశీలిస్తామని చెప్పుతూవుంటారు. ప్రభుత్వము పాలసీని నిర్ణయించుకుని ఆ పాలసీలోవున్న 'spirit' ను కాకుడా, 'letter' ను మాత్రమే ఆచరణలో పెట్టుతున్నారు. వారిలెఖ్ఖ ప్రకారము గ్రామానికి ఒకదీపము వెలిగినాసరే పరవాలేదు. 20 లక్షల రూపాయలు ఖర్చుఅయినా సరే పాలసీప్రకారమే చేస్తామని చెప్పుతూవుంటారు. ఇది ఏమాత్రము సమంజసముగాలేదు. వెనుక బడిన ప్రదేశాలనుంచి వస్తున్న ప్రజాందోళనను దృష్టిలో పెట్టుకొని వారి అవసరములను తీర్చడానికి యీబడ్జెటులో కాకపోయినా వచ్చే బడ్జెటులోనయినా provision కల్పించడానికి ప్రయత్నము చేయవలసినదిగా తెలంగాణా రీజియనల్ కమిటీ ఆందోళనచేస్తున్నది. Surplus budget వుందని క్రిందటి సంవత్సరము తెలియజేసినారు. ఈ డబ్బుతో పెద్దపెద్ద ప్రాజెక్టులను నిర్మించడానికి ప్రయత్నించాలని కోరడము జరుగుచున్నది. తెలంగాణాకు సంబంధించిన పెద్ద electricity scheme గాని Civil engineering scheme గాని కనబడదు. దీనికి కారణమేమో తెలియదు. ప్రభుత్వం తెలంగాణాను నిర్లక్ష్యము చేస్తున్నదనే feeling అందరిలో కలుగుచున్నది. ఇటువంటి అనుమానాలకు దోహదము యివ్వకుండా యిప్పటికి మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలను Plan period లో పూర్తిచేయించడానికి తగు చర్యలు తీసుకొంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఈ దినము Supplementary Demands పైన జరిగిన general discussion లో గౌరవసభ్యులు దాదాపు 15 లేక 16 మంది పాల్గొని మంచిసలహాలుయిచ్చినారు. ఇప్పుడు జరిగినటువంటి చర్చ కొంతవరకు supplementary demands కు సంబంధము తక్కువగా ఉన్నప్పటికి వారి దృష్టిలోవున్న విషయములు, అనుభవములోవున్న విషయములనేకము యీ సభవారి దృష్టికి తీసుకొనిరావడము సమంజసముగానే వున్నది. ముఖ్యముగా supplementary demands విషయములో electricity schemes, rural electricity schemes గురించి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి మాట్లాడినారు. Electricity కి సంబంధించినంతవరకు ఒక విషయము గౌరవనీయులైన సభ్యులకు జ్ఞాపకము చేయదలచుకున్నాను. అవిభక్త మదరాసురాష్ట్రము నుండి ఆంధ్రప్రాంతము విడిపోయినప్పుడు, ఆంధ్రప్రాంతములో electricity projects చాలా తక్కువగావున్న సంగతి గౌరవసభ్యులకు విదితమే. ఆంధ్ర

ప్రాంతము విడిపోయినప్పటినుంచి సుమారు 20 లేక 22 కోట్ల రూపాయిలు ఆంధ్రలో electricity పథకములక్రింద ఖర్చుపెట్టి ఒక చురుకైన కార్యక్రమాన్ని అమలు జరిపినాము తద్వారా అనేక ముఖ్యపట్టణములలోనే కాకుండా గ్రామసీమలకు కూడ విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడెను. దరిమిలా ఆంధ్రప్రదేశం ఏర్పడిన తరువాత ఈ విద్యుచ్ఛక్తి సరఫరా కార్యక్రమమును ఇంకా చురుకుగా అమలు జరుపవలెనన్న ఉద్దేశ్యముతో ప్రభుత్వము కృషి చేస్తున్నది. ఇందువిషయమై మన plan లోను budget లోను విద్యుచ్ఛక్తి పథకములకు కేటాయించిన మొత్తమునేగాక, వివిధ రంగములలో ఖర్చుకాని మొత్తములను యీ కార్యక్రమమునకు వినియోగించవలెనని ప్రభుత్వము సంకల్పించుచున్నది. తెలంగాణా ప్రాంతమునకు సంబంధించి నంతవరకు నేనొక్క విషయమును మనవిచేయదలచుకున్నాను. ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వము మొత్తముపైన 20 గ్రామాలలో కూడ విద్యుచ్ఛక్తి లేదు. క్రిందటి సంవత్సరము తెలంగాణా ప్రాంతములో సుమారు 110 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడినది. ఈ సంవత్సరము వందకు పైచిలుకు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ప్రభుత్వము నిశ్చయించుకున్నది. అంతేకాకుండా వీలయినన్ని ఎక్కువ గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందజేయవలెననే ప్రభుత్వము ఆశించుచున్నది. ఇటీవల మీరు చూచియే వుంటారు. విద్యుచ్ఛక్తికి demand బాగుగా పెరుగుచున్నది. ఒకటి రెండు సంవత్సరములలో 2 లేక 3 కోట్లరూపాయలవరకు department ఖర్చుపెట్టగలిగిన స్థితిలోవున్నది. అందుచేత సాధ్యమయినంత హెచ్చు మొత్తాన్ని యీ రంగములో ప్రభుత్వము ఖర్చుపెట్టదలచుకున్నది. ఈ మధ్యనే 50 లక్షల రూపాయలు విలువగల ప్రాజెక్టును తెలంగాణా ప్రాంతములోనూ, 30 లక్షల రూపాయలు విలువగల ప్రాజెక్టును ఆంధ్రప్రాంతములోను అమలు జరుపుటకు నిశ్చయించుకున్నాము. ఒకవేళ యీ మొత్తములను అతిక్రమించి ఖర్చుపెట్టవలసివస్తే అందుకు ప్రభుత్వము సిద్ధముగా వున్నది. గౌరవనీయులైన సభ్యులు శేషాద్రిగారు 2 లేక 3 విషయములు ఈ సందర్భములో చెప్పినారు. ఇప్పుడు అమలులోనున్న 11% rate చాలా హెచ్చుగా వుందనిన్ని దానిని ఏ 7%, or 8% కో తగ్గించవలసి వుందనీ చెప్పినారు. ఈ 11% వల్లకూడ ఖర్చుకు తగిన ఆదాయము లేదని నేను మనవిచేస్తూ వున్నాను. ఇందువల్ల చాలా యిబ్బందులు కలుగుతున్నవని గౌరవ సభ్యులు చెప్పడమే కాకుండా ప్రభుత్వానికి కూడ తెలుసును. అందుచేతనే యీ మధ్యను నేను, ముఖ్యమంత్రిగారు, ఇంకా ఇరిగేషన్ మంత్రిగారు ఒక conference జరుపుకున్నాము. ఇప్పుడున్న 11% రేటును 10% కు తగ్గించే విషయము బాగుగా పరిశీలించినాము. వివిధ ప్రాంతాలలో వున్న

**return** కు ప్రాముఖ్యత ఇచ్చేకంటే **backwardness of the region or area** ను గమనంలోకి తీసుకొని సాధ్యమయినంతవరకు స్కీములు ఆంధ్రప్రదేశ్ మొత్తం పైన **distribute** అయివుండాలని ఒక ముఖ్యమైన నిర్ణయానికి వచ్చినాము. ఒక ప్రాంతములో 14%, 15% **return** చూచుకొన్నంతమాత్రముచేత **lop-sided development** వస్తుందేమోననిన్నీ, ఇదివరకు **neglect** చేయబడిన ప్రాంతాలకు, **backward areas** కు అవకాశము లభించకపోవచ్చుననే కారణముతో 10% కు తగ్గించడమే కాకుండా **rural electricity schemes** క్రింద ఉన్న **region** కు **equitable distribution** వుండాలనే నిర్ణయము తీసుకున్నాము. ఆ విధముగానే కార్యక్రమము అమలు జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను. గౌ. సభ్యులు శేషాద్రిగారు ఇంకొక విషయమును చెప్పినారు. డబ్బు లోటు ఏదైన వుంటే ఇతరరాష్ట్రాలలో మాదిరి **loan** తీసుకొనకూడదా అని ప్రశ్నించారు. ఈ విషయము మనము ముందు ఆలోచించుకొనవచ్చును. మనకు అవసరమని తోచినప్పుడు ప్రభుత్వము తప్పకుండా లోను తీసుకొనడానికి ప్రయత్నిస్తుంది. కాని మనకు యిప్పుడున్న **provision** లోనే వీలయినంతవరకు సర్దుకుని, ఇంకా వీలయితే యితర **heads** క్రింద కొంత డబ్బు **save** చేసుకొని యీ రంగములో ఉపయోగించుకొనవచ్చును. ఇంకా చాలనప్పుడు **Public loan** ను తీసుకొనవచ్చును. ఇతర గౌరవసభ్యులు కొంతమంది హరిజనులకు ఇండ్ల స్థలాల కేటాయింపు గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకొని మాట్లాడినారు. ఈ సమస్య చాలా పెద్ద సమస్య అని నేను ప్రత్యేకముగా తమకు మనవిచేయ నవసరములేదు.

అయినప్పటికీ, ప్రభుత్వమునకు వున్న తాహతులో ఎక్కువ డబ్బును కేటాయించాలని అనుకొంటున్నాము. ప్లాన్‌అయితేనేమి, **ordinary** అయితే నేమి మొత్తంమీద హరిజనుల హౌస్ సైట్స్ కొరకు 9 లక్షలు కేటాయించామని నిన్నగాక మొన్ననే ఒక సమాధానంలో సంజీవయ్యగారు చెప్పారు. ఆ సొమ్ము చాలదని అనుకొని, కొన్ని స్కీములను తెలంగాణాలో, కొన్ని స్కీములను ఆంధ్రలో తీసుకోటానికి ఆ శాఖామంత్రి డైరెక్టరుతోను, ఇతరులతోను ఆలోచించి అదనంగా ఈ సంవత్సరానికి 6,60,000 రు. లు ఇచ్చారని గౌరవసభ్యులు మర్చిపోరాదని మనవి చేస్తున్నాను. సాధ్యమైనంతవరకు ఉన్నంతలో ఈ సమస్యను ఒక పద్ధతికి తీసుకురావటానికి ఎక్కువగా కృషిచేసి, గ్రామాలలోవున్న ఇబ్బందిని తొలగించటానికి కేటాయింపు ఎక్కువగా జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. వచ్చేసంవత్సరపు బడ్జెటును తయారుచేసేటప్పుడు ఎక్కువ ఇవ్వటానికి ఎంత అవకాశం వుంటే అంతా కేటాయించటానికి ప్రయత్నిస్తాము. దీనికి కొన్ని కోట్ల రూపాయలు కావలసి వుంటుందని

సంజీవయ్యగారు ఆ శాఖకు మంత్రిగా వున్నప్పుడు చెప్పారు. గున్నయ్యగారు చెప్పినట్లుగా హరిజనుల హౌస్ సైట్స్‌కు కోటిరూపాయలు కేటాయించటం దుర్లభమైన విషయము. కాని ఇప్పుడున్న ప్రొవిజన్‌కంటె వీలైనంతవరకు ఎక్కువచేయటానికి, కార్యక్రమాన్ని చురుకుగా జరిపించటానికి ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుంది. ఎక్విజిషన్‌లో ఆలస్యం జరుగుతోంది. ఈ సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. కలెక్టరుకు ఎక్వైర్ చేయటానికి, స్వాధీనం చేసుకోటానికి అధికారాలు వున్నాయి. వాటిని సక్రమంగా వినియోగించి ఆలస్యం జరుగ కుండా చూడటానికి ప్రభుత్వం కృషిచేస్తుందని మనవి చేస్తున్నాను

రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ 'తెలంగాణాలో కాలేజీలుతీసికొంటా మని ముఖ్యమంత్రిగారు చెప్పారు. త్వరగా తీసికోవాలి' అని చెప్పారు. తెలంగాణా ప్రాంతములో నల్గొండ, కరీంనగర్, సిద్దిపేట, కంభం, చోట్లలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడటానికి ఒకనెల ముందుగా కాలేజీలు పెట్టబడ్డాయి. ప్రతి దానికి రు. 50,000 లు ప్రభుత్వం ఇచ్చింది తప్ప యింకా ఎక్కువ కార్య క్రమాన్ని జరిపించటానికి అవకాశం లేకపోయింది. నాతోపాటు అనేకమంది శాసనసభ్యులు. ఇతరమంత్రులు ఆ కాలేజీల పరిస్థితిని చూచారు. వాటికి కావలసిన డబ్బును కమిటీలు సేకరించలేక పోతున్నవి. వాటిని ప్రభుత్వమే తీసుకొని సక్రమమైన పరిస్థితులలో పెట్టాలని అనుకొంటున్నమాట నిజమే నల్గొండ కాలేజీని తీసికొన్నాము. అక్కడ కార్యక్రమం జరుగుతోంది. మహ బూబ్‌నగరులోని పాలిటెక్నిక్ కాలేజీని తీసికొన్నాము. సిద్దిపేట కాలేజీని తీసుకోవాలని అనుకొన్నాముకాని అది arts college గా వుండాలా ? పాలి టెక్నిక్‌గా వుండాలా అనే విషయము చర్చలో వుండటంవల్ల ఆగివుంది. కరీంనగర్ కాలేజీవారు 'మేము ఇవ్వటానికి సిద్ధంగా వున్నాము, అని తెలియ జేశారు. అది ప్రభుత్వ పరిశీలనలోవుంది. ప్రభుత్వ నిర్ణయానికి తిరుగుగాని ఆలస్యంచేసే ఉద్దేశంకాని లేదని మనవిచేస్తున్నాను. వాటికి అవసరమైన రికరింగ్ ఎక్స్పెండిచర్‌కుగాని నాన్‌రికరింగ్ ఎక్స్పెండిచర్‌కుగాని కావలసిన డబ్బును సేకరించే బాధ్యత ప్రభుత్వముమీదనే వుందని మనవిచేస్తున్నాను.

మైనర్ ఇర్రిగేషన్ కార్యక్రమం తెలంగాణాలోను, ఆంధ్రలోను చురుగ్గా సాగుతోంది. శ్రీకాకుళం, విశాఖజిల్లాలగూర్చి పున్నయ్యగారు చెబుతూ డివిజనులు తక్కువగా వున్నాయని, రెండు జిల్లాలకు ప్రత్యేకంగా ఒక Circleను create చేయాలని కోరారు. ఇటీవల వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని, అక్కడ కార్యక్రమం చురుకుగా సాగాలనే ఉద్దేశంలో ఎడిషనల్‌గా ఒక Circle ను ఏర్పాటు చేయమని ఉత్తర్వులు జారిచేసిన సంగతి సభ్యులకు తెలిసే వుంటుంది.

శ్రీ కె. పున్నయ్య : ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క సబ్ డివిజనును ఏర్పాటు చేస్తున్నారు. అవి చాలవు. ప్రతి జిల్లాకు ఒక డివిజనును ఏర్పాటుచేస్తే పని తొందరగా జరగటానికి అవకాశం వుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Circle ను ఏర్పాటు చేస్తున్నారని మనవి చేశాను. ఇంకా అవసరమైతే తప్పకుండా చర్య తీసుకొంటాము. మైనర్ ఇర్రిగేషన్ కొరకు గత సంవత్సరం తెలంగాణాలో రు. 24 లక్షలను కేటాయిస్తే ఈ సంవత్సరము రు. 71 లక్షలను ఖర్చు చేయాలని నిర్ణయించాము. కార్యక్రమం చురుకుగా సాగుతున్నది.

బుడమేరు గురించి విశ్వేశ్వరరావుగారు చెప్పారు. బుడమేరు సంగతి అందరకు తెలుసు. డైవర్షన్ స్కీముపని దాదాపు పూర్తయినది. దాదాపు రు. 47-50 లక్షలు ఖర్చు పెట్టబడింది. అదనపు నీటిని ఒక ఛానల్ ద్వారా నడపటానికి tanks కట్టాలని నిర్ణయించి ఆ ప్రకారం పనిచేస్తున్నాము. ఈ సంవత్సరం రు. 10 లక్షలు ప్రొవిజన్ ఇచ్చిన సంగతి సభ్యులకు జ్ఞప్తి చేస్తున్నాను. డైవర్షన్‌పైన tanks కట్టాలని వారు చెప్పారు. ఆ విషయం ఆలోచనలోలేదు. అనవసరమని అనుకొంటున్నాము.

చిదంబరరెడ్డిగారు తుంగభద్ర హైలెవెల్ ఛానల్ గురించి చెప్పారు. దానినిగురించి ముఖ్యమంత్రిగారు ఇదివరకు చెప్పిన దానికంటే ఎక్కువ చెప్పవలసిన అవసరంలేదు. ఇటీవల ప్లానింగ్ కమిషన్ వారితో నేను, శ్రీ వి. వి రాజుగారు మాట్లాడాము. వారితో చర్చించిన మీదట ఈ స్కీమును రెండు స్టేజీలలో పూర్తిచేయటానికివారు అంగీకరించారు. First stage కు నిమిత్తం 12 కోట్లు ప్రొవిజన్ చేయబడింది. ఆ కార్యక్రమము జరుగుతోంది. ఈ స్కీము మొత్తము accept చేస్తున్నారో, లేదో, అనే అనుమానము వచ్చినప్పుడు క్రిందటితడవ ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్ళినపుడు ప్లానింగ్ కమిషన్ సభ్యులు, ఇదివరకు మనకు గవర్నరుగావున్న త్రివేదిగారిని కలుసుకొన్నారు. మేము మొన్న ఢిల్లీ వెళ్ళినప్పుడు కూడ మాట్లాడాము. దానినిగురించి అనుమానపడవలసిన అవసరం లేదన్నారు.

శాసనసభ్యుల క్వార్టర్సు విషయం చిదంబరరెడ్డిగారు చెప్పారు. ఆ క్వార్టర్సులో నల్లులు ఎందుకువచ్చాయో తెలియదు. ఇటీవల యిక్కడ, సభ్యుల జీతముల విషయం ఒక non-official తీర్మానం వచ్చినపుడు అన్నిపార్టీలనుంచి సభ్యులను తీసుకొని ఒకకమిటీని వేయుటకు నిర్ణయం జరిగింది.

శ్రీ కె. రామచంద్రారెడ్డి : ఆ కమిటీవారు నల్లులసమస్యను ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఆలోచిస్తారు! ముఖ్యంగా జీతాలు, భత్యాలు, ఆ ఇండ్లకు కావలసిన వసతులుఅన్నీ ఆలోచిస్తారు. అప్పుడు తప్పకుండ నల్లుల నివారణకూడ జరుగుతుంది! (నవ్వు).

రంగనాధరావుగారు ఉర్దూలో మాట్లాడుతూ ఆదిలాబాదులో స్మాల్ సేవింగ్స్ సేకరణ బాగా జరిగినదని చెప్పారు. వారికి, కలెక్టరుకు, అక్కడి ప్రజకు ధన్యవాదములు తెలుపుతున్నాను. ఈసంవత్సరం ఎక్కువ సేకరిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీరంగనాధరావు : అక్కడ 2 లక్షల 50 వేలదాకా వసూలుచేశారు, హిసాబ్ లేదు. పూర్తిగా విచారణచేయించి రిపోర్టు తెప్పిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Decentralisation విషయం చెప్పారు. పంచాయితీ సమితులు. జిల్లాపరిషత్తుల విషయం చర్చించారు. ఒకమాట చెప్పాలి. ప్రక్కనవున్న రాష్ట్రాలలో decentralisation ఏవిధంగా జరుగుతున్నదో compare చేసుకొని చూసుకుంటే, ఆంధ్రప్రదేశ్ లో సక్రమమైన పద్ధతిని decentralisation, delegation of authority చాలబాగా జరుగుతున్నదని చెప్పవలసి యున్నది. ఇటీవల ప్లానింగ్ కమిషన్ వారితోగాని, యస్. కే. డేగారితోగాని, కమ్యూనిటీ డెవలప్ మెంట్ ఉద్యోగస్థులతోగాని మాట్లాడినప్పుడు, మిగతా రాష్ట్రాలకంటె ఆంధ్రప్రదేశ్ బిల్లు సక్రమమైన పద్ధతిలో తయారుచేయబడినదని ప్రశంసించారని మనవిచేస్తున్నాను.

నర్సింగరావుగారు వరంగల్ లో పెట్టవలసిన ఇంజనీరింగ్ కాలేజి విషయం, మెడికల్ కాలేజి విషయం చెప్పారు. వరంగల్ లో central sponsored ఇంజనీరింగ్ కాలేజి స్థాపించాలనే నిర్ణయానికి తిరుగులేదు. అనుమానించవలసిన అవసరంలేదు. మెడికల్ కాలేజి స్థాపన విషయానికికూడ private effort జరుగుతోంది. డబ్బు సేకరించాలని ప్రయత్నిస్తున్నారు. కాకినాడలో వలె స్థాపించుకోవాలనే నిర్ణయం తీసుకొన్నారు. కార్యక్రమం జరుగుతోంది. ప్రస్తుతం ఈ సప్లిమెంటరీ డిమాండ్సులో దానికొరకు ప్రత్యేకించవలసిన అవసరంలేదు. అక్కడఉన్న హాస్పిటల్ ను వృద్ధిచేయుటగురించి ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

ఈ సప్లిమెంటరీ డిమాండ్సుతో సంబంధం లేకపోయినా తమ స్థానిక విషయాలగురించి గౌ. సభ్యులు చెప్పారు. ధన్యవాదములు. అన్నివిషయములలో ప్రభుత్వం తగుశ్రద్ధ తీసుకొంటుంది.

పున్నయ్యగారు యూనివర్శిటీసును గురించి చెప్పారు. నావద్ద figures ఉన్నవి. 1958–59 బడ్జెటులో ఉస్మానియా యూనివర్శిటీకి రు. 57.22

లక్షలు, ఆంధ్రయూనివర్శిటీకి 7.05 లక్షలు, శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీకి 10 లక్షలు allot చేస్తున్నాము. అదనంగా ఉస్మానియా యూనివర్శిటీకి 3.5 లక్షలు, ఆంధ్రయూనివర్శిటీకి 3, శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీకి 3 లక్షలు యిస్తున్నాము. ఇంకా యిది చాలదని శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీవారు కొంతడబ్బు అడిగినారు వీలైనంతవరకు ప్రభుత్వం సహాయం చేస్తూనే ఉన్నదని మనవి చేస్తున్నాను. ఇంతకంటె జనరల్ డిస్కషన్‌లో చెప్పే విషయాలు లేవు. ఇండివిడ్యుయల్ డిమాండ్సు వచ్చినపుడు ఏదైనా కావలిస్తే చెప్పెదను.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ : సమావేశం సాయంకాలం నాలుగు గంటల వరకు వాయిదా వేయడమైనది.

*The House - re-assembled at 4. 00 P. M.*

*(Mr. Deputy Speaker in the Chair).*

## *The Land Acquisition (Andhra pradesh Extension and Amendment) Bill, 1958.*

*Sri K. Venkata Rao* : I beg to move

"That the Land Acquistion (Andhra Pradesh) Extension Amendment Bill, 1958 be read a first time."

*Mr. Deputy Speaker :* Motion moued.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఈబిల్లు నిన్ననే ఇవ్వటం జరిగింది. కాబట్టి ఇవాళ దానిని ఇక్కడ మూవ్ చేయటం సరైనదికాదు. ఎందుకంటే, 7 రోజులు టైమ్ ఉండాలని' మనరూలులో ఉంది.

*Sri Pillalamarri Venkateswarlu :* I would like to know if the leave of the Speaker is obtained.

*Mr. Deputy Speaker:* It is included in the Agenda. That means, he has allowed.

శ్రీ కె. వెంకటరావు : అధ్యక్షా, సెంట్రల్ యాక్టు, నెంబరు–1 లాండ్ ఎక్విజిషన్‌యాక్టు, 1894" "1309 వ ఫసలీ–హైదరాబాదు లాండ్ ఎక్విజిషన్‌యాక్టు"—ఈ రెండుయాక్ట్సుకలిపి, ఈ బిల్లు తీసుకురావడం తటస్థించింది. ఈ రెండింటిని కలపటంతోపాటు, హైదరాబాదుయాక్టులో లేనటువంటి ఒకవిష

యాన్ని, ఈ బిల్లులో చేర్చవలసిన ఆవశ్యకత ఏర్పడింది. సెక్షన్ 17 (i) ప్రకారం కలెక్టర్ ఎవార్డ్ పాస్‌చేయకుండానే రెండు రకాలుగా భూమిని స్వాధీనపర్చుకోవచ్చు. సెక్షన్ 9 (i) క్రింద 15 రోజులు నోటీసుఇచ్చి ఆ 15 రోజుల తర్వాత ఆభూమిని స్వాధీనం చేసుకోవచ్చు.

ఈసందర్భంలో ఒక్క 'వేస్ట్‌అండ్ యేరబుల్' లాండ్ తీసుకొనేహక్కు ఉన్నది. అక్కడ ఒకఇల్లుఉంటే సెక్షన్ 17(i) క్రింద ఆప్రదేశాన్ని స్వాధీనం చేసుకొనేహక్కు ప్రభుత్వానికిలేదు. కాని ఇంకొకవిషయం మాత్రం వ్రాశారు. ఆప్రదేశంలో హట్స్‌గాని, షెడ్స్‌గానిఉంటే, ఆప్రదేశాన్ని ఎక్వయిర్ చేసుకోవచ్చునని వ్రాశారు. తరువాత రైల్వేకు కావలసినభూమి తీసుకొనుటకు సెక్షన్ 17-2 పెట్టారు. హైదరాబాదుయాక్టులో సెక్షన్ 17 (ii) క్రింద నోటీసుఇచ్చి, రైల్వేకి కావలసిన భూములను 24 గంటలలోపల స్వాధీనం చేసుకోవచ్చునని ఉన్నది. కాని సెంట్రల్‌యాక్టులో ఇంకా చాలా విషయాలు చేర్చారు. ఇవి ఏమిటంటే—

When land is required for the purpose of any library or education institutions ;

For the construction, extension or improvement of any building or other structure in any village for the common use of the inhabitants of that village ;

Any godown of any soeiety registered or deemed to be registered under the Madras Co-operative Societies Act 1932,

Most important is—

'Any dwelling house of the poor'

'Any irrigation tank, irrigation drainage chall, well or any road or for any purpose connected with Nagarjunasagar Project.'

ఆ భూములను ఎందుకు ఎక్వయిర్‌చేయాలో, ఆ పర్పస్ కూడ యీ బిల్లులో చేరుస్తున్నాము. ఇప్పుడున్న యాక్టులో "నోటీసు ఇచ్చాక" అని ఉన్నది. అతనికి యీనోటీసు ఎప్పుడు అందింది? నోటీసు మనంఇచ్చినా, ఆయన పుచ్చుకోడు. ఆరేళ్ళు అవుతుంది, ఎనిమిదేళ్ళు అవుతుంది. ఏదో రకంగా ఆయన నోటీసు పుచ్చుకోకుండా ఉంటాడు. దానిని దృష్టిలో పెట్టుకొని "అతనికి నోటీసు అందటానికి ఎంతకాలం పడుతుందో, అంత కాలవ్యవధి మాత్రమే అంగీకరిస్తాము" అని ముఖ్యంగా ఈ బిల్లులో పెట్టడం జరిగింది. ఇంతవరకు

ఇది లేనందువల్ల ఏపనీ జరగటంలేదు. ఒక్కమాటవల్ల ఎంత తేడా వస్తుందో, ఈవేళ న్యూస్‌పేపరు చదివినవాళ్ళకు తెలుస్తుంది. హైదరాబాద్ గవర్నమెంటు నైజాముగారి దగ్గరినుండి 15 వేల ఎకరాలు ఎక్వయిర్ చేశారు. దానిమీద సుప్రీమ్ కోర్టు స్టే ఇచ్చారు. "మొదట ఎవరిభూమిఅయినా పుచ్చుకొన్నప్పుడు, వారితో రాజీ పడటానికి ప్రయత్నించాలి" అని హైదరాబాదు యాక్టులో ఉంది. ఆవిధంగా రాజీ పడినతర్వాత మాత్రమే భూమిని ఎక్వయిర్ చేయాలట. "నాతో రాజీ పడటానికి ప్రయత్నించలేదుగనుక, వారు భూమి ఎక్వయిర్ చేయటం సరైందికాదు" అని కోర్టుకు వెళ్ళడం జరిగింది. దానిమీద సుప్రీమ్‌కోర్టు స్టే ఇచ్చారు. కాబట్టి, యిప్పుడు యీ బిల్లు పాస్‌చేస్తే అటువంటి ఇబ్బందులన్నీ పోతాయి. బీదవాళ్ళకు ఇళ్ళ స్థలాలు ఇవ్వటానికి, రోడ్లనిర్మాణానికి, నూతులు బావులు త్రవ్వటానికి ఇరిగేషన్ కాలువలు త్రవ్వటానికి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూములను మనం ఎక్వయిర్ చేసుకోవచ్చును. ఇప్పుడు నేను చెప్పిన పర్పసెస్ అన్నింటికి భూమిని ఎక్వయిర్ చేసుకోవచ్చును. వ్యవసాయయోగ్యమైన భూమిని (గృహాలు వగైరా లేకుండా ఉన్నది) సెక్షన్ 17-1 క్రింద నోటీసు ఇచ్చి, 15 రోజుల తర్వాత ఎక్వయిర్ చేసుకోవచ్చును. సెక్షన్ 17-2 క్రింద నోటీసు ఇచ్చిన 24 గంటలలో భూమి స్వాధీనం చేసుకొనే హక్కు ప్రభుత్వానికి ఉన్నది. "నోటీసు ఇచ్చాక" అన్నపదానికి అపార్థం వస్తున్నదిగనుక, నోటీసు ఇవ్వటం ఫలానా రకంగా ఉంటుందని యీ బిల్లులో వివరించాము. ఈ బిల్లును సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Act లో dwelling కూడా చేర్చామన్నారు. అది ఎక్కడా కనిపించలేదు.

శ్రీ కె. వెంకటరావు : మద్రాస్ శాసనాన్ని extend చేయడంలో ఉంది. Section 17 Clause (c) లో "Any dwelling house for poor"—

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ (చెన్నూరు): అధ్యక్షా, ఈ Land Acquisition Act ను ఇప్పటికైనా తీసుకొనివచ్చి, కొన్ని ఉపయోగకరమైన మార్పులు చేస్తున్నందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇంకా ముఖ్యమైన సవరణలు చేయవలసిఉన్నాయి. హరిజనులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో అనేక సమస్యలు ఎదురౌతున్నాయి. అవి రోజూ మన సభ ముందుకు వస్తున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు అవసరమైన సవరణలు చేయాలి. ప్రభుత్వం భూమిని ఇస్తానని చెప్పాక కూడా ఏవో technical కారణాలవల్ల చాలా జాప్యం అవుతోంది.

శ్రీ కె. వెంకటరావు: అధ్యక్షా, ఈ చర్చను తగ్గించడానికి ప్రయత్నం చేస్తాను. Law Commission ఒకటి ఏర్పాటయింది. వారు దేశం మొత్తంమీద ఏ విషయాన్ని ఎలా చేయాలో ఆలోచిస్తున్నారు. ఆ report రాగానే మళ్ళీ Act కు wholesale గా సవరణవస్తుంది. ఇది తాత్కాలికమైన లాభం తీసుకొని రావడానికి జరుగుతోంది. ఇప్పుడు on hand గా ఉన్న పనిని పూర్తి చేసుకొనడానికి దీనిద్వారా సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ యస్. వి. కె. ప్రసాద్: మంత్రిగారు కోరినట్లు దీనిని pass చేయడానికి సహాయం చేయవచ్చు. దీనిని అమలుపరిచేసందర్భంలో కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకొనిరాదలచాను. హరిజనుల ఇళ్ల సమస్యను పరిష్కారము చేయడంలో చాలా ఆలస్యమౌతోంది. దరఖాస్తులు పెట్టిన తరువాత preliminary investigation చేయడానికి కాని; Section 6 క్రింద ఇంకో notice issue చేయడానికి కాని నెలల తరబడి, సంవత్సరాల తరబడి ఆలస్యమౌతోంది. దీని విషయంలో మంత్రిగారే సవరణలు చేసి ఉంటే బాగుండేది. Compensation నిర్ణయించే అధికారం కలెక్టర్ కు ఉన్నా, యింకా ఎక్కువ డబ్బు వస్తుందనే ఆశతో కోర్టుకు పోవడానికి అవకాశంఉంది. దీనికి emergency clause ను apply చేస్తే, court కు వెళ్ళనవసరంలేకుండానే భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు. ఈ emergency clause apply చేసిన cases లో కూడా సంవత్సరాల తరబడి వాటిని అమలు జరుపకుండా ప్రభుత్వం యొక్క క్రింది ఉద్యోగులు ఆపిఉంచడం జరుగుతోంది. ప్రభుత్వం ఈ ఉద్యోగులను సరిచేస్తే ఈ వ్యవహారం చాలా సంతృప్తికరంగా పరిష్కారం అవుతుంది. రాజ్యాంగములో ప్రభుత్వానికి కొన్ని అధికారాలు ఇవ్వబడ్డాయి. ఇటువంటి public అవసరాలకు వాటిని ఎందుకు వినియోగించుకోరాదో తెలియడంలేదు. ఈ విషయమై ఆలోచించమని కోరుతున్నాను. Law Commission ఎప్పుడు వస్తుందో తెలియదు గనుక కొన్ని సవరణలు చేయాలని కోరుతున్నాను. Select Committee కి నేను motion ను move చేయడంలేదు.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): ఈ బిల్లును తీసుకొని రావడంలోను, అది మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటికీ వర్తించాలనడంలోనూ ప్రభుత్వంతో వ్యతిరేకించేవారు కాని, భేదాభిప్రాయా లున్నవారు కాని ఎవరూ లేరు. Dweling houses కు ఇదివరకే ఉన్నదిది. ఆంధ్రప్రదేశ్ లో హైద్రాబాద్ కో-ఆపరేటివ్ చట్టానికి సంబంధించిన గోడౌన్సుకుకూడా వర్తించాలని చెప్పడం మాత్రమే ఈ సవరణ. దానిలో వారందరికి అభ్యంతరం "ప్రొసీజర్" కు సంబంధించిన notice. ఆ నోటీసు చాలా ముఖ్యమైనది. దానివల్ల any

dweling house for poorఅనేది ఆంధ్రప్రాంతంలో వర్తించడానికి వీలులేక పోవడంవల్ల ఇన్నాళ్ళనుంచీ ఇబ్బంది వచ్చిందంటారా? లేక మొత్తంగానే వచ్చిందంటారా? 24 సంవత్సరాలనుంచి దరఖాస్తులు pending లో ఎందుకు ఉండవలసి వచ్చింది? ఈనాడు కూడా వందలకొలదీ, వేలకొలదీ హరిజనులు పెట్టుకొన్న ఇండ్ల దరఖాస్తులు pending లో ఉన్నాయి. వాటిని ఇంతటితో నైనా finalగా పరిష్కారం చేస్తే ప్రభుత్వాన్ని అభినందింపవచ్చు. Intention మంచిదైతే, దానికి అభ్యంతరం పెట్టాలనే కోరిక మాకులేదు. ఆ intention ను అమలు జరుపుకోవడానికి, ఇది ఉపయోగపరచాలి. ఆలస్యం జరగడానికి ఒక్క నోటీసే కారణం కాదు; ప్రభుత్వ సిబ్బందికూడా కొంతవరకు కారణమే. భూకామందులు భూమి నిస్తామంటే, ఆ భూమికి డబ్బు Harijan Welfare Fund నుంచి ఇవ్వాలని చెబుతున్నారు. మీరు voluntaryగా ఇస్తామన్న భూమిని మేము acquire చేస్తేనే కాని వీల్లేదు. అంతవరకు మీకు డబ్బురాదని చెప్పుమన్న కారణంచేత వెనక్కుపోయిన instances కూడా ఉన్నాయి. కనుక Land Acquisition Actప్రకారం ఆలస్యం ఎందుకుజరుగుతోందో ఆలోచించాలి. నోటీసులో ఉన్న ఆలస్యాన్ని తగ్గించామని చెప్పారు. నైజాంగారి ఆస్తికి సంబంధించి కొన్ని చిక్కులు రావడంచేత దానిని తీసుకొని వచ్చామన్నారు. ఏ మార్పులుచేసినా మొత్తం ప్రజానీకానికి ఉపయోగపడేలా ఉండాలి. నైజాం కాలంలోకంటే ఎక్కువగానే ఈ "బ్యూరోక్రాటిక్ హెడ్స్" క్రిందనుంచి పైవరకు మాలమాదిగల ఇండ్ల సమస్య రాగానే ఏదో "క్వరీ" వేసి వెనక్కి పంపేస్తారు. అదేగనుక ఏ factoryకో, లేక అందరుకలిసి "సిండకేట్ ఆఫ్ కామర్సు"కో భవనం కట్టుకోవాలంటే ఏమీ చిక్కులురావు. గుంటూరులో పాత దేవాలయం ప్రక్కన sindicate of commerce కు స్థలం కావాలంటే, చుట్టుప్రక్కల అన్నీ ఖాళీచేసి ఇచ్చారు. ప్రభుత్వం వసూలుచేసే loans తో వడ్డీలేడాకూడా వారికి ఇచ్చారు. స్థలం ఊరికే వచ్చింది; ప్రభుత్వం ప్రజలమీద వత్తిడిచేసి వసూలుచేసిన loans వడ్డీలేడా రు. 3 లక్షలతో చక్కగా భవనం తయారైనది. కాని హరిజనులు ఇండ్ల స్థలానికి డబ్బు deposit చేసినా, award ఇచ్చినా; ఎక్కడనుంచో ఒక చిన్న ప్రశ్నవచ్చి, పరమపదసోపానపటంలో ఆఖరిపాము కరిస్తే క్రిందకువచ్చినట్లు, వారి ఇండ్లసమస్య మళ్ళీ మొదటికి వచ్చి కూర్చుంటుంది. ఏమన్నా అడిగితే ఆలోచనలో ఉన్నదంటారు. ఏ కాగితం కదలదు. అనేక cases నాకు తెలిసి ఈ విధంగా ఉన్నాయి. అందువల్ల నేను రెవిన్యూ మంత్రిగారిద్వారా ఆ department ను అడుగుతున్నాను. వీటి విషయములో నేను చెప్పేది మంత్రిగారు వినకపోతే నేను కూర్చుంటాను.

*Mr. Deputy Speaker :* Mr. Pillallarri Venkateswarlu, you yourself sometimes critisise that hon. Ministers are not attentive to hon. members who are s peaking. You are disturbing the Minister now.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : General points ను వారు వినకపోయినా ఇబ్బందిలేదు. నేను ఇప్పుడు చెప్పేది direct గా వారి department కు సంబంధించినది. ఆలస్యం ఎందుకు జరుగుతోందని అడుగుతున్నాను.

శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి): మంత్రిగారికి అష్టావధానం చేతకాదా ?

శ్రీ కె. వెంకటరావు : నాకు చేతనవును. వారు చెప్పేవిషయం ఏమిటో చెప్పకలను. కానీ స్పీకర్ గారు చెప్పినమాటకు విలువ ఇచ్చి వారిని గౌరవించాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ల్యాండు ఎక్విజిషన్ గురించి రెవిన్యూ డిపార్టుమెంటుకు దరఖాస్తు వచ్చిందీ అంటే, రివిన్యూ ఇన్‌స్పెక్టరు ఎంత ఆలస్యం చేయాలో అంత ఆలస్యం చేస్తారు. అసలు పొలం ఎవరి దగ్గరనుంచి కోరుతున్నారో వారి దగ్గరకేపోయి, 'ఇలాగ ఎంక్వయిరీకి వచ్చాము.' ఏమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే చెప్పుకోండి. అని అంటారు. ఈలోపల అభ్యంతరాలన్నింటిని తయారుచేసి వారు చెబుతారు. ఆ అభ్యంతరాలను ఆధారంగా తీసుకొని రెవిన్యూ డిపార్టుమెంటువారు యివ్వడానికి వీలులేదని రిపోర్టు వ్రాస్తారు. ఒక కేసు విషయంలో నాకు తెలుసు. రెవిన్యూ ఇనస్పెక్టరు యివ్వకూడదని వ్రాశారు. అలాగే తహశీల్దారుచేతకూడ వ్రాయించుకొన్నారు. తీరా కలెక్టరువచ్చి చూచారు. ఆయన చాలా strict ఆఫీసరే! అయినప్పటికీ పాత రికార్డు తెప్పించి చూచేటప్పటికి క్రింద ఆఫీసర్లు అందరు యివ్వడానికి వీలులేదని వ్రాశారు. అందుచేత ఆయనకూడ వీలులేదని వ్రాయడం జరిగింది. అందుచేత రెవిన్యూ డిపార్టుమెంటుయొక్క మనస్తత్వం మారితేనే గాని, మనం ఎన్ని మార్పులు Act లో చేసిన ప్రయోజనం ఉండదు. అందుచేత డిపార్టుమెంటు మనస్తత్వంలో ఏమార్పులు తీసుకొని రాదలచినారో మంత్రిగారు చెబుతే, దానిని మేము ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. అసలు Act కు సంబంధించినంతవరకు ఎవరికి అభిప్రాయ భేదాలులేవు. కాని ప్రొసీజరులో వచ్చేటటువంటి చిక్కులువల్ల రెవిన్యూ డిపార్టుమెంటు అడ్డం రావడం వల్ల, అయ్యే పనులు కాకుండా ఉంటున్నవి. సాధ్యమైనంతవరకు భూములు లేనివారికి యివ్వడానికే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ సందర్భంలో

మంత్రిగారు ఏమి చెబుతారో వినడానికి కుతూహలంగా ఉన్నదని మీద్వారా వారిని కోరుతున్నాను

*శ్రీ వి. విశ్వేశ్వరరావు :అధ్యక్షా, మంత్రిగారు ఈబిల్లును ప్రవేశపెడుతూ ఒకవిషయం చెప్పారు. నైజాము నవాబుగారి దగ్గరవున్న వేలఎకరాల భూమిని తీసుకోవచ్చునని చెప్పారు. అయితే ఈబిల్లు ఏవిధముగా దానికి రక్షణ కలుగ జేస్తున్నదో నాకు అర్థంకాకుండా ఉన్నది.

శ్రీ కె. వెంకటరావు : అగ్రిమెంటు అన్న మాట పోయి, సెంట్రల్ యాక్టు యిప్పుడు అప్లయి అవుతుంది. Prior negotiation అక్కరలేదు. ఆమాటకూడ పోతుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : దానిలో ఈక్లాజుకూడ ఉన్నది. మంత్రిగారు చెప్పిన తరువాత...............

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : క్లాజువారీచర్చ తరువాత చేయవచ్చు. ఇప్పుడు ఇది జనరల్ డిస్కషన్.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : జనరల్‌గానే చెబుతున్నాను. ఆక్లాజువచ్చినప్పుడు యిక వేరే చర్చించవలసిన అవసరం ఉండదు. ఇందులో Hyderabad Act ను repeal చేస్తూ ఒకసెక్షన్‌కూడ పెట్టారు. దానివల్ల ఇది cover కాదని మంత్రి గారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. మంత్రిగారిని వినమని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు : చెప్పండి.

*Sri Visweswara Rao*

"Upon such repeal, the provisions of Section 8 of the Madras General Clauses Act, 1891 (Madras Act I of 1891,) shall apply ; and for the removal of doubts it is hereby declared that any proceeding commenced under the said Act and pending at the commencement of this Act before any Officer, Court or other authority, shall be disposed of in accordance with the provisions of the said Act as if the said Act had continued in force and this Act had not been passed."

'said Act' అంటే హైదరాబాదు చట్టం. ఈనాడు కోర్టులో ఉన్నటువంటి వాటికి అన్నిటికి Hyderabad Act వర్తిస్తుంది. ఇకముందు వచ్చేదానికే ఇది

వ ర్తిస్తుందని దీనిలో wording వల్ల తేలుతున్నదని మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇక రెండవవిషయం ఏమిటి అంటే జనరల్‌గా చాలా అలస్యం అవుతున్న సంగతిని అందరు అంగీకరించారు. ఈ acquisition proceedings చాలా ఆలస్యంగా జరుగుతున్నవి, ఎక్కువ టైము తీసుకొంటున్నారు. ప్రత్యేకంగా హరిజనులకు ఇండ్లస్థలాలు యిచ్చేవిషయంలో వేరే చెప్పనక్కరలేదు. 1948 వ సంవత్సరంలో పెట్టినటువంటి దరఖాస్తులు యింకా యిప్పటివరకు అలాగే ఉన్నాయి. అంటే 10, 12 సంవత్సరాల క్రింద యిచ్చిన దరఖాస్తులు, యింకా పరిష్కారంకాకుండా అలాగే ఉండిపోయినవి. హరిజనులకు ఇండ్ల స్థలాలు యిచ్చేవిషయంలో డిపార్టుమెంటుచేసే ఆలస్యానికి అర్థంలేకుండా ఉంటున్నది. దీనిని సరిచేయడానికి తగినశ్రద్ధ వహించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

*శ్రీ కె. సుదర్శనరావు (పాల్వంచ): రెవిన్యూమంత్రిగారు బీదలకు భూమి పంచిపెట్టే విషయంలో జరుగుతున్న ఆలస్యాన్ని అరికట్టేందుకు తీసుకొచ్చిన ఈ అమెండ్‌మెంటు చాల మంచిది. ప్రభుత్వానికి intention ఉండి, మంచి ఉద్దేశం వ్యక్తపరుస్తున్నప్పటికి, Act లో ఉండే wording వల్ల ఆలస్యం జరుగుతూ వస్తోంది. హరిజనుల ఇండ్లస్థలాల గురించిగాని, లేక ఏదైన పబ్లిక్ పర్పసెస్ గురించిగాని, స్థలాలు సంపాదించాలంటే ఈరోజున చాలకష్టంగా ఉన్నది. రెవిన్యూమంత్రిగారు చెప్పినట్లుగా, 'letter ముట్టినప్పుడు' అనేదానిని ఆధారంగా తీసుకొని ఆ లెటరు ముట్టినట్లుగా భావించడానికి, అవకాశం లేకుండాచేసి, దానిని ఆధారంగా ఎన్నో సంవత్సరాలు ఆలస్యం చేస్తున్న పరిస్థితులు ఉన్నవి. ఇది ప్రజాసౌకర్యంకోసం, ముఖ్యంగా బీదలకు మేలు చేయడానికి ఉద్దేశింపబడిన అమెండ్‌మెంటు. అందుచేత ప్రతిపక్షాలతో సహా అందరు అంగీకరించారు. అంతేగాక Hyderabad Act లో ఏమైనలోపాలు ఉన్నట్లయితే దానిని కూడ సవరించడానికి ప్రయత్నం జరిగినది; ఈ అమెండుమెంటుతీసుకొని రావడంతో బీదలకు మేలు జరుగుతుందని ఆశిస్తున్నాము. కాని ప్రతిసారికూడ ఒకచిక్కు మనలను ఎదుర్కొంటోంది. మనం బిల్లును ప్యాసుచేసేటప్పుడు, దానిపై చర్చలు కొనసాగించేటప్పుడు, చాలా మేలు కలుగుతుందని మనం ఆశించటం, కాని అది చట్టంగా అమలులోకి వచ్చేటప్పుడు అనేక యిబ్బందులకు, బాధలకు గురికావడం జరుగుతోంది. మంత్రిగారి ఆశయం, ఉద్దేశం చాలామంచిదే అయిఉంటుంది. కాని పని చేసే ఉద్యోగస్థుల నిర్లక్ష్యం వల్లగాని, వారికి అంత శ్రద్ధలేకపోవడం వల్లగాని, ఏ ఉద్దేశ్యంతో ప్రజలకు మేలుచేద్దామని యాక్టు తీసుకొని రాబడినదో ఆ ఉద్దేశం వారికి లేకపోవడంవల్ల, ఈ

బిల్లులలో ఆశించిన లక్ష్యాలు నెరవేరలేకుండా ఉంటున్నాయి. ఆ బిల్లుల ఆశయాలు వమ్ముఅయిపోతున్నాయి. మనం ఇప్పుడు బీదలకు మేలుచేయాలనే ఉద్దేశ్యంతో ఈ అమెండుమెంటును తీసుకొనివచ్చాము. తప్పనిసరిగా ప్రభుత్వోద్యోగులుకూడ అదే spirit తో వ్యవహరించినట్లయితే ఏ యిబ్బందులు ఉండవు. ఈ అమెండ్ మెంటువల్ల తప్పకుండా బీదలకు లాభం కలుగుతుందని ఆశిస్తూ, ఇటువంటి మంచిమార్పులు తీసుకొనివచ్చిన రెవిన్యూ మంత్రిగారికి ధన్యవాదములు తెలియజేస్తూ, అవకాశం యిచ్చిన అధ్యక్షులవారికి నమస్కృతులు అర్పిస్తున్నాను.

*శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం): అధ్యక్షా, ఈ బిల్లు ఆశయాలను బలపరుస్తూ, మంత్రిగారికి కొన్ని విషయాలు మనవిజేస్తున్నాను. Dwelling housesకు Provision యిదివరకునుంచే ఉన్నది. అయినప్పటికి ఆ Provisionను మనంఉపయోగించుకోలేకపోతున్నాము. దానికిమంత్రిగారు ఒక కారణం తెలియజేశారు. నోటీసెస్ యిచ్చే సందర్భాలలో కొంతవరకు జాప్యం జరుగుతున్నదని, దానివల్ల యిబ్బందులు కలుగుతున్నాయని తెలియజేశారు. కేవలం నోటీసు యిబ్బందులే అయితే ఈ బిల్లువల్ల పోతుంది. అసలు ఈ ఆలస్యం అవసరమైన సందర్భాలలోనేగాక, ఇతర సందర్భాలలోకూడ జరుగుతున్నది. ప్రతిదానికి 3 సంవత్సరాలు, 5 సంవత్సరాలు ఆలస్యం జరుగుతూనే ఉన్నది. దీనికి అనేక కారణాలు ఉంటున్నాయి. ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని నేను శంకించడంలేదు. కాని ఆ ఉద్దేశ్యం, అమలుజరగడంలేదని మాత్రం మనవిజేస్తున్నాను. అందుచేత ప్రభుత్వంతాలూకు ఏ ఉద్దేశమైనా అమలు జరగాలంటే, ఒక ముఖ్యానిర్ణయాన్ని కూడ ప్రభుత్వం తీసుకోవాలి. నిజంగా పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు మంజూరీచేయాలని అనుకొన్నట్లయితే, ఎంతమందికి ఈ సంవత్సరం యివ్వదలచుకొన్నారో మొదట నిర్ణయించండి. ఎందుచేతనంటే, ప్రతిగ్రామంలోను, ఎంతో కొంతమందికి యివ్వవలసి ఉంటుంది. రాష్ట్రం మొత్తంమీద కొన్ని లక్షలమందికి యివ్వవలసివస్తుంది. అన్నిచోట్ల ఒకేసారి compensation యివ్వడానికి ప్రభుత్వానికి కూడ సాధ్యం కాకపోవచ్చు. అందుచేత ఏ సంవత్సరం, ఏ జిల్లాలో, ఎన్నితాలూకాలలో ఎన్ని dwelling houses కు, ఏమాత్రం డబ్బు యివ్వగలరో ప్రభుత్వం స్పష్టంగా నిర్ణయించాలి. అలా నిర్ణయం న చేసి తరువాత, దరఖాస్తులను స్వీకరించి, ఆ దరఖాస్తులను 3,4 మాసాలు దాటకుండా, ఒక లిమిట్ పెట్టి, ఆ లిమిట్‌లోపల వాటిని పరిష్కరించివేయాలి. అలాగే ప్రభుత్వం ప్రతిప్రాంతమునకు ముందే తెలియజేసి, ఆవిధంగా పరిష్కరించాలని కోరుతున్నాను. ఆవిధంగా చేసినట్లయితే, కాలహరణములేకుండా

ఉంటుంది. లేకపోతే కాలహరణం తగ్గించడానికి మంత్రిగారు ఇంకేదైన పద్ధతిని సూచిస్తే మాకేమీ అభ్యంతరంలేదు. ఇప్పటికే చాల ఆలస్యం జరిగిపోయింది. చట్టం మనకు ఉన్నది. కాని దానిని మనం అమలుజరపడంలేదు. దానిని అమలు జరపడానికి ఒక స్పష్టమైన institutionalised procedure ఉండాలి. ప్రతిజిల్లాలో కూడ ఇంతడబ్బు compensation గా యిచ్చి తీసుకోవడానికి సిద్ధంగాఉన్నామని ప్రభుత్వం స్పష్టంచేయాలి. ప్రతిగ్రామంలో ఈమాత్రంమందికి ఇవ్వగలుగుతామని నిర్ణయించేసి ఆవిధంగా dispose of చేయండి. అలా ఒక స్పష్టమైన Procedure నిర్ణయం చేయనంతవరకు చట్టం అమలుజరగడానికి ఆలస్యం జరుగుతూనే ఉంటుంది. మన చిత్తశుద్ధినిగురించి ఎన్నిమారులు ప్రకటించినా ప్రయోజనం ఉండదని తెలియజేస్తూ, దీని గురించి మంత్రిగారిని ఆలోచించమని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు : అధ్యక్షా, Land Acquisition చట్టానికి సవరణ తీసుకురావడం మాకుసంతోషంగాఉంది. ఇప్పుడుఉన్న పరిస్థితులలో హరిజనులకు నివేశనస్థలాలు ఇవ్వడం జాప్యం అవుతున్నది. అందుకే ఈసవరణ తెచ్చారు. అయినప్పటికిని దీనివల్ల ప్రయోజనం ఉండేటట్లులేదు. మొదటనే కలెక్టరుగారుఇచ్చిన నోటీసువల్ల కాలం కలిసివస్తుందని అన్నారు. నోటీసు అందకపోతే అందలేదు అనడానికి వీలుంటుంది. కలెక్టరుగారు నిర్ణయించిన నష్టపరిహారం ఇష్టంలేకపోతే కోర్టుకు వెళ్ళేఅవకాశంఉన్నది. కోర్టుకువెడితే మామూలు ఆలస్యం జరుగకమానదు. Acquire చేసేస్థలానికి ఇరుప్రక్కలాఉండే స్థలం ధరనుబట్టి కలెక్టరే writh the advise of two or three non-officials పరిహారాన్ని నిర్ణయించే వీలు కలిగించినట్లయితే జాప్యం తగ్గుతుంది. ఆవిధంగా కొంతకాలం save అవుతుంది. కాని ఒకనోటీసు serve చేసినంతమాత్రాన fine save అవుతుంది. అనుకోవడం పొరపాటు. కోర్టుకు వెళ్లనక్కరలేకుండా on the spot నిర్ణయించే వీలున్నప్పుడే save అవుతుంది.కలెక్టరు on the advice of non-officials నిర్ణయించే వీలును కలిగిస్తూ సవరణను అంగీకరించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

* శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ బిల్లు సదుద్దేశంతోనే తేబడ్డది. తెచ్చిన సవరణ అవసరమైన సవరణే. ఈ సవరణవల్ల జరుగుతున్న ఆలస్యం పూర్తిగా తగ్గే అవకాశం లేదని బట్టి తేలుతున్నది. Acqusition proceedings ఆలస్యం అవుతున్నా యంటే కోర్టులలో కంటె ప్రభుత్వ ఆఫీసులలోనే ఎక్కువ జాగు అవుతున్నాయి. ఆ విధమైన ఆలస్యం కాకుండా ఒక ఖచ్చితమయిన పరిమితిని నిర్ణయించి— ఏ రెండు

నెలలో మూడు నెలలో— ఆన్యవధి లోపల proceedings పూర్తి కావాలని చట్టంలోనే ఏర్పాటుచేయవలసియున్నది. అట్టి ఏర్పాటు సాధ్యం కాకపోయినట్లయితే కనీసం రూల్సులోనైనా అట్టి ఏర్పాటు చేయవలసియున్నది. అది కూడా సాధ్యం కాకపోయినట్లయితే ప్రభుత్వం జీ.వోల ద్వారానైనా కనీసం ఇటువంటి హెచ్చరిక చేయవలసియున్నది. ఈ alternatives లో ఏదో ఒకటి చేయాలని కోరుతున్నాను. పరిహారం విషయం చూచుకున్నట్లయితే- కొన్ని చోట్ల చాలా ఎక్కువ ముట్టుతున్నది. గుంటూరు వైద్యకళాశాలకై తీసుకున్న స్థలానికి ముట్టవలసిన దానికంటె 10, 12 రెట్లు ఎక్కువ ముట్టింది. ఎవరికి అంత compensation ఇచ్చి ఉండరు. ప్రభుత్వమే ఇంతడబ్బు ఇచ్చుకోవలసి వచ్చింది. అలాంటి పరిస్థితులలో ఏపద్ధతులలో compensation ఇవ్వాలనేది ఆలోచించి రూల్సు తయారు చేసుకోవలసి ఉన్నది. మిత్రుడు విశ్వేశ్వరరావు గారు మరొక pertinent point లేవతీసినారు. ఈసవరణ చట్టం చేస్తున్నాము. క్రొత్తగా జరుగబోయే acquisitions కే ఈచట్టం వర్తిస్తుంది కాని ఇంతకు పూర్వం జరిగిన acquisitions కు వర్తించదు అనే రీతిగా క్లాజు 10(2) draft చేయబడింది. రివెన్యూమంత్రిగారు అనేక సవరణలు చట్టాలు తీసుకు వచ్చారు. ఎందులోను ఇటువంటి provision ఏర్పాటు చేయలేదు. మేము పెద్దలాయర్లము కాకపోయినా ఈఅనుమానం వస్తున్నది. దీనివల్లవచ్చే లాభనష్టాలు ఏమిటి ? నైజాంనవాబుగారి కేసును ప్రత్యేకంగా ఈ provision ban చేస్తుంది. దానిని touch చేయడానికి వీలుండదు. కోర్టులో ఉన్న కేసులకుకూడా ఈచట్టం అను వర్తించేటట్లు చేయవచ్చును. అటువంటి provision ఎందువల్ల ఏర్పాటు చేయ డానికి వీలులేకపోయిందో explain చేయాలని కోరుతున్నాను. ఈవిషయాలను యోచించి మంత్రిగారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

* శ్రీ జి. నాగేశ్వరరావు (రాజోలు): అధ్యక్షా, ఈ సవరణ బిల్లు చాలా అవసరమని అనుకొంటున్నాను. ఇండ్ల స్థలాలను సేకరించే విషయంలో ఒక ఆర్డినెన్సునుకూడా గతంలో చేశారు. ఇండ్ల నిర్మాణానికి సరియైన స్థలం అని పిటిషన్లు పెట్టుకున్నా స్థలం కలిగినవారు అమ్మనన్నప్పుడు ప్రభుత్వం ancquire చేసినప్పటికి యజమాని కోర్టుకు వెళ్ళడం, అనేక కేసులు పెండింగులో ఉండడం ఆలస్యం జరగడం అవుతున్నది. ఆర్డినెన్సునుకూడా సంవత్సరం క్రితం జారీ చేశారు. హరిజనుల ఇండ్లస్థలాలను acquire చేసి ఇవ్వాలని ఆర్డినెన్సు జారీ అయినప్పటికి తగినన్ని స్థలాలను acquire చేసి ఇవ్వడంలేదు. రైతు అంగీకరించ నపుడు ఈ ఆర్డినెన్సును ఉపయోగించుకుని స్థలాన్ని acquire చేయడం జరగడం లేదు. ఏ 3, 4 నెలలలోనో acquire చేయాలనే నిబంధన ఎక్కడైనా పెడితే

బాగుంటుంది. చట్టంలోకాని రూల్సులోకాని, ఇండ్ల స్థలాలకు సంబంధించి ఇటువంటి నిబంధన అవసరమని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

* శ్రీ కె. వెంకటరావు : అధ్యక్షా, గౌరవసభ్యులందరు ఈ బిల్లుయొక్క ఉద్దేశంతో ఏకీభవించినందుకు నా కృతజ్ఞత. చట్టాన్ని ఇంకా కొంచెం ముందుకు తీసుకువెళ్లాలన్న విషయం మీదనే ప్రధానమైన విమర్శ చేయబడింది. ఇందులో రెండు భాగాలున్నాయి. ఒకటి legal విషయం, రెండవది administrative విషయం. Legal విషయం ఇదివరకే మనవిచేశాను. ఈ చట్టంలో మిగతా సెక్షన్లనుకూడా సవరణ చేయవలసి ఉన్నది. ఇవి 60, 70 సంవత్సరాలనాటి చట్టాలుకనుక పరకంగా మార్పుచేయాలనే విషయమైనిర్ణయం చేయడానికి కేంద్రప్రభుత్వంవారు ఒకకమిటీ వేశారు. ఈ చట్టాన్ని వారి సెలవు లేనిదే సవరించేహక్కు మనకులేదు. ఒకవేళ మనంసవరణచేసి పంపించినా వైస్‌రాయి assent ఇవ్వరు.

శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం - జనరల్) : ప్రెశిడెంటుకదా! వైస్‌రాయి అంటున్నారే ?

శ్రీ కె. వెంకటరావు : అవును; ప్రెశిడెంటు మేము చిన్నతనంనుంచి వైస్‌రాయి పేరుచెప్పుకుంటూ ఎదిగాము. ఇపుడు పుట్టేవారికి ప్రెశిడెంటు జ్ఞాపకంఉంటారు. ఇప్పటికీ crown అని ఉపయోగిస్తున్నారు. ఇలాంటి archaic terms ఉన్నాయి. లార్డు మౌంటుబాటన్‌గారు వైస్‌రాయిగా తిరిగి రారు. గవర్నరు జనరల్‌గా చేసి వెళ్ళిపోయారు. Central Acts చాలా ఉన్నాయి. 1828 వ సంవత్సరం చట్టాన్ని సవరించడానికి ప్రయత్నం చేశాము. రాజ్యాంగంలో 31 A నిబంధన ఉన్నది. Quantum of compensation shal be fixed by the legislature అని ఉన్నది. జమీందారులనుంచి ఆస్తులను తీసుకునేటప్పుడు ఎకరానికి రు2లు చొప్పున నష్టపరిహారం ఇస్తామని అంటే కోర్టులో ప్రశ్నించే అవకాశంలేదు. ఆరకమైన శాసనాలు కొన్నిసందర్భాలలోవచ్చాయి. అలాంటివో, అంతకంటె తీవ్రమైనవో, ఈ సందర్భంలోకూడా తీసుకురావలసిన ఆవశ్యకత ఉన్నది. అయినా అంత drastic గా వెళ్ళడానికి కొంతవరకు కష్టమేమో. జమీందారులు, ఈనాందారులు విషయంలో మనకు తెలుసును. కాని 1·5 సెంట్లు భూమి ఉన్నవాని total property ని తీసుకోవలసి రావచ్చును. అట్టి సందర్భాలలో మరీ·low గా ఫరు. 15లో ఇస్తామంటే కొన్ని చిక్కులువస్తాయి. ఇటువంటి సందర్భాలలో administration లోనికి వెళ్ళడంకంటె మార్గంలేదు

కనుక ఈ విషయమై ఆలోచించి చేయవలసి ఉన్నది. మంత్రిగా కాకపోయినా, సభ్యులు చెప్పిన కష్టాలు నాకూ బాగా తెలుసును. మా అమలాపురంలో ఊరి చివర స్మశాన స్థలాలు ఉండేవి. నేను చదువుకునే రోజులలో అక్కడకు వెళ్ళ డానికే భయంవేసేది. అది అంతా ఇపుడు ఊరిలో భాగమైపోయింది. మూడు సినీమాథియేటరులు వెలశాయి. మోటారు కారు ఆ రెండు ఫర్లాంగులు తప్పు కొనడానికి 15 నిమిషాలు పడుతుంది. ఒకాయన అక్కడ రెండుసెంట్లు భూమినికొని కాఫీ హోటలు పెట్టాడు. దానిని ఎవరితోనో పోటీపడి కొనడంవల్ల ఎకరం 30 వేల రూపాయల రేటున కొన్నట్లు అయినది. ఇపుడు దానిప్రక్కన మునిసిపాలిటీవారు cart stand కోసం acquire చేశారు. రెండు ఎకరాలలో రెండు సెంట్లు తీసివేయగా మిగతా భాగాన్ని కోర్టువారు 70 వేల రూపా యలకు డిక్రీ ఇచ్చారు. మునిసిపాలిటీకి ఒక సంవత్సరము వచ్చే ఆదాయం అంత ఉండదు. ఇటువంటి incongruities వస్తున్నాయి.

భీమవరం కాలేజి విషయం అందరికి తెలిసినదే. 7, 8 లక్షల రూపాయలు వసూలు చేశారు. పెద్ద కాలేజీ కట్టారు. ఆంధ్ర యూనివర్శిటీలో పెద్దపేరు ప్రతిష్టలు తెచ్చుకొన్నది. కాలేజీ ఉన్న ప్రాంతం వట్టి ఇసుక నేల. కాలేజీకి వెళ్లవలెనంటే ఇసుకలోనుంచి నడచివెళ్ళాలి. అది అందరికి తెలిసిన విషయమే. దానిని గురించిన కేస్ high court లో pending గా వుంది. ఎకరానికి రు. 25, 30 వేల చొప్పున decree యిచ్చారు. Basic గా Act మార్చుకొనేటప్పుడు ఈ విషయమై ఆలోచించి నిర్ణయించుకొనవలసిన అవశ్యకత వుందని నేను అంగీకరిస్తున్నాను. ఇది restricted amendment. దానికి permission తెచ్చు కొన్నాము. హైదరాబాద్ చట్టంలో ఒక్క clause వుంది. 'Emergency acquisition is only for railway purposes'. మిగిలిన క్లాజులన్ని హైదరాబాద్ చట్టంలో లేవు. దానిని ఇక్కడ తీసుకొనిరావలసి వచ్చింది. ఇది మొట్టమొదట administrativeసౌకర్యముకొరకుచేసుకొన్నటువంటిది Fundamentalగా land acquisition విషయం తరువాత House ముందుకు వచ్చినపుడు ఆలోచించుకొన వచ్చును. Administration లో చాల ఆలస్యము జరుగుతోందని అన్నారు. ఇందులో difficulties రెండు వున్నవి. హెచ్చుమంది ఈ administration లో వున్నవారు upper classes మనుష్యులే వుంటారు కదా ఉద్యోగులలో ఈ psychology ని eradicate చేయాలి. ఎన్ని శాసనాలు చేసినా అది ఒకటి మిగిలే వుంటుంది. రెండవది దరఖాస్తులు పెట్టేవారివద్దకూడ కొంత జబ్బు వుంది. ఇళ్ళస్థలాలు అడగడము న్యాయమే. సరిగా ఎకరానికి 10 వేలుపండే కొబ్బరితోట మాకు House site కు యివ్వమని కోరితే వాడు resist చేసి High

court కు కాదుకదా, supreme court దాకా తీసుకొని వెడుతాడు. గ్రామాల్లో పరిస్థితులనుబట్టి మనము adjust చేసుకోవాలి. హరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని నిర్ణయించుకొన్నాము. ఈయేడు రూ. 10 లక్షలు యిస్తామని చెపితే త్వరగా acquire చేసుకొనడానికి వీలువుంటుంది. దీనికి ఒక్క Revenue department తప్పు మాత్రమే కాదు. Revenue department is only an agent Social welfare Department. 2 ఎకరాలు acquire చేసిపెట్టమంటే అంతవరకు ఆ decision ఆ particular department లోనే వుంటుంది. తరువాత మాదగ్గరకు వస్తుంది. ఇది అంతాచూసి ఈ budgetary programme లో re-adjust చేసుకొంటే శ్రీవెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు దీనినిenfo rceచేయడానికి వీలవుతుంది. ఇది ఫలానాతారీఖు లోపల చేస్తారు అనే orders వేయడమువల్ల మేము సాధించుకొనడానికి వీలుంటుంది. చాల కేసులు Pending లో వున్నాయి. ఏదో ఒక కార్యక్రమము పూర్తి చేద్దామనే ఉద్దేశ్యముతో ప్రభుత్వము ఈ విషయాన్ని తీసుకొని రావడము జరిగింది. కావున అందరూ తమ amendments ను withdraw చేసుకొని ఏకగ్రీవంగా దీనిని pass చేయండి. further amendments to the Act రాగానే ఏ aspect లో చేయాలో ఆలోచించుకొందామని చెపుతూ బిల్లును pass చేయమని కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Clause 10 (ii) ను explain చేయాలి.

శ్రీ కె. వెంకటరావు: Clause 10(ii) గురించి ఏమీలేదు.clause 10(ii)లో ఇదివరకు various stages లో acquisition జరిగేవిధానంవుంది. ఇప్పుడు నైజాము కేసు ఒకటి వుంది అనుకోండి. అది ఒక type of case. ఇంకొక type of case కు award కూడ ఇచ్చినారు. హైదరాబాదులో rate of interest6%. మనము pay చేయవలసిన interest 4%. ఈ 2% wipe off చేయాలి. 2% interest కొరకు ఈ clause ను delay చేయవలసిన ఆవశ్యకత ఏర్పడుతుందనే భయముతో ఈ clause పెట్టబడింది. Legal interpretation లో మనము అనుకొన్నదానికి తేడా వచ్చినా, అనుమానము వచ్చినా యివాళ మరల గవర్నమెంటు renotify చేయడమువల్ల The whole thing starts afresh from the beginning అంతా ప్రారంభమైంది. వచ్చిన విమర్శను note చేసుకొని తీసుకొనవలసిన చర్యలు తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

*Mr. Deputy Speaker* : The question is :

That the Land Acquisition (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a first time.

The motion was adopted.

*Sri K. Venkata Rao :* Sir, I beg to move that the Land Acquisition (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a second time.

*Mr. Deputy Speaker* : *Motion Moved.*

(Pause)

*Mr. Deputy Speaker* : The question is

"That the Land Acquisition(Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a second time.

The motion was adopted.

*Mr. Deputy Speaker :* There are amendments to certain sections which are not under consideration. Will you please explain why the amendments should not be allowed to be moved ?

*Sri K. Venkata Rao :* This is an Act which was passed by the Central Legislature and this Amendment Act can become effective only after the Parliament also approves of this Act.

*Mr. Deputy Speaker* : Parliament or only President's consent?

*Sri K. Venkata Rao :* Parliament and also the President's assent. The tradition now is. before we introduce a Central Bill, we take prior permission from the Central Government. In this case on account of the emergeney, we thought that these amendments alone should receive the prior assent of the Government of India. We applied for this and got the permission. It is an administrative difficulty that has come in our way.

*Mr. Deputy Speaker:* If they withdraw the amendments, it is a right. But my difficulty is, as per the Constitution, it is not clearly known at what stage

the consent of the Central Government has to be taken but it is mentioned here as the assent of the President. Therefore in the case of the Bill before us, if any amendment is made, unless the assent of the President. is received, it will not be law. Where is the difficulty or how is it out of order to allow any amendments to be moved ?

*Sri K. Venkata Rao:* This point came under these circumstances viz., in any Act when a Bill is introduced, the House will not make amendments in other Sections. The hon. Speaker never ruled about that matter. What he said was that when you want to extend the integrated two Acts of Hyderabad and Andhra, then the other Sections may be thought of, because there may be a chance of looking at the other side of the picture also. But to-day I will bring in a Bill which has nothing to do with any other Act, a new Bill about Andhra Pradesh replacing or repealing any Act. The House has no right to move an amendment to every section of that Act as it likes. That particular power the hon. Speaker has conceded. It is with reference to those Acts where there is integration. Otherwise his ruling is different. But I contended that day that as far as the normal procedure is concerned, because he has given a ruling, we were satisfied. We are following that method also as far as all the provincial and integration of Acts is concerned. When it is an Act concerning the Centre, we have to take the prior permission from the President and the President has given his assent.

*Mr. Deputy Speaker:* It is an administrative department of the Central Government.

*Sri K. Venkata Rao:* Leaving alone the distinction, even if you say the President, it means the Prime Minister and it means the Government of India.

*Mr. Deputy Speaker:* As far as the Constitution is concerned, we cannot give that interpretation.

*Sri K. Venkata Rao:* The Constitution is interpreted not by the words Sir, but as you are aware Sir by the spirit and convention. In the British Constitu-

tion, little is mentioned and much is unmentioned and it is developed out of conventions throughout. This is one such occasion where a particular matter has been brought to the notice of the hon. Speaker and except in the case where Central Acts are touched, in other cases that is to say as far as the Provincial Acts are concerned, we have accepted his ruling and we have been following it in a very large number of cases. After all, the President will give his assent with his approval of the Government of India. I do not want to use the word 'approval' but only the 'advice' of the Government of India. That is well-know.

*Mr. Deputy Speaker* : Can the Assembly take that into consideration ?

*Sri K. Venkata Rao* : That is the basic law of the country.

*Mr. Deputy Speaker* : Unless you draw my attention this House cannot.

*Sri K. Venkata Rao* : To-day if you want to differ from the hon. Speaker.

*Mr. Deputy Speaker* : There is no question of differing. I was also present when the hon. Speaker has given his ruling.

*Sri K. Venkata Rao* : On that day I raised that point on the floor of the House.

*Mr. Deputy Speaker* : There was not at all any specific case before us. There are so many types of cases: The Central Act to be adopted as it is, Central Act with amendments, or even Central Act pertaining to any State about which there is a Central Act already. There are so many types. It is not clear from the ruling about which sort of the Central Act it pertains.

*Sri K. Venkata Rao* : The impression given to us is and one of the reasons why I got the Bill notified within two days after that ruling is that as far as Central Acts are concerned, there will be no amendments to Sections other than those that are sought to be brought here.

*Mr. Deputy Speaker* : When an Act is already in force in one area of the State and is being extended to this area, in all such cases amendments can be given to all such sections also which are not under the consideration of the House through the Bill itself. Then why to this Act that procedere should not be applied. Where is the hitch or legal dificulty about it?

*Sri K. Venkata Rao* : As far as I am concerned, Sir, the hitch is not clear to me. Because I could not get prior assent, I had to withdraw the Bill last time, as I cannot go and stand in the dock before the Government of India and get a refusal for the Act. I am certain that no amendment will be carried whether it is moved or not; I am sure about it and my friends also will concede that much. But if this Legislature can carry out amendments to certain Sections which are not brought before it but which are on the concurrent list and for which the President has given his assent, on the advice of the Government of India, I would have applied for this assent also if I am convinced about it. Else, I would have opposed it saying that it is not necessary. I have two options about it. The Speaker gave a temporary ruling, and later on modified it by the sentence he has mentioned that day before this House regarding the Central Act, which gave us the impression that the Speaker has agreed to this extent viz., that with reference to every integrated Act that will be extended to Telangana area or *vice versa* as we did in the case of the Ceilings Holdings Bill, it is open to the House or the hon. Members to move amendments to even sections which were not brought in the form of the Bill. But in the case of sections of the Central Act which are only brought with a limited scope, if this House also will be free to consider and pass amendments, thereonit will be placing ourselves in a difficult position to get the assent.

*Mr. Deputy speaker* : If at all the President's assent is not received, to that extent that provision will be void according to the Constitution.

*Sri K. Venkata Rao:* But what will be the weight of this Assembly Sir.? The President is the representative of India.

*Mr. Deputy Speaker:* How can hon. Members be prevented from moving amendments ?

*Sri K. Venkata Rao:* It is only a concession that has been given that no amendment should be moved for any section that is not before the House.

*Mr. Deputy Speaker:* Somehow a ruling has been given.

*Sri K. Venkata Rao:* It has a limited scope in order to bring together two independent States. The hon. Speaker thought that it is proper to give a chance. Unless you extend the same feeling with reference to the Central Acts which are sought to be amended with a limited permission, even if you call it administrative permission of the Government of India, the Government will be in a very difficult position.

*Mr. Deputy Speaker:* I think the question of privilege is there.

శ్రీ పి. నరసింగరావు : ఇదివరకు స్పీకరుగారు యిచ్చిన రూలింగుకి యిప్పుడు మంత్రిగారిచ్చిన వ్యాఖ్యానం సరియైనదికాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు వ్యాఖ్యానం యివ్వకండి. మీరు చెప్ప దలచుకున్నది చెప్పండి.

శ్రీ పి. నరసింగరావు : ఇది ......(The Andhra Pradesh Extension and Amend*m*ent Bill)అని ప్రచురణ చేశారు. ఈ Central Act క్రొత్తది కాదు. 1894 వ సంవత్సరంనుంచీ ఉండెను. అప్పుడది హైదరాబాదులో enforceable కాదు. కాని యిప్పుడు enforce చేస్తున్నారు. ఇదివరకే ఆంధ్ర ప్రాంతంలో కొన్నిసవరణలు adopt చేసినారు. వాటినే యిప్పుడు తెలంగాణాకు extend చేస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : "దానికి కేంద్రప్రభుత్వంయొక్క assent దొరకకపోతే ఆ provision void కాగలదు. అప్పుడు మనగౌరవం ఎక్కడ వుంటుంది" అనే ధోరణిలో చెబుతున్నారు.

శ్రీ పి. నరసింగరావు : అది వేరే విషయం. దానినిగురించి ప్రభుత్వం చూసుకోవాలి. అది ఒక formality మాత్రమే.

*Mr. Deputy Speaker* : Whether this House has the power to move amendment or not is this question.

శ్రీ పి. నరసింగరావు : ఆ సవరణలను ప్రతిపాదించే హక్కు యీ శాసన సభకు వుంది. ఈబిల్లులో, సవరణబిల్లులోలేని Sections ని touch చేస్తూ ప్రతిపాదించారు. అవి ప్రతిపాదించే హక్కు మనకువున్నది. కాబట్టి శ్రీ యస్. వి. కె. ప్రసాద్‌గారి సవరణ సమంజసమైనది. కనుక దానిని ఉండనివ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, మంత్రిగారు వారి అభిప్రాయము తెలియజేశారు. గతంలో ఆంధ్రరాష్ట్రంలోవున్న చట్టాన్ని తెలంగాణాకు కూడ వ్యాపింపచేస్తున్నారు. కాబట్టి తెలంగాణాప్రాంతానికి సంబంధించినంత వరకు అది క్రొత్తచట్టమే అవుతుంది. అది దృష్టిలో పెట్టుకుని సవరణలు యివ్వడానికి అవకాశం ఉన్నది. అయితే మంత్రిగారు ఒక pertinent point నే raise చేశారు. ఇప్పుడు మనం ఆమోదించిన సవరణను కేంద్రప్రభుత్వంవారు అంగీకరించకపోతే యీ సభయొక్క గౌరవ ప్రతిపత్తులు యేమవుతాయనే సమస్య తీసుకువచ్చారు. ఏకగ్రీవంగా మనమంతా ఒక సవరణ కావాలని కోరితే అది సిఫార్సుగానే వుంటుంది. ఒకవేళ అది ఆమోదించబడకపోతే అది అమలులోకి రాకుండా పోతుంది. ఇది అంత జటిలంగా వుందనుకుంటే యీ సవరణలు ప్రతిపాదించడం అవసరమని మేము అనుకోడంలేదు. The amendments were not actually moved. They were only given notice of. They are not yet moved.

*Mr. Deputy Speaker* : I shall read out the ruling given by the hon. Speaker on this matter.

"Sri Kala Venkata Rao raised a point. Even in cases of Central Acts he says 'no'. With regard to the Central Acts you have to consider all the districts and if you and the Central Government feel that you cannot amend, that is a different matter and you can accept those Acts. My ruling applies generally to all Acts which you propose to amend excepting those which you cannot of your own accord amend without the permission of the Centre. With regard to them, you consider keeping this principle in view whether you have a right or leave it off. That is left to you."

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం మనకు ఒక బిల్లును పంపినప్పుడు సవరించడం ఒకటి; మనం కోరితే వారు అనుమతి

యిచ్చినతరువాత చేయడం మరొకటి— ఈ రెండు అంశాలలో యిప్పుడు మనం కోరినతరువాత వారు అనుమతి యిచ్చారా లేక వారు అడిగినతరువాత మనం నిర్ణయాలు తీసుకుంటున్నామా అన్నది ప్రశ్న. ప్రస్తుతం బిల్లు రాష్ట్రవ్యాప్తంగా వచ్చినప్పుడు దాని exclusion అనేదేలేదు. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత యిదివరకు ఆంధ్రప్రాంతంలో వున్న శాసనాన్ని తెలంగాణాకు అనువర్తింప చేస్తున్నాము. అనువర్తింప చేస్తున్నప్పుడు original Act ను ముట్టుకోవచ్చునా లేదా ? దీనికి సంబంధించిన బిల్లులు వచ్చినప్పుడు original Act ను ముట్టుకోడానికి సర్వాధికారాలు ఉన్నాయి.

ఒకసారి బిల్లువచ్చినప్పుడు original Act ను కూడ మనము ముట్టుకొనవచ్చును. ఈ ఆక్టులు వారికి ఇంతవరకులేదు. ఇప్పుడు తెలంగాణా మూలకు విస్తరింపబడుచున్నది. ఈ ఆక్టు యిప్పుడు తెచ్చారు కాబట్టి దానికి సంబంధించిన విషయములన్నీ మనము చూడాలి. ఏదైనా ఒక క్లాజుకు సంబంధించిన amendment ను తెస్తే అది వేరే సమస్య. ఇప్పుడు 2 లేక 3 క్లాజులకు వరుసగా amendments ప్రవేశపెట్టినారు. ఇన్ని క్లాజులకు amendments ప్రతిపాదించడము ఇది ఒక బిల్లులాగానే కనబడుతున్నది. అందుచేత దీనిని మొత్తముమీద మార్చడానికి వీలవుతుందనే అభిప్రాయము వచ్చుచున్నది.

*Mr. Deputy Speaker* : The point is whether hon. Sri S. V. K. Prasad desires to move his amendment. If he does not want to move, it is not necessary to discuss or give any ruling on this matter.

శ్రీ యస్. వి. కె. ప్రసాద్ : అధ్యక్షా, ఈబిల్లు క్రిందటిసారి వచ్చినప్పుడు ఏదో ఒక సమస్యవలన వాయిదా పడినది. అందరుకూడ దీనిని pass చేయాలనే వుద్దేశ్యముతో వున్నారు. కనుకనే నేను ప్రస్తుతము యీ సవరణను move చేయదలచుకొనలేదు.

*Mr. Deputy Speaker* : Therefore whether these amendments are out of order or not is not under question. So, the question of leave or withdrawal does not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, నేనుకూడ move చేయలేదు. Move చేస్తేనే withdrawal కు permission కావాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అదే నేను అంటున్నాను. కాని మీరు సరిగ్గా వినలేదు. The question of granting leave for withdrawal does not arise అని అన్నారు.

The question is ;

"That clauses 2 to 10 do stand part of the Bill"

The Motion was adopted. Clauses 2 to 10 were added to the Bill.

*Clause 1*

*Mr. Deputy Speaker* : The question is :

"That Clause 1 do stand part of the Bill"

The motion was adopted. Clause 1 was added to the Bill.

*Preamble*

*Mr. Deputy Speaker :* The question is :

"That Preamble do stand part of the Bill."

Tha Motion was adopted. Preamble was added to the Bill.

*Sri K. Venkata Rao :* I beg to move :

"That the Land Acquisition (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958, be read a third time.

శ్రీ బి. శంకరయ్య : అధ్యక్షా, హరిజనులకు, ఇతర పేద ప్రజానీకానికి యిండ్లవసతులు త్వరగా మంజూరుచేయుటకు యీ Land Acquisition Act లో amendment ప్రతిపాదిస్తామని మంత్రిగారు చెప్పినారు. చాలా సంతోషము. ఆక్టులోనే ఆ రూల్సు పెట్టకుండా administrative authorities కు ఎప్పటి కప్పుడు G. Os. యిస్తూవుంటే, సంవత్సరములతరబడి నిలచిపోతున్న కార్యక్రమం పూర్తికాదు. హరిజనులకు యిండ్ల స్థలము మంజూరు చేయాలని కొంత procedure ను నడిపి తరువాతను ఆ కార్యక్రమాన్ని ఉపసంహరించుకున్నారు. ఇండ్లస్థలమును గురించి అప్లికేషనువస్తే purpose సరియైనదా లేదా అని విచారణ చేయవచ్చును. మంత్రిగారొక విషయము చెప్పినారు. 'ఎక్కడో కొబ్బరితోటలు వున్నాయి. మంచిఆదాయం విలువవచ్చేభూమి ఉపయోగిస్తామా' అని చెప్పినారు. అందువల్ల ఎవ్వరో సక్రమమయిన purpose కొరకు భూమిని కొనలేనికారణమును తీసుకొని ప్రభుత్వము జాప్యము చేస్తున్నది.

ఈ రెంటికి పోటీపెట్టి రెండూ ఒకటే అంటున్నారు. ఇది సరైన పద్ధతికాదు. అటువంటప్పుడు ప్రభుత్వం ముందుగానే వివరించి ఆ భూమి acquire చేయవచ్చా లేదా అనేది విచారించవచ్చును. అటువంటివాటికి నోటీసు ఇవ్వవచ్చును. రెండవ విషయమేమంటే ప్రభుత్వం యివి త్వరగా యివ్వడానికి పూనుకోవాలి.

మరియు ప్రభుత్వ స్వాధీనంలోనే కొన్ని భూములు ఉన్నవి. అవి పంచిపెట్టడంలో కూడ ఆలస్యం జరుగుతున్నది. Endowments Department ఆధీనములోను Revenue Department, P. W. D. అధీనములోను భూములున్నవి. వాటికొరకు apply చేస్తూవుంటే, Land Acquitation Act క్రిందకు తెమ్మని వారు కూడ అంటున్నారు. అందుచేత ప్రభుత్వమే శ్రద్ధవహించి ఆయా డిపార్టుమెంటులకు అధికారాలు యిచ్చి, యిండ్ల స్థలాలకు apply చేసిన వారికి త్వరగా మంజూరు అయ్యేటట్లు చూడవలసి వుంటుంది. ఇటువంటి సవరణ వచ్చే session లో తీసుకొనిరావాలని రెవిన్యూమంత్రిగారిని కోరుచున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, దరఖాస్తులు పెట్టుకొన్న వారికి భూములు ఇంతవరకు award చేయలేదు. ఒక వేళ awards వచ్చినప్పటికి అవి అమలు జరుగకుండా చాలా వున్నవి. అందుచేత ఈపై రెండింటిని వెంటనే అమలు జరిపినట్లయితే ప్రభుత్వ పక్షమువారు, ప్రతిపక్షమువారు కలిసి ఏకగ్రీవముగా ప్రతిపాదించినటువంటి బిల్లు ఫలితమును ప్రజలు అనుభవించగలరు. మంత్రిగారు మాట్లాడుతూ ఈ సందర్భములో, రెవిన్యూ డిపార్టుమెంటులో చాలా మనోతత్వాలలోనూ, పద్ధతులలోనూ తేడాలున్నాయని వారు ఒప్పుకున్నారు. దానితోపాటు ఒక point మాత్రము చాలా ప్రధానమైనదిగా భావిస్తువున్నాము. ఉన్నత వర్గాలకు చెందిన ఉద్యోగవర్గము వుండడమువల్ల వారికి శ్రద్ధ తక్కువయి, red-tapism ఎక్కువయిందని వారు ఒప్పుకున్నారు. మనది welfare state అని అంటూనే వున్నాము. గాని మనోతత్వాలు మాత్రము మారలేదు. నేను మొదటినుండి మనవి చేస్తువున్నాను. రౌతు మారినాడు; గాని గుఱ్ఱము మాత్రము ఎప్పటి bureaucratic గుఱ్ఱమే వున్నది. రౌతు democratic అయినా గుఱ్ఱము అదే విధముగా వున్నది. అందువల్ల సామాన్య ప్రజలకు చాలా యిబ్బందులు కలుగుతున్నవి. ఆ point ను రెవిన్యూ మంత్రిగారుకూడ ఒప్పుకున్నందుకు వారికి నా అభివందనములు.

వారు చెప్పినదానిని నేను విస్తరించిమాత్రమే చెప్పుతున్నాను. కాని కొత్తవిషయముమాత్రము చెప్పలేదు. అందుచేత ఆ విస్తరించినప్పుడు వ్యాఖ్యానాలు మనము చేసుకొనవచ్చును.

ఇవాళ ఇది జరుగకపోవటానికి కారణం Act లో ఎంతలోపంవున్నదో దానికి మించినలోపం ఇక్కడ వుండటమే. Act లో చిక్కు లేకపోయినా హెల్త్ ఇన్‌స్పెక్టరు కొవ్వాళ్ళు, welfare Department ఆలస్యం చేయడం జరుగు